ఈనాడు గుంటూరు

ఆదివారం 7 జనవరి 2018 | 16 పేజీలు



కత్తి కట్టారో కటకటాలే

సంక్రాంతి వస్తోందంటే చాలు కోడి పందేలకు తెరలేస్తుంది. వారం రోజులు ముందుగానే వాటి నిర్వహణకు ఏర్పాట్లూ ఊపందుకుంటాయి. అయితే ఈసారి వాటి కట్టడికి ఏమి చర్యలు తీసుకుంటున్నారో తెలియజేయాలంటూ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి(సీఎస్), డీజీపీ నుంచి వేర్వేరు నివేదికలను కోరింది. వాటిని పరిశీలించి ఏమైనా పందేలను అరికట్టాల్సిందేనని స్పష్టం చేసింది. దాంతో జిల్లాలో ఇవి జరుగకుండా చూడటానికి గ్రామీణ ఎస్పీ వెంకట అప్పలనాయుడు ముందస్తు చర్యలకు శ్రీకారం చుట్టారు.

- ☛ బరులకు భూములిచ్చినా.. కోడి పందేలు వేసినా.. నేరమే
- ☛ ముందస్తుగా నోటీసుల జారీ

ఈనాడు, గుంటూరు

గతంలో పందేలను నిర్వహించిన, కోళ్లకు కత్తులు కట్టిన, పందేలు కాసిన, బరులకు భూములిచ్చిన ప్రతి ఒక్కరికీ ఈసారి ఆ దిశగా ప్రయత్నించవద్దని నోటీసులు జారీ చేయిస్తున్నారు. ప్రతి ఠాణా పరిధిలో పందెంరాయుళ్లకు ఎన్ని నోటీసులు ఇచ్చారో ఏ రోజుకారోజు తెలియజేయాలని ఆదేశించారు. దీంతో పోలీసులే ఈసారి ఓ అడుగు ముందుకేసి గ్రామాల వారీగా కానిస్టేబుళ్లను పంపి పందెంరాయుళ్ల వివరాలను సేకరిస్తూ వారి గుండెల్లో రైళ్లు పరుగెత్తిస్తున్నారు. నిబంధనలను ధిక్కరిస్తే రౌడీషీట్ తెరుస్తామన్న సంకేతాలను పంపుతూ భయం కలుగజేస్తున్నారు. నవ్యాంధ్ర రాజధాని జిల్లాలో వీటికి కళ్లెం వేయకపోతే హైకోర్టు ఆగ్రహానికి గురికావాల్సి వుంటుందని మిగతా 2లో



తప్పుడు కేసులకు భయపడొద్దు

మీతో మీ ఎస్పీ 16

బండ్లమోటులో గతంలో మావోయిస్టులు పేల్చివేసిన ఠాణాను పరిశీలించేందుకు ద్విచక్ర వాహనంపై డీఎస్పీ నాగేశ్వరరావుతో కలిసి వెళ్తున్న ఎస్పీ వెంకట అప్పలనాయుడు



చేతులు తడిపితేనే.. పనులు

అవినీతికి ఆలవాలమైన రెవెన్యూ కార్యాలయాలు

న్యూస్‌టుడే, నరసరావుపేట పట్టణం
నరసరావుపేట లీగల్

కత్తీలకే కాదు... అవినీతి, అక్రమాలకూ అడ్డాగా మారిపోయింది నరసరావుపేట. బాధ్యతగా పని చేయాల్సిన వివిధ శాఖల అధికారులు ప్రతి పనికీ ఒక రేటును నిర్ణయించి బహిరంగ వసూళ్లకు పాల్పడుతున్నారు. ఈ అవినీతి గత రెండేళ్లలో తారాస్థాయికి చేరగా పనుల నిమిత్తం కార్యాలయాలకు వచ్చే సామాన్యులు దోపిడీకి గురవుతున్నారు. ఆమ్యామ్యాల విషయంలో మిగతా కార్యాలయాలది ఒకదారి అయితే రెవెన్యూ కార్యాలయాలు మాత్రం తమ రూటే సప‘రేటు’ అనే రీతిలో వ్యవహరిస్తున్నాయి. జనన ధ్రువ పత్రాలు, భూ మార్పిడి, భూ మిగతా 2లో



అక్రమాలకు కోట

– ఎమ్మెల్యే గోపిరెడ్డి 2



సుభాష్ పాలేకర్

ప్రకృతి మార్పులతో నీటి కొరత

- ❖ పెరుగుతున్న ఉష్ణోగ్రతలు ప్రమాదాలకు సంకేతం
- ❖ ఐదంచెల విధానంతో 90 శాతం నీటి పొదుపు
- ❖ కరవు జిల్లాలకు పండ్ల తోటల సాగు అనుకూలం

ఈనాడు, గుంటూరు

భూమి ఉష్ణోగ్రతలు పెరగడంతో మంచు పర్వతాలు కరిగిపోతూ ప్రకృతిలో మార్పులు చోటు చేసుకుంటున్నాయని ప్రకృతి సేద్య పితామహుడు సుభాష్ పాలేకర్ పేర్కొన్నారు. ఈ మార్పులు భూమిపై సమస్త జీవజాలాన్ని ప్రభావితం చేస్తున్నాయని, భవిష్యత్తులో తీవ్రమైన నీటికొరత వచ్చే అవకాశముందని స్పష్టం చేశారు. మూడో మిగతా 2లో



మంగళగిరిలో నిర్వహిస్తున్న అశ్వమేధ గాయత్రీ మహా యజ్ఞంలో పాల్గొన్న భక్తులు 2

కపలవాయికి నోటీసులు జారీ

నరసరావుపేట పట్టణం, న్యూస్‌టుడే: కిడ్నీ రాకెట్ వ్యవహారంలో పోలీసులు విచారణ వేగవంతం చేశారు. ఇప్పటికే దీంతో సంబంధం ఉన్న పలువురిని అదుపులోకి తీసుకొని విచారిస్తున్నారు. ఈ నేపథ్యంలో ఆరోపణలు ఎదుర్కొంటున్న ప్రముఖ వ్యాపారి, రాష్ట్ర బులియన్ మర్చంట్ అసోసియేషన్ అధ్యక్షులు కపలవాయి విజయకుమార్‌కు ఒకటో పట్టణ పోలీసులు శనివారం నోటీసులు అందజేశారు. ఈనెల 8న హాజరై వివరణ ఇవ్వాలని నోటీసుల్లో ఆదేశించారు. ఈ అంశం పట్టణంలో తీవ్ర చర్చనీయాంశమైంది.

ప్రకృతి మార్పులతో నీటి కొరత

మొదటిపేజీ తరువాయి

ప్రపంచయుద్ధమంటూ వస్తే నీటికొరత వల్లే వస్తుందని అభిప్రాయపడ్డారు. ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం ఎదురుగా నిర్వహిస్తున్న రైతు శిక్షణ శిబిరంలో ఆరవరోజు శనివారం పలు అంశాలపై రైతులకు శిక్షణ ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అధిక ఉష్ణోగ్రతల కారణంగా ఒక్క ఏడాదిలోనే 3600 కోట్ల మెట్రిక్ టన్నుల హరితవాయువులు విడుదలయ్యాయని ఆందోళన వ్యక్తం చేశారు. రానున్న 20ఏళ్లలో ఉష్ణోగ్రతలు 1.5 సెంటీగ్రేడులు పెరిగితే సముద్రనీటిమట్టాలు పెరిగి తీరంలోని ప్రధాన పట్టణాలన్నీ మునిగిపోతాయన్నారు. ప్రకృతి సేద్యంలో పదిశాతం నీటితోనే పంటలు పండించవచ్చని, ప్రపంచవ్యాప్తంగా విడుదలవుతున్న హరిత గృహ వాయువులకు పరిష్కారం లభిస్తుందన్నారు. ప్రకృతి సేద్యంలో పదిశాతం నీటితోనే పంటలు ఎలా పండించాలో వివరించారు.

ఐదంచల విధానంతో కరవు దూరం: ప్రకృతి వ్యవసాయంలో ఐదంచెల విధానంలో పంటలు సాగుచేయడం ద్వారా రాయలసీమ ప్రాంతంలో కరవు దూరమై పచ్చదనంతో కళకళలాడుతుందని సుభాష్ పాలేకర్ ఉద్ఘాటించారు. తొలుత మామిడి, చింత వంటి పెద్దవృక్షాలు, వాటి కింద బత్తాయి, కాఫీ, కోకో, కమలా



శిక్షణలో పాల్గొన్న రైతులు

వంటి పండ్ల జాతుల తోటలు, వాటి కింద దానిమ్మ, సీతాఫలం వంటి పొదజాతి మొక్కలుంటాయి. నాలుగవస్థాయిలో కందులు, పసుపు, మిరప వంటి పంటలు వేస్తారు. ఐదోస్థాయిలో నేలను సంపూర్ణంగా కప్పిఉంచే ఉలవలు, తీగజాతి పంటలను వేయాలని సూచించారు. ఈ విధానంలో వివిధ మొక్కల ఆకులు భూమిలోనే కలిపేయడం ద్వారా నీటిపొదుపు సాధ్యమవుతుందన్నారు. ఆంధ్రప్రదేశ్‌లో కరవు బారిన పడుతున్న రాయలసీమ, ఉత్తరాంధ్ర జిల్లాల్లో ఈపద్ధతిని అనుసరించాలని సూచించారు. ఇప్పటినుంచి రాష్ట్రంలో సాగుచేసే పండ్లతోటలన్నీ ఈవిధానాన్ని అనుసరిస్తే ఆశించిన ఫలితాలు వస్తాయన్నారు. మనదేశంలో నేలలో 0.2శాతం కర్బనం మాత్రమే ఉందని. మన నేలలు సస్యశ్యామలం కావాలంటే 10:1 నిష్పత్తిలో కర్బనం, నత్రజని అవసరం. అందుకు జీవనద్రవ్యం తయారీనే ఏకైక మార్గమని సూచించారు. వాతావరణంలో గాలిలో తేమ సమృద్ధిగా ఉంది. ఇది వర్షాకాలంలో ఎక్కువగానూ, వేసవికాలంలో తక్కువగానూ ఉంటుంది. గాలిలోని తేమను వినియోగించుకుంటూ నేలలోని జలాశయం నుంచి కేశాకర్షణ శక్తి ద్వారా నీటిని వేర్లకు అందుబాటులో ఉంచుతూ సాగుచేయడం ప్రకృతి వ్యవసాయంలోనే సాధ్యమవుతుందని వివరించారు. నేలలో జీవనద్రవ్యం ద్వారా నీటినిల్వ సామర్థ్యాన్ని పెంచి 90శాతం నీటిని ఆదా చేస్తూ నికర ఆదాయాన్ని, అధికదిగుబడులను సాధించవచ్చని రైతులకు తెలియజేశారు.

రైతుల సేవలో వలంటీర్లు: రాష్ట్రంలోని 13జిల్లాలతోపాటు పొరుగు రాష్ట్రాల నుంచి వచ్చిన రైతులకు అసౌకర్యం కలగకుండా అన్నివేళలా అందుబాటులో ఉంటూ వలంటీర్లు సేవలు అందిస్తున్నారు. రాష్ట్రంలోని నాలుగు స్వచ్ఛందసేవా సంస్థల సభ్యులు కోవెల్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో శిక్షణకు వచ్చిన రైతులకు సేవలు అందిస్తున్నాయి. జట్టు (విజయనగరం), స్వేప్(శ్రీకాకుళం), స్వాధికార్(శ్రీకాకుళం), ఓంప్లిస్(కర్నూలు) స్వచ్ఛందసంస్థల నుంచి సభ్యులు వచ్చారు. మొత్తం 210 మంది బృందంలో 65మంది మహిళా వలంటీర్లు సైతం ఉన్నారు. వీరంతా 12 బృందాలుగా విడిపోయి ఉదయం 5గంటల నుంచి రాత్రి 12 గంటల వరకు విడతల వారీగా సేవలు అందిస్తున్నారు. శిక్షణ ప్రాంగణం పనివాళ్లతో శుభ్రం చేయించడం, ఆహారపదార్థాలు తయారీలో సహకారం, రైతులు వరుసలో ఉండి ఆహారపదార్థాలు తీసుకునేలా క్రమబద్ధీకరించడం, రైతుల వసతి ప్రాంగణంలో నిత్యం శుభ్రం చేయించడం, వేదిక వద్దకు ఇతరులు రాకుండా కట్టడి చేయడం, జాతీయ రహదారి దాటే క్రమంలో ప్రమాదాలు జరగకుండా చూడటం, రాత్రివేళ రైతుల బృంద చర్చల్లో పాల్గొనేలా చేయడంలో సేవలు అందిస్తున్నారు. వేలమంది రైతులు ఒకేచోట ఆరురోజులుగా ఉంటున్నా పారిశుద్ధ్యం సమస్య తలెత్తకుండా చూస్తున్నారు. రైతులకు అవసరమైన తాగునీరు పలుచోట్ల ఏర్పాటుచేసి అందజేస్తున్నారు. జిల్లా వ్యవసాయశాఖ డీడీఏలు, ఏడీఏలు, ఏవోలు, ఎంపీఈవోలు, ఆత్మ ఆధ్వర్యంలోని బీటీఎమ్, ఏటీఎమ్, పీపీపీలు 200మంది రైతులకు సేవలు అందిస్తున్నారు. మహిళారైతులకు అందుబాటులో ఉంటూ వారికి వసతి సౌకర్యాలు, నిత్యం ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం వసతి గృహాల నుంచి తీసుకురావడం తిరిగి రాత్రి తీసుకెళ్లడం, ఆహారం పంపిణీ తదితర అంశాలను మహిళా ఉద్యోగులు చూస్తున్నారు.

మేధ.. ప్రజ్ఞా బుద్ధులకు ప్రతీక

మంగళగిరి, న్యూస్‌టుడే: మేధ ప్రజ్ఞాబుద్ధులకు ప్రతీక అని అఖిల విశ్వగాయత్రీ పరివార్ ప్రముఖ్ పండిట్ శ్రీరామచంద్ర ఆచార్య తెలిపారు. గుంటూరు జిల్లా మంగళగిరి సమీపంలోని ఎన్.ఆర్.ఐ. మెడికల్ కళాశాల ఆవరణలో నిర్వహిస్తున్న అశ్వమేధ గాయత్రీ మహాయజ్ఞంలో భాగంగా దేవపూజనం, విశిష్ట ఉద్బోధన చేశారు. అశ్వమేధ గాయత్రీ మహాయజ్ఞంలో పాల్గొన్న దేశ, విదేశీ భక్తులు ఆయన ముఖ్య ఉపన్యాసాన్ని శ్రద్ధగా ఆలకించారు. విద్య, ధనం ఎంత ఉన్నా మనిషికి రక్షణ లేకుండా పోయిందని అన్నారు. ధనం సంపాదించినా మనిషి పోషణ లేకుండా కష్టాలకు గురికావాల్సి వస్తోందని చెప్పారు. సమాజంలో విద్యాబుద్ధులు నేర్చుకున్నవారు ఇతరులకు మార్గదర్శకం చేయటం లేదు. వారు ఇతరులను భ్రమింప చేస్తున్నారు. బుద్ధి కలిగిన వారు నేటి సమాజంలో ఎక్కువగా కుంభకోణాలకు పాల్పడుతున్నారని పేర్కొన్నారు. బుద్ధిని సరైన మార్గంలో నడపటానికి ఉపకరిస్తుందని మహర్షి అరవిందులు పేర్కొన్నారు. పరమ పూజ్య గురుదేవులు ఆచార్యజీ మరో అడుగు ముందుకు వేసి ఆ మహా ప్రక్రియ జరగటానికి మార్గాలను తయారు చేశానని చెప్పారు. ఎక్కడైతే మేధ అవతరణ జరుగుతుందో ఆ ప్రాంతంలోని వారు దారి తప్పరు.. ఎవరిని దారితప్పనివ్వరు.. మేధ అనేది ఎక్కువ మందితో కలిసి ప్రవాహంగా సాగుతుంది. బుద్ధిని మనకు మనమే సంస్కరించుకోవాలి.. ఎన్నిశక్తులు కోరుకున్నా సరే మన బుద్ధిపై వాటి ప్రభావాన్ని చూపలేని విధంగా మనం రూపొందాలి. మన బుద్ధిని ఏ శక్తి మార్చలేని విధంగా మనిషి ఉండాలి. మనిషి ప్రేమగా ఉంటాడు ఆచరణలో కొన్ని శక్తులు అతనిపై పడితే ఆ ప్రేమ మోహంగా మారుతుంది. ఇది నాది, నా వాళ్లు అని అనిపిస్తుంది. మన మేధని పవిత్రం చేసుకోవాలి. ఎంత పవిత్రం చేసుకోవాలంటే అశ్వనీ శక్తులు కోరుకున్నప్పటికీ మనపై ప్రభావం పడకూడదు. యజ్ఞం శ్రేష్ఠకర్మ. అందుకే మనం చేసే కర్మలు స్వార్థరహితంగా ఉండాలి. ఎవరైతే విషయ పరంపరలో నడుస్తారో కచ్చితంగా దైవానుగ్రం లభిస్తుందని నమ్మాలి. బుద్ధిని పంచితే ఆబుద్ధి వెలుగుతుందని ఆచార్యజీ అన్నారు. సద్భావనలు, సత్‌కర్మలు పంచితే పెరుగుతాయని పండిట్ శ్రీరామచంద్ర ఆచార్య ఉద్బోధించారు. అశ్వమేధ గాయత్రీ మహాయజ్ఞం మొదటి రోజున వేల మంది పాల్గొని దేవపూజానం చేశారు

కత్తి కట్టారో కటకటాలే

మొదటిపేజీ తరువాయి

అన్ని వర్గాలూ సహకరించాలని గ్రామీణ ఎస్పీ కోరుతున్నారు. రైతులు కూడా తమ భూములను ఇవ్వొద్దని, బరులే లేకపోతే కోడి పందేల నిర్వహణ అసాధ్యమని, అందుకే రైతులు విజ్ఞతతో అర్థం చేసుకోవాలని చెబుతున్నారు.

లంకలపై ప్రత్యేక దృష్టి..: ఉభయగోదావరి జిల్లాల తర్వాత కోడిపందేలు అత్యధికంగా జరిగేది గుంటూరు జిల్లాలోనే. రెండేళ్ల కిందట డెల్టాకు చెందిన ఓ అధికార పార్టీ ప్రజాప్రతినిధి లంక గ్రామాల్లో భారీగా బరులు సిద్ధం చేసి, వాటిల్లో ఫ్లడ్ లైట్లు, ఏసీలు బిగించి మరీ ఈ పోటీలకు తెరదీశారనే ఆరోపణలు ఉన్నాయి. వీటి నిర్వహణతో కేవలం ఆ రెండు, మూడు రోజుల్లోనే సదరు ప్రజాప్రతినిధి రూ.కోట్లు గడించారని నిఘావర్గాలు సైతం ప్రభుత్వానికి నివేదించాయి. ఆ ప్రజాప్రతినిధి నేతృత్వంలోనే ఈసారి కూడా పందేల నిర్వహణకు లంక గ్రామాల్లో బరులు సిద్ధం చేయటానికి సన్నాహాలు ప్రారంభించగా భూములు ఇవ్వటానికి రైతులు ఎవరూ సాహసించటం లేదు. గతంలో ఎస్పీలు వేరని, ప్రస్తుత ఎస్పీ నిబంధనలు అతిక్రమిస్తే చర్యలు తీసుకుంటారని ముందుగానే హెచ్చరిస్తూ నోటీసులు పంపుతుండడంతో బరుల నిర్వహణకు తమ భూములను ఇవ్వబోమని తేల్చి చెబుతున్నట్లు పోలీసువర్గాల సమాచారం. మొత్తానికి గ్రామీణ ఎస్పీ ఈ పందేలపై ముందు నుంచే పోలీసు యంత్రాంగాన్ని అప్రమత్తం చేయడంతో కోడి పుంజుల కొనుగోళ్లకు కూడా ఎవరూ సాహసం చేయడం లేదని తెలుస్తోంది. ఇక కత్తులు కట్టే వారు కనీసం వాటికి సాన కూడా పట్టించడానికి జంకుతున్నారని డెల్టా ప్రాంత పోలీసు అధికారి ఒకరు తెలిపారు.

వెయ్యికిపైగా నోటీసులు: జిల్లాలోని అన్ని ఠాణాల పరిధిలో కోడి పందేలు నిర్వహించే, పై పందేలు కాచే, కత్తులు కట్టే, భూములు ఇచ్చేవారు ఇలా మొత్తం వెయ్యి మంది ఉన్నట్లు అధికారుల ప్రాథమిక విచారణలో తేలింది. ఇప్పటికే గ్రామాల వారీగా ఈ పందేల్లో క్రియాశీలకంగా ఉండే వ్యక్తుల వివరాలను స్పెషల్ బ్రాంచి, నిఘా వర్గాలతోపాటు సివిల్ కానిస్టేబుళ్ల నుంచి వివరాలు తెప్పించుకుని వారందరికీ నోటీసులు పంపే పనుల్లో పోలీసు అధికారులు నిమగ్నమయ్యారు. తెనాలి, పొన్నూరు, సత్తెనపల్లి, పెదకూరపాడు, రేపల్లె, బాపట్ల, నరసరావుపేట, వినుకొండ, మాచర్ల, గురజాల, చిలకలూరిపేట తదితర ప్రాంతాల్లో గతేడాది కేవలం ఒక్క భోగి, కనుమ రోజునే 500 బరుల్లో పందేలు జరిగాయని పోలీసు వర్గాల సమాచారం. ప్రస్తుతం వీటి పరిసరాల్లో కానిస్టేబుళ్లను అందుబాటులో ఉంచి తిరిగి ఈ ఏడాది అక్కడ బరులకు ఏర్పాట్లు చేయకుండా అడ్డుకునేలా ఇప్పటికే వ్యూహరచన చేశారు. సంప్రదాయంగా వస్తున్న వాటి నిర్వహణను ఈసారి పూర్తిస్థాయిలో కట్టడి చేస్తామని, ఎక్కడైనా అవి నిర్వహిస్తే అందుకు ఆ ప్రాంత పోలీసు అధికారులే బాధ్యత వహించాల్సివుంటుందని పోలీసు ఉన్నతాధికారవర్గాలు హెచ్చరిస్తున్నాయి. ఉమ్మడి హైకోర్టు ఆదేశాల నేపథ్యంలోనే ఈ చర్యలు తీసుకుంటున్నామని పోలీసు వర్గాలు తెలిపాయి.

చేతులు తడిపితేనే పనులు

మొదటిపేజీ తరువాయి

బదలాయింపు, కుటుంబ సర్టిఫికెట్లు, కిడ్నీల మార్పిడికి సంబంధించిన పత్రాల తయారీ, స్థలం సర్వే వంటి పనుల్లో భారీగా అవినీతి చోటు చేసుకుంటోందనే ఆరోపణలు లేకపోలేదు. కిందిస్థాయి సిబ్బంది నుంచి పైస్థాయి అధికారుల వరకు ఎవరికి ముట్టాల్సింది వారికి ముడితేగానీ ఏ పని పూర్తికాని పరిస్థితులు నెలకొన్నాయి.

ప్రతి పనికీ ఓ ధర!: నరసరావుపేట తహశీల్దార్ కార్యాలయంలో ప్రతి పనికీ ఇంత అని వసూలు చేస్తున్నారన్న ఆరోపణలు వినవస్తున్నాయి. జనన ధ్రువపత్రం జారీకి రూ.5 వేల నుంచి 10 వేలు ముట్టజెప్పాల్సిందే. ఒకవేళ దీనికి సంబంధించిన దరఖాస్తుపై తహశీల్దార్ కార్యాలయంలో సంతకాలు పూర్తయినా ఆర్డీవో కార్యాలయంలో అది నిలిచిపోతుంది. అక్కడ కూడా చెల్లించాల్సినవి చెల్లిస్తేనే ధ్రువ పత్రం దరఖాస్తుదారుడికి అందుతుంది. పాసు పుస్తకాలు కావాలంటే నెలల తరబడి కార్యాలయం చుట్టూ ప్రదక్షిణలు చేయాలి. భారీగా నగదు ముట్టజెప్పాలి. లేదంటే అవి రావడానికి ఏడాది ఇంకా ఎక్కువ సమయమే పట్టవచ్చు. కుటుంబ ధ్రువపత్రం పొందాలంటే సుమారు రూ.5 వేలు చెల్లించాలి. లేకపోతే అదీ చేతి కందదు. ఇక రేషన్‌కార్డులు, నివాస ధ్రువ పత్రాలు, కార్డుల్లో పేర్ల మార్పులు, చేర్పులు వంటివి చేసుకోవాలంటే కాళ్లు అరిగేలా కార్యాలయం చుట్టూ చక్కర్లు కొట్టాల్సిందే. భూ మార్పిడి విషయానికొస్తే రూ.లక్షల్లో చేతులు మారాల్సిందే. భారీ మొత్తం ముట్టజెబితే మాత్రం రోజుల్లోనే పనులు జరిగిపోతుంటాయి. ఇదీ కార్యాలయంలో నిత్యం జరుగుతున్న తంతు అని తెలిసింది. కిడ్నీల రాకెట్ వ్యవహారంలో తమ ప్రమేయం ఏమీ లేదని, పై అధికారుల ఒత్తిళ్ల మేరకే తప్పుడు సర్టిఫికెట్లు జారీ చేసినట్లు కిందిస్థాయి సిబ్బంది బహిరంగంగానే చెబుతుండగా పోలీసుల విచారణలోనూ అదే నిజమని తేలింది.

పేరుకుపోయిన సర్వే దరఖాస్తులు: పొలం, స్థలం సర్వే చేయించుకోవాలంటే సామాన్యులు నెలలు తరబడి కార్యాలయాల చుట్టూ తిరగాల్సిందే. డివిజన్ పరిధిలోని రైతులు తమ పొలాల సర్వే కోసం దరఖాస్తు చేసుకుంటే వారి సర్వే పూర్తయ్యే సరికి ఎంతకాలం పడుతుందో తెలియని పరిస్థితి నెలకొంది. సర్వేయర్లు కొలతకు వెళ్లాలంటే వారు అడిగిన మొత్తం చెల్లించి అన్ని సౌకర్యాలూ కల్పిస్తేనే పని పూర్తవుతుంది. లేదంటే వారు ఎప్పుడు వస్తే అప్పటి వరకు వేచి ఉండాల్సిందే. కార్యాలయంలో వందల సంఖ్యలో సర్వే కోసం చేసుకున్న దరఖాస్తులు పేరుకుపోయి ఉన్నాయి. స్థిరాస్తి వ్యాపారులు దరఖాస్తు చేసుకుంటే చాలు ఆగమేఘాల మీద సర్వే పూర్తి చేస్తున్నారన్న విమర్శలు లేకపోలేదు. అందుకు వారు వారితో కుమ్మక్కై వ్యాపారాలు సాగిస్తుండడమేనన్న ఆరోపణలు వినవస్తున్నాయి.

☛ సుబ్బారావు(పేరు మార్చాం) తన కుమారుడి జనన ధ్రువీకరణ పత్రం కోసం సుమారు నెల కిత్రం దరఖాస్తు చేసుకున్నాడు. విచారణ పూర్తయి అది నరసరావుపేట తహసీల్దార్ కార్యాలయానికి రాగా మామూలు ఇస్తేనే ముందుకు కదులుతుందన్నారు. అందుకు ఎంత ఇచ్చుకోవాలని అడగ్గా వ్యక్తిగతంగా కలిస్తే చెబుతానంటూ 15 రోజుల నుంచి తిప్పించుకుంటున్నారు.

☛ నరసరావుపేటకు చెందిన ఒక మహిళ జనన ధ్రువీకరణ పత్రం కోసం దరఖాస్తు చేసుకొని 95 రోజులైంది. ఇప్పటికీ పని పూర్తి కాక ఆర్డీవో కార్యాలయం చుట్టూ ప్రదక్షిణలు చేస్తోంది. ఇలా ఆమె ఒక్కతే కాదు ఎంతో మంది తహశీల్దార్, ఆర్డీవో కార్యాలయాల చుట్టూ కాళ్లు అరిగేలా తిరుగుతున్నారు.

అక్రమాలకు కోట

నరసరావుపేట పట్టణం, న్యూస్‌టుడే: కిడ్నీ దానం చేసేందుకు అనుమతులు ఇవ్వాలని అందిన దరఖాస్తులపై సమగ్ర విచారణ చేయకుండా అధికార దుర్వినియోగానికి పాల్పడిన ఆర్డీవో, తహశీల్దార్‌ను వెంటనే సస్పెండ్ చేయాలని ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి డిమాండ్ చేశారు. శనివారం ఆయన తన నివాసంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. కిడ్నీ రాకెట్ వ్యవహార్నాని ప్రభుత్వం సమగ్రంగా పరిశీలించి ప్రమేయం ఉన్న అందరిపై చర్యలు తీసుకోవాలని కోరారు. జీజీహెచ్‌లో కమిటీ అనుమతుల కోసం అధికారులు అడ్డదారుల్లో ధ్రువపత్రాలు జారీ చేయడం నరసరావుపేటకే తలవంపులు తెచ్చిందన్నారు. నరసరావుపేటలో నాలుగు కేసులు ఇదే తరహాలో జరిగినట్లు ఆరోపణలు ఉన్నాయని, కిడ్నీ దానం చేసేందుకు వచ్చిన వ్యక్తికి నివాస ధ్రువ పత్రం మూడు నెలల క్రితం ఎవరు జారీ చేశారో బయటపెట్టాలని కోరారు. అధికారులకు ఎవరైనా ఫోన్ చేస్తుంటారని, అయితే బాధ్యతగల పదవుల్లో ఉన్న వారు పూర్తి వివరాలు తెలుసుకొని పత్రాలు జారీ చేయాలని గుర్తు చేశారు. కార్యాలయంలో ఏ పనికోసం వెళ్లినా 'కోట' నుంచి ఫోన్ చేయించాలని తహశీల్దార్ చెప్పడం దారుణమన్నారు. అధికార పార్టీ నేత కోసం కిడ్నీ వ్యవహారంలోనూ అక్కడి నుంచి ఫోన్ వచ్చిందని స్పష్టం చేశారు. కల్తీ పాలు, మందులు, నెయ్యి, నూనె, ప్రస్తుతం కిడ్నీల రాకెట్ ఇలా ప్రతి ఒక్కటీ నరసరావుపేట ప్రతిష్ఠను దిగజారుస్తున్నాయని, దీనంతటికీ కోట కేంద్రంగా మారిందని ఆరోపించారు. సభాపతి జోక్యం చేసుకొని అధికారులు ఎవరి సిఫార్సుతో కిడ్నీ మార్పిడికి అవసరమైన ధ్రువపత్రాలు ఇచ్చారో బయటపెట్టి నిజాయితీ నిరూపించుకోవాలని పేర్కొన్నారు. కిడ్నీ రాకెట్ విషయమై కలెక్టర్‌ను కలిసి ఫిర్యాదు చేస్తామని తెలిపారు.



ఎమ్మెల్యే రావెల, అర్బన్ ఎస్పీ విజయరావు సమక్షంలో చేతులు కలుపుకున్న రెండు వర్గాలు

గొట్టిపాడులో సద్దుమణిగిన వివాదం

గ్రామస్థులతో ఫలించిన పోలీసుల చర్చలు

ప్రత్తిపాడు, న్యూస్‌టుడే: గుంటూరు జిల్లా ప్రత్తిపాడు మండలం గొట్టిపాడు గ్రామంలో నూతన సంవత్సర వేడుకల రోజు రెండు వర్గాల మధ్య జరిగిన ఘర్షణ వివాదం కలకలం రేపిన సంగతి తెలిసిందే. అధికారుల చొరవతో శనివారంతో ఆ వివాదం సమసిపోయి గ్రామంలో ప్రశాంత వాతావరణం నెలకొంది. గుంటూరు అర్బన్ ఎస్పీ విజయరావు ఆధ్వర్యంలో ఏఎస్పీలు వైటి నాయుడు, సుబ్బరాయుడు ప్రత్తిపాడు పోలీస్‌స్టేషన్‌లో రెండు వర్గాలను పిలిచి చర్చలు జరిపారు. దీనికి ఇరు వర్గాలు సానుకూలంగా స్పందించారు. చిన్న చిన్న పొరపాట్లు జరిగాయని, ఇకపై ఏలాంటి పొరపాట్లు జరగకుండా గ్రామంలో ప్రశాంత వాతావరణం ఉండేలా కలిసి మెలసి ఉంటామని వారు చెప్పారు. ఆమేరకు ఇరువర్గాల నుంచి పోలీసులు హామీ తీసుకున్నారు. ఎస్పీ విజయరావు, ఎమ్మెల్యే రావెల కిశోర్‌బాబు సమక్షంలో ఇరువర్గాలు చేతులు కలుపుకుని ఆప్యాయంగా పలకరించుకున్నారు. ఇరువర్గాలపై కేసులు కొట్టివేయాలని గ్రామస్థులు కోరగా వీలుకాదని చెప్పారు. శనివారం రాత్రి వరకు 144 సెక్షన్ కొనసాగింది. డీఎస్పీలు సరత్, మూర్తి, సీతారామయ్య, ఆర్డీవో శ్రీనివాసరావు, ఎస్‌బీ డీఎస్పీ వెంకటరెడ్డి, తహసీల్దారు ప్రసాదరావులు పాల్గొన్నారు.

అభివృద్ధిని అడ్డుకొంటున్న జగన్ : మంత్రి

చిలకలూరిపేట పట్టణం, న్యూస్‌టుడే: ఎన్ని హామీలు ఇచ్చినా వైకాపా అధ్యక్షుడు జగన్మోహన్‌రెడ్డి చెప్పిన మాటలను నమ్మే పరిస్థితిలో ప్రజలు లేరని రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి ప్రత్తిపాటి పుల్లారావు అన్నారు. పట్టణంలో జరిగిన జన్మభూమి కార్యక్రమంలో భాగంగా శనివారం మంత్రి విలేకరులతో మాట్లాడారు. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు రాష్ట్రాన్ని అభివృద్ధి బాటలోకి తీసుకెళ్లాలని చూస్తుంటే జగన్ దానిని అడ్డుకునే ప్రయత్నం చేస్తున్నారన్నారు. జగన్ ప్రతిపక్ష నాయకుడు పాత్రను కూడా సరిగా నిర్వహించడం లేదన్నారు. కనకదుర్గ గుడిలో పూజలకు సంబంధించి కొందరు తెదేపాపై బురదజల్లే ప్రయత్నిస్తున్నారన్నారు. పూజలకు సంబంధించి విచారణ కమిటీని నియమించారని, త్వరలోనే నిజాలు తెలుస్తాయన్నారు.



గోడపత్రిక ఆవిష్కరిస్తున్న ప్రత్తిపాటి పుల్లారావు తదితరులు

18 నుంచి చిలకలూరిపేటలో ఎడ్ల బలప్రదర్శన పోటీలు..

చిలకలూరిపేట పట్టణం: పశుసంపదపై ఆసక్తి పెంపొందించేందుకు ఎడ్ల బలప్రదర్శన పోటీలు నిర్వహిస్తున్నామని రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి ప్రత్తిపాటి పుల్లారావు పేర్కొన్నారు. చిలకలూరిపేటలోని పాత పశువుల సంత ప్రాంగణంలో నిర్వహించే జాతీయస్థాయి ఒంగోలు జాతి వృషభ రాజముల బలప్రదర్శన పోటీలకు సంబంధించి శనివారం భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ నందమూరి తారక రామారావు 22వ వర్ధంతిని పురస్కరించుకుని స్వర్ణాంధ్ర ఫౌండేషన్ సౌజన్యంతో ఈనెల 18 నుంచి 23వ వరకు జాతీయ ఎడ్ల పందేలు జరుగుతాయన్నారు. స్వర్ణాంధ్ర ఫౌండేషన్ కార్యదర్శి పేర్ని వీరనారాయణ మాట్లాడుతూ ప్రతి సంవత్సరం మంత్రి పుల్లారావు ఆశీస్సులతో ఎడ్ల పోటీలు జరుగుతున్నాయన్నారు. తెలుగు రాష్ట్రాలతో పాటు ఇతర రాష్ట్రాలకు చెందినవారు పోటీల్లో పాల్గొంటున్నారన్నారు. 2 పళ్ల, 4 పళ్ల, 6 పళ్ల, వ్యవసాయ, సబ్ జూనియర్స్, జూనియర్స్ విభాగాల్లో బల ప్రదర్శన పోటీలు, గోమాతల అందాలు, ఒంగోలు జాతి గోమాతల పాల పోటీలు ఉంటాయని వివరించారు. అనంతరం మంత్రి చేతుల మీదుగా గోడపత్రికను ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఎమ్మెల్సీ ఫిలిప్స్, చిలకలూరిపేట పట్టణ తెదేపా అధ్యక్షుడు మల్లేల రాజేష్‌నాయుడు, రైతు సంక్షేమ సంఘం సంయుక్త కార్యదర్శి యలం సాంబశివరావు, ఉద్యాన విశ్వవిద్యాలయ పాలకమండలి సభ్యులు పోపూరి శివరామకృష్ణ, మార్కెట్‌యార్డు ఛైర్మన్ విడదల లక్ష్మీనారాయణ పాల్గొన్నారు.

ఈనాడు-ఈటీవీ ఆంధ్రప్రదేశ్ నిర్వహిస్తున్న

ముత్యాల ముగ్గుల పోటీ

జనవరి 5, 2018 విజేతలు

1. బి. రోహిత, గుర్రంగూడ, హైదరాబాద్; 2. డి. రామదుర్గ, గుంటూరు; 3. పి.ఎన్.వి.లక్ష్మీ, రాజమహేంద్రవరం; 4. లక్ష్మీ, ఒంగోలు; 5. ఎన్. భూలక్ష్మీ, కొండ్రుపాడు, ఖమ్మం; 6. ఎం. లక్ష్మీ, అనంతపురం; 7. ఆర్. ప్రవీణ, చిన్నవాల్తేరు, వైజాగ్; 8. వి. సునీత, విజయవాడ; 9. కె. అరుణ, నెల్లూరు; 10. ఎన్.రోజా, చిన గంట్యాడ, గాజువాక. విజేతల వివరాలు, ఫొటోలు ఈనాడు డాట్ నెట్‌లో చూడవచ్చు.

ఉప ప్రణాళిక చట్టానికి పాలకుల నిర్లిప్తతే శాపం



మాట్లాడుతున్న జాతీయ కన్వీనర్ పాల్ దివాకర్

గుంటూరు, న్యూస్‌టుడే : దేశంలో షెడ్యూల్డ్ కులాలు, తెగల అభివృద్ధికి 2013లో తీసుకొచ్చిన ఉప ప్రణాళిక చట్టానికి పాలకుల నిర్లిప్తతే శాపమైందని దళిత మానవ హక్కుల సంఘం జాతీయ కన్వీనర్ పాల్ దివాకర్ అన్నారు. శనివారం నగరంలోని బ్రాడీపేట మహిమా గార్డెన్స్‌లో ఎస్సీ, ఎస్టీ ఉప ప్రణాళిక చట్టం అమలు-వారి అవగాహన అనే అంశాలపై రాష్ట్ర డీబీఆర్‌సీ కార్యదర్శి అల్లడి దేవకుమార్ అధ్యక్షత వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన పాల్ దివాకర్ మాట్లాడుతూ దళిత, గిరిజనుల అభివృద్ధిలో ఇతర సామాజిక వర్గాల మధ్య ఉన్న అంతరాలను అధ్యయనం చేసి విజన్ డాక్యుమెంట్‌ను రూపొందించి అమలు చేయాలని కోరారు. కేంద్ర ప్రభుత్వం ప్రణాళిక సంఘం స్థానంలో తీసుకొచ్చిన నీతి ఆయోగ్ ప్రణాళిక, ప్రణాళికేతర బడ్జెట్‌లను కలిపి వేయడంతో బలహీన వర్గాలకు అన్యాయం జరుగుతుందన్నారు. ఉప ప్రణాళిక నిధులను నేరుగా ఎస్సీ, ట్రైకార్ కార్పొరేషన్లకు కేటాయించినప్పుడే అభివృద్ధి సాధిస్తారన్నారు. శాసన మండలి విప్ డొక్కా మాణిక్యవరప్రసాద్ మాట్లాడుతూ ఉప ప్రణాళిక చట్టం సాధనకు ప్రజా సంఘాలతో పాటు దళిత, గిరిజన ప్రజాప్రతినిధులు పోరాడి సాధించిన స్ఫూర్తితోనే నిధుల ఖర్చుకు కూడా సమన్వయంతో పని చేయాలన్నారు. డీబీఆర్‌సీ రాష్ట్ర కార్యదర్శి దేవకుమార్ మాట్లాడుతూ ఎస్సీ ఎస్టీ ఉప ప్రణాళిక అమలు, ఆయా వర్గాల అభివృద్ధికి శిక్షణ తరగతులు నిర్వహిస్తామని వివరించారు. అనంతరం 11 అంశాలపై చర్చించి తీర్మానాలను ఆమోదించారు. ప్రభుత్వం వీటిని అమలు చేసేలా ఎవరికి వారు కృషి చేయాలని నాయకులు నిర్ణయించారు. సమావేశంలో ప్రజా పర్యవేక్షణ కమిటీ రాష్ట్ర కన్వీనర్ బోస్, వ్యవసాయ వృత్తిదారుల యూనియన్ రాష్ట్ర కార్యదర్శి బాలు, మేడ్ రాష్ట్ర అధ్యక్షుడు దేవపాల్ పాల్గొన్నారు.

నేటినుంచి నిలిచిపోనున్న సాగర్ నీరు

నరసరావుపేట: జిల్లాలో ఆదివారం నుంచి 15 రోజుల పాటు సాగర్ జలాల సరఫరా నిలిపి వేస్తున్నట్లు లింగంగుంట సర్కిల్ ఎస్ఈ సీహెచ్ పురుషోత్తమ గంగరాజు శనివారం రాత్రి తెలిపారు. ఇప్పటి వరకూ 20 రోజుల పాటు రైతులకు ఇబ్బంది లేకుండా సాగు నీరు అందించామని మార్చి వరకు సాగు నీరు అందించాల్సిన నేపథ్యంలో 15 రోజుల పాటు సరఫరా నిలిపివేస్తున్నట్లు చెప్పారు.

రుణాలకు దరఖాస్తుల స్వీకరణ

గుంటూరు: షెడ్యూల్డ్ కులాలకు చెంది పాదరక్షలు కుట్టుకునే వనరల్ గ్రూపుల నుంచి నుంచి రుణాలకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నామని ఎస్సీ కార్పొరేషన్ ఈడీ బాలాజీనాయక్ తెలిపారు. అభ్యర్థుల వయసు 21 నుంచి 50ఏళ్లలోపు ఉండాలన్నారు.

పిడుగురాళ్లలో గుట్కా ప్యాకెట్లు స్వాధీనం

పిడుగురాళ్ల గ్రామీణ: పిడుగురాళ్లలో గుట్కా ప్యాకెట్ల స్వాధీనంపై ఎస్సై రఫీ శనివారం దాడులు నిర్వహించారు. పట్టణ ప్రధాన రహదారి పక్కన ఓ ఇంటిలో దాచేపల్లి సాంబశివరావు గుట్కా ప్యాకెట్లు నిల్వ ఉంచారన్న సమాచారంతో ఎస్సై తన సిబ్బందితో కలిసి దాడి చేశారు. 13 బస్తాల గుట్కా నిల్వలను స్వాధీనం చేసుకొని పోలీస్‌స్టేషన్‌కు తరలించినట్లు ఎస్సై తెలిపారు.

మాచర్ల

చంద్రన్న బీమా పరిహారం పంపిణీ

గుండ్లపాడు (వెల్దుర్తి): గుండ్లపాడు ఎస్సీ కాలనీకి చెందిన గెల్లిపోగు భిక్షం (45) శుక్రవారం ఉదయం గుండెపోటుతో మృతి చెందాడు. ఆయన భార్య గెల్లిపోగు మరియమ్మకు చంద్రన్న బీమా కింద రూ.5 వేలు మట్టి ఖర్చుల నిమిత్తం శనివారం అందజేశారు. కార్యక్రమంలో ఏపీఎం రవికుమార్, ఎంపీటీసీ తోట వెంకమ్మ, తెదేపా గ్రామ అధ్యక్షుడు తోట శివ, తెదేపా నేతలు జెవిశెట్టి వెంకయ్య, జెవిశెట్టి త్రిపురాంతకం, కోండ్రు మధు, దొంగరి రామకృష్ణ, జెవిశెట్టి అంజి పాల్గొన్నారు.

దుర్గి ఆరోగ్యకేంద్రం తనిఖీ


ఆరోగ్యకేంద్రంలో యాస్మిన్

దుర్గి, న్యూస్‌టుడే : మండల కేంద్రమైన దుర్గిలోని ఆరోగ్యకేంద్రాన్ని శనివారం జిల్లా వైద్యాధికారి జె.యాస్మిన్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. జిల్లా కార్యాలయానికి ఈ ఆరోగ్యకేంద్రంపై పలు మార్లు ఫిర్యాదులు రావడంతో కొత్తగా వచ్చిన యాస్మిన్ తనిఖీ చేశారు. ముందుగా కేంద్రంలోని మందుల గది, శస్త్రచికిత్స గది, రోగులకు ఏర్పాటు చేసిన మంచాల గదులను పరిశీలించారు. సిబ్బంది వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఆరోగ్యకేంద్రం ద్వారా అందిస్తున్న ప్రభుత్వ పథకాలు అమలు తీరును సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. రికార్డుల నమోదు విషయంలో లోపాలను గుర్తించి సిబ్బందిని సున్నితంగా మందలించారు. ఆరోగ్యకేంద్రంలో ప్రగతి మెరుగు పడాలని ఆమె సిబ్బందికి సూచించారు. కార్యక్రమంలో ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

కొప్పునూరు (మాచర్లగ్రామీణ), న్యూస్‌టుడే: మండలంలోని కొప్పునూరు పీహెచ్‌సీని జిల్లా వైద్యఆరోగ్య అధికారిణి డాక్టర్ జె.యాస్మిన్ శనివారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆరోగ్యకేంద్రంలో అందుతున్న సేవల గురించి ఆరా తీశారు. 24గంటల ఆసుపత్రిగా ఉన్న పీహెచ్‌సీలో కాన్పులు ఎందుకు జరగడం లేదని ప్రశ్నించారు. వైద్య సేవలు ఎలా ఉన్నాయి. మాచర్ల పీహెచ్‌సీలో మరింతగా సేవలు పెరిగితే ఇబ్బందులు తొలగుతాయన్నారు. ఆమె వెంట పీహెచ్‌సీ వైద్యాధికారి వెంకయ్య, డీపీహెచ్ఎంవో నాగరత్నం తదితరులు పాల్గొన్నారు.

భద్రతకు భరోసా ఎక్కడ?

జిల్లా సరిహద్దులో అధ్వానంగా రహదారి

ప్రమాద నివారణ చర్యలు తప్పనిసరి


వాహనాలు అదుపు తప్పితే ప్రమాదమే

మాచర్ల, న్యూస్‌టుడే: గుంటూరు- ప్రకాశం జిల్లాల సరిహద్దులో నాలుగు వరుసల రహదారి విస్తరించాలన్న ప్రతిపాదన అటవీ శాఖ అభ్యంతరాలతో మరుగున పడింది. ఉన్న రహదారికేమో రక్షణ కొరవడింది. ప్రకాశం జిల్లా యర్రగొండపాలెం నియోజకవర్గం పుల్లలచెరువు, గుంటూరు జిల్లా మాచర్ల నియోజకవర్గం పరిధిలోని వెల్దుర్తి మండలం సరిహద్దులో ప్రస్తుతం 30 కిలోమీటర్ల రహదారి అధ్వానంగా మారి ప్రమాదాలకు నిలయంగా మారింది.

★ 2012లోనే గుంటూరు- ప్రకాశం జిల్లాల మధ్య 4 వరుసల రహదారి ఏర్పాటుకు కేంద్రం నిధులు మంజూరు చేసింది. గుత్తేదార్లు పనులు మొదలుపెట్టినా 2014లో తెదేపా అధికారంలోకి రావడంతో పనులు ఆగాయి. తాత్కాలికంగా కొత్తగా రహదారి వేశారు. ఈ పనులు పూర్తవగానే ప్రమాదకర లోతట్టు ప్రాంతాల వైపు ఇనుపకంచె ఏర్పాటు చేశారు. వీటిని వాహనాలు ఢీకొట్టడంతో విరిగిపోయాయి. వాటి సంగతి పట్టించు కోవడం గుంటూరు జిల్లా అధికారులు మానేశారు. ఇక రాత్రివేళ రహదారి చివరులు కనిపించేలా రేడియం స్టిక్కర్లు వేసి చిన్నపాటి కర్రలు ఏర్పాటు చేశారు. అవికూడా ప్రస్తుతం ముళ్లకంపల కింద చేరాయి. దావుపల్లి దాటాక రక్షణగోడలు కనిపించకుండా ముళ్లపొదలు పెరిగాయి. ఇక్కడ లోతట్టు ప్రాంతాలు దగ్గరగా వచ్చేవరకు కనిపించవు. ఏ మాత్రం పొరపాటు చేసినా వాహనాలు బోల్తా పడతాయి. ఈ ఏడాది ఈ రహదారిలో 18 వరకు ప్రమాదాలు జరిగాయి. ప్రకాశం జిల్లా వైపు ప్రమాదకర ప్రాంతాల్లో ప్రత్యేకంగా హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేశారు. వాహనదారులు కనీసం ఇక్కడ కొంతసేపు నెమ్మదిగా వెళ్లేందుకు ఇవి ఉపకరిస్తాయి. 30 కిలోమీటర్ల నల్లమల అటవీ ప్రయాణంలో గుంటూరు జిల్లా వైపు లోపాలు బహిర్గతం అవుతున్నాయి.


రహదారి పక్కన ప్రమాదకరంగా లోతట్టు ప్రాంతం


శిథిలమైన రెయిలింగ్

ఏం చేయాలంటే..

రెండు జిల్లాల సరిహద్దుల్లో ప్రమాద నివారణ చర్యలు వెంటనే చేపట్టాలి. ఇక్కడ గత ఏడాది ఏర్పాటు చేసిన రేడియం స్టిక్కర్ల పనులు, పడిపోయిన మలుపుల్లోని ఇనుప కంచె పునః నిర్మించాలి. రాత్రులు ప్రమాదాలు జరగకుండా తగిన భద్రతా చర్యలు తీసుకోవాలి. ముళ్లపొదలు తొలగించాలి. అర్థమయ్యే రీతిలో బోర్డులుపై రాతలు ఉండాలి.

గ్రామస్థుల సహకారంతోనే కళాశాలల అభివృద్ధి


విజేతలకు బహుమతులు అందిస్తున్న అధ్యాపకులు

దుర్గి, న్యూస్‌టుడే : గ్రామస్థుల, దాతల సహకారం ఉంటేనే ప్రభుత్వ జూనియర్ కళాశాలలు అభివృద్ధిపథంలో నడుస్తాయని మాచర్ల ప్రభుత్వ జూనియర్ కళాశాల పిన్సిపల్ టి.వి. కోటేశ్వరరావు అన్నారు. శనివారం స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల 17వ వార్షిక వేడుకల్లో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ కళాశాలల్లో చదివే విద్యార్థులకు ప్రభుత్వం అందిస్తున్న పలు పథకాలు అందుతాయన్నారు. ప్రభుత్వ కళాశాలల్లోనే నాణ్యమైన విద్యలభిస్తుందన్నారు. కళాశాల పిన్సిపల్ సి.హెచ్‌వి.రమణ కళాశాల వార్షిక నివేదిక చదివి వినిపించారు. అనంతరం వివిధ ఆటల పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు ప్రముఖుల చేతుల మీదుగా బహుమతులు అందజేసారు. విద్యార్థులు ప్రదర్శించిన పలు సాంస్కృతిక కార్యక్రమాలు పలువురిని అలరించాయి. కార్యక్రమంలో విశ్రాంత పిన్సిపల్ పి.కృష్ణారెడ్డి, వెలిదండి గోపాలు, ఏచూరి రమేష్‌బాబు, కటకం యల్లమంద, ఉల్లి అప్పారావు, ఎస్ఎల్ చెన్నకేశవరావు, జి.సత్యనారాయణ, రాజ్యలక్ష్మి, బాలూనాయక్, సివానాయక్, హనుమానాయక్ గ్రామపెద్దలు పాల్గొన్నారు.

జెట్టిపాలెంలో మంచి నీటి ఎద్దడి

జెట్టిపాలెం (రెంటచింతల), న్యూస్‌టుడే : మండలంలోని జెట్టిపాలెంలో రెండు నెలలుగా బీసీ కాలనీవాసులు మంచినీటి కోసం తీవ్ర ఇక్కట్లు పడుతున్నారు. కాలనీలో రెండు విద్యుత్తు బోర్లు చెడిపోవటంతో నిత్యం మహిళలు ఇబ్బందిపడుతున్నారు. నాపరాయి గని కార్మికులు, వ్యవసాయ కూలీలు అధిక సంఖ్యలో ఉండటంతో నీటి కోసం ఉపాధి కోల్పోతున్నామని వాపోతున్నారు. సొంత ఖర్చులతో బోరుకు మరమ్మతులు చేయించాలని ప్రయత్నించినా.. బోరు అడుగుభాగంలో బిగించిన పరికరాలు బయటకు రావటంలేదని.. కాలనీకి చెందిన బత్తుల శ్రీను తెలిపారు. పంచాయతీ, పరాశక్తి సంస్థ అధికారులైనా మంచినీటి సమస్య పరిష్కరించాలని 'జన్మభూమి-మా ఊరు'లో అధికారులకు వినతిపత్రం అందజేశారు. గ్రామీణ మంచినీటి సరఫరా శాఖ ఏఈ వెంకటేష్ దృష్టికి తీసుకెళ్లగా బోరు, విద్యుత్తు మోటారు మరమ్మతులు చేయించి నీటి సమస్య పరిష్కరిస్తానని తెలిపారు.


నీటికోసం ఎదురుచూస్తున్న మహిళలు

సభాప్రాంగణ నిర్మాణానికి శంకుస్థాపన

కోలగుట్ల (దుర్గి), న్యూస్‌టుడే : మండల పరిధిలోని కోలగుట్లలోని మండల పరిషత్తు ప్రాథమికోన్నత పాఠశాలలో సభా ప్రాంగణాన్ని నిర్మించేందుకు గ్రామస్థులు ముందుకు వచ్చారు. సుమారు రూ50వేలతో నిర్మాణం చేపట్టేందుకు నిర్ణయించారు. పాఠశాలలో ఆంగ్ల ఉపాధ్యాయునిగా పనిచేస్తున్న జె.రవిశంకరరెడ్డి రూ25వేలు, గ్రామ సర్పంచి టి.వెంకటేశ్వర్లు రూ15వేలు, గ్రామ పెద్ద నాగేశ్వరరావు రూ10వేలు అందజేసేందుకు ముందుకు రావడంతో శనివారం పాఠశాలలో సభాప్రాంగణం నిర్మాణం చేపట్టేందుకు మండల ప్రత్యేక అధికారి ఎన్.ఏసురత్నం, మండల విద్యాశాఖ అధికారి జి.రామకృష్ణారావు చేతులమీదుగా శంఖుస్థాపన చేశారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు పగడాల ఆంజనేయులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.


భూమి పూజలో పాల్గొన్న గ్రామపెద్దలు

క్రికెట్ బెట్టింగ్ ముఠా అరెస్టు

రూ.15లక్షల నగదు, ఇన్నోవా కారు, ఇతర సామగ్రి స్వాధీనం

గచ్చిబౌలి, న్యూస్‌టుడే : బాచుపల్లిలోని ఓ అపార్టుమెంట్ కేంద్రంగా క్రికెట్ బెట్టింగ్‌కు పాల్పడుతున్న ఓ ముఠా గుట్టును మాదాపూర్, శంషాబాద్ ఎస్ఓటీ పోలీసులు రట్టు చేశారు. నిందితుల నుంచి రూ.15 లక్షల నగదు, ఇన్నోవా కారు, 3 ల్యాప్‌టాప్‌లు, నోట్‌ప్యాడ్, ఎల్ఈడీ టీవీ, కమ్యూనికేటర్‌తో పాటు చెక్‌బుక్, డెబిట్ కార్డులను స్వాధీనం చేసుకొని వారిని రిమాండ్‌కు తరలించారు. శనివారం గచ్చిబౌలిలోని మాదాపూర్ డీసీపీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో డీసీపీ విశ్వప్రసాద్, ఎస్ఓటీ అదనపు డీసీపీ దయానంద్‌రెడ్డి, కూకట్‌పల్లి ఏసీపీ భూజంగరావు వివరాలు వెల్లడించారు.. గుంటూరు జిల్లా రెంటచింతల ప్రాంతానికి చెందిన గొంటు రవికిరణ్‌రెడ్డి(33), పశ్చిమగోదావరి జిల్లాకు చెందిన వెంకిబాబు(40), కూకట్‌పల్లి అడ్డగుట్టకు చెందిన కాసాని కోటిరెడ్డి(30), కేపీహెచ్‌బీ కాలనీకి చెందిన గున్ను అపన్న(42), అజయ్‌రెడ్డి(23) ముఠాగా ఏర్పడి తేలికగా డబ్బు సంపాదించేందుకు క్రికెట్ బెట్టింగ్‌లకు పాల్పడుతున్నారు. క్రికెట్ బెట్టింగ్ నిర్వహణలో ఆరితేరిన వెంకిబాబు సహకారంతో వీరంతా బాచుపల్లి ఠాణా పరిధిలోని ప్రగతినగర్ కాలనీలోని లక్ష్మినిలయం అపార్ట్‌మెంట్‌లో ఆరు నెలల క్రితం ఓ ఫ్లాట్‌ను అద్దెకు తీసుకున్నారు. ఇక్కడి నుంచి క్రికెట్ బెట్టింగ్ వ్యవహారాన్ని మొదలుపెట్టారు. వైజాగ్‌లో ఉంటున్న వెంకిబాబు బెట్టింగ్‌కు ప్రధాన బుకీగా వ్యవహరిస్తున్నాడు. అక్కడి నుంచే ఫోన్‌లో బెట్టింగ్‌కు పాల్పడుతున్నాడు. మన దేశంలో ఐపీఎల్ మ్యాచ్‌ల తరహాలో ఆస్ట్రేలియాలో బిగ్‌బ్యాష్ పేరిట క్రికెట్ పోటీలు కొనసాగుతున్నాయి. శుక్రవారం ఈ మ్యాచ్‌లకు సంబంధించి బెట్టింగ్‌ను ప్రారంభించడంతో సమాచారం అందుకున్న ఎస్ఓటీ పోలీసులు బాచుపల్లి పోలీసుల సహకారంతో ప్రగతినగర్‌లోని సదరు ఫ్లాట్‌పై దాడులు చేసి నిందితుల్లో నలుగురిని అదుపులోకి తీసుకున్నారు. ప్రధాన బుకీ వెంకిబాబు పరారీలో ఉన్నాడు.

అనుమానిత ప్రాంతాల్లో తనిఖీ


కాలనీవాసుల నుంచి వివరాలు సేకరిస్తున్న ఎస్సై

కారంపూడి, న్యూస్‌టుడే : మండలంలో చోటు చేసుకుంటున్న చోరీలు, అసాంఘిక కార్యకలాపాలు, కొత్త వ్యక్తుల సంచారం నేపథ్యంలో అనుమానిత ప్రాంతాల్లో పోలీసులు తనిఖీలు చేపట్టారు. ఈ నేపథ్యంలో స్థానిక ఆదినారాయణ కాలనీలో నివసిస్తున్న వారి వివరాలు సేకరించారు. కాలనీలోని ప్రతి ఇంటికి వెళ్లి ఇంటి యజమాని, ప్రస్తుతం దానిలో ఉంటున్న వారి వివరాలు నమోదు చేసుకున్నారు. ఈ సందర్భంగా కాలనీవాసులు కాలనీలో నెలకొన్న వసతుల లేమి, వారు పడుతున్న అవస్థలను ఎస్సై మురళికి వివరించారు. కార్యక్రమంలో ఏఎస్సై సుబ్రహ్మణ్యం, సిబ్బంది పాల్గొన్నారు.

రక్షణ చర్యలపై సమావేశం

కారంపూడి, న్యూస్‌టుడే : కారంపూడిలో శాంతి, భద్రతల నిర్వహణ, ప్రజా రక్షణ చర్యలపై స్థానిక పోలీసు స్టేషన్‌లో కారంపూడి పట్టణ వాసులతో సమావేశం నిర్వహించనున్నట్లు ఎస్సై మురళి తెలిపారు. శనివారం స్థానిక పోలీసు స్టేషన్‌లో ఆయన మాట్లాడుతూ శాంతి, భద్రతల పరిరక్షణలో ప్రజలను భాగస్వాములను చేసేందుకు సమావేశం నిర్వహిస్తున్నామని, దీనిలో గ్రామ పౌరులు, వ్యాపారులు, నాయకులు, దుకాణాల యజమానులు భాగస్వాములై తమ అమూల్యమైన సలహాలను అందించాలని వివరించారు.

వాణిజ్యపన్నుల శాఖ దాడులు

మాచర్లగ్రామీణ, న్యూస్‌టుడే: మాచర్ల ప్రాంతంలో నిబంధనలకు విరుద్ధంగా సరకు తరలిస్తున్న లారీలపై మాచర్ల వాణిజ్య పన్నుల శాఖ అధికారులు శనివారం రాత్రి దాడులు నిర్వహించారు. ఎలాంటి పత్రాలు లేకుండా దుస్తుల లోడుతో వెళుతున్న రెండు లారీలను పట్టుకొన్నారు. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

మాచర్ల

విజయపురిసౌత్‌లో జిల్లాస్థాయి క్రికెట్ పోటీలు

విజయపురిసౌత్, న్యూస్‌టుడే: సంక్రాంతి పండుగ సందర్భంగా స్థానిక జింఖానా గ్రౌండ్‌లో ఈ నెల 10వ తేదీ నుంచి జిల్లా స్థాయి గ్రేస్‌బాల్ క్రికెట్ టోర్నమెంట్ నిర్వహిస్తున్నట్లు నిర్వాహక కమిటీ సభ్యులు శనివారం తెలిపారు. ఉమా, సుదర్శన్‌ల జ్ఞాపకార్థం ఈ టోర్నమెంట్ నిర్వహిస్తున్నట్లు చెప్పారు. మొదటి బహుమతి రూ.50 వేలతోపాటు కప్, ద్వితీయ బహుమతి రూ.25 వేలతో పాటు షీల్డ్ ప్రదానం చేయనున్నట్లు తెలిపారు. వివరాలకు 94944 62400, 94949 98223, 94907 62110 ఫోన్ నంబర్లలో సంప్రదించాలన్నారు.

సంక్షేమ పథకాల సద్వినియోగంతోనే ప్రగతి

శనివారం నియోజకవర్గంలోని అన్ని మండలాల్లోని గ్రామాల్లో జన్మభూమి సభలు జరిగాయి. సమస్యలున్న వారి నుంచి పలు చోట్ల అర్జీలు స్వీకరించారు. పలువురికి రేషన్‌కార్డులు, సామాజిక పింఛన్లు అందించారు. కొన్ని చోట్ల అధికారులకు నిరసనలు ఎదురయ్యాయి.

కోలగుట్ల (దుర్గి), న్యూస్‌టుడే : ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని మండల ప్రత్యేక అధికారి, సీఆర్‌డీఏ ఉప కలెక్టరు ఎన్. ఏసురత్నం ప్రజలకు సూచించారు. శనివారం మండల పరిధిలోని కోలగుట్ల, కంచరగుంట గ్రామాల్లో నిర్వహించిన జన్మభూమి గ్రామసభలో ఆయన పాల్గొని ప్రసంగించారు. ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో వైద్యురాలు సాయిప్రసన్న, కేవీ రమణమూర్తిలు ప్రత్యేకవైద్య శిబిరాన్ని, పశు సంవర్ధకశాఖ ఆధ్వర్యంలో వైద్యులు ఎన్.చెన్నయ్య పశువులకు వైద్యశిబిరం నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీచేశారు. అనంతరం రెవిన్యూ అధికారుల ఆధ్వర్యంలో కొత్త రేషన్‌కార్డులను లబ్ధిదారులకు అందచేసారు. పలువురు విద్యార్థులకు ఉపకారవేతనాలు అందజేసారు. కార్యక్రమంలో ఆయా గ్రామ సర్పంచులు వెంకటేశ్వర్లు, రాజరత్నం, తహశీల్దార్ కె.శివన్నారాయణమూర్తి, ఎంపీడీవో అజ్మీరాదేవిక, ఎంఈవో జి. రామకృష్ణారావు, జడ్పీటీసీ సభ్యురాలు కొనకంచి హైమావతి, తెదేపా నాయకులు బృంగా లింగయ్య, మదార్, దుర్గెంపూడి జానకి రమణ, శెట్టిపల్లి యల్లమంద, పలు శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

గ్రామాల్లో కొనసాగిన జన్మభూమి


ఆత్మకూరులో రేషన్‌కార్డులు అందిస్తున్న అధికారులు


గర్భిణులను ఆశీర్వదిస్తున్న శ్రీనివాస్, చలమారెడ్డి


ప్రతిజ్ఞ చేస్తున్న రాయపాటి, చలమారెడ్డి, మంగమ్మ తదితరులు


రేషన్‌కార్డు పంపిణీ చేస్తున్న ఎంపీపీ జీజాబాయి

కొత్తపల్లి,కొప్పునూరు (మాచర్లగ్రామీణ), న్యూస్‌టుడే: మండలంలోని కొత్తపల్లి, కొప్పునూరు గ్రామాల్లో శనివారం జరిగిన జన్మభూమి సభలతో సందడి వాతావరణం నెలకొంది. అధికారులు కొత్తపల్లిలోని ప్రాథమిక, కొప్పునూరు జడ్పీహైస్కూలు ప్రాంగణాల్లో సభలను ఏర్పాటు చేశారు. ఆయా శాఖలకు సంబంధించిన ప్రగతిని అధికారులు వివరించారు. సభలకు హాజరైన రాయపాటి శ్రీనివాస్, చలమారెడ్డిలు మాట్లాడుతూ ఎన్నికల్లో తెదేపా భాజపాతో గెలిచాయన్నారు. అయితే ఎన్నికల అనంతరం రుణమాఫీ వంటి విషయాల్లో భాజపా సహకరించకున్నా చంద్రబాబు చిత్తశుద్ధితో రుణమాఫీ చేయించారన్నారు. అనంతరం లబ్ధిదారులకు రేషన్‌కార్డులు పంపిణీ చేశారు. అనంతరం ఐసీడీఎస్ ఆధ్వర్యంలో నిర్వహించిన సామూహిక సీమంతాల్లో పాల్గొని గర్భిణులను ఆశీర్వదించారు. కాగా అర్జీలు ఇచ్చేందుకు గ్రామస్థులు భారీగా రావడంతో కొద్దిసేపు తోపులాట జరిగింది. కార్యక్రమంలో ప్రత్యేకాధికారి భీమయ్య, తహశీల్దారు వెంకటేశ్వరరావు, ఈవోపీఆర్‌డీ గంగామోహన్, ఐసీడీఎస్ పర్యవేక్షకురాలు మాణిక్యం, వీఆర్‌వో విజయ్ కుమార్, పంచాయతీ కార్యదర్శి సుజాత, గ్రామతెదేపా నాయకుడు అప్పిరెడ్డి వెంకటేశ్వరరెడ్డి, కొప్పునూరు సభలో ఎంపీడీవో శ్రీనివాసరెడ్డి, సర్పంచి సాల్మన్, ఆర్ఐ వెంకటేశ్వర్లు, కార్యదర్శి సుబ్బారావు పాల్గొన్నారు.

మాచర్లగ్రామీణ, న్యూస్‌టుడే: ప్రజల చెంతకే అధికారులు వచ్చి వారి సమస్యల్ని పరిష్కరించేందుకు జన్మభూమి గ్రామసభలు నిర్వహిస్తున్నట్లు మాజీ జడ్పీఛైర్మన్ రాయపాటి శ్రీనివాస్ అన్నారు. శనివారం పట్టణంలోని 13,14,15 వార్డుల్లో జరిగిన జన్మభూమి సభల్లో పాల్గొని ప్రసంగించారు. రాష్ట్రాభివృద్ధి కోసం అహర్నిశలు శ్రమిస్తున్న సీఎం చంద్రబాబుకు అండగా నిలవాలన్నారు. రాష్ట్ర విభజన తరువాత ఎన్ని ఒడిదొడుకులున్నా, వాటిని ఎదుర్కొంటూ రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తున్నారన్నారు. తెదేపా నియోజకవర్గ బాధ్యుడు కొమ్మారెడ్డి చలమారెడ్డి, పురపాలక సంఘ ఛైర్‌పర్సన్ మంగమ్మ, యాగంటి మల్లికార్జునరావు మాట్లాడారు. ఈ సందర్భంగా పలు సమస్యలపై ప్రజల నుంచి అర్జీలు స్వీకరించారు. కార్యక్రమంలో పురపాలక కమిషనర్ గిరి కుమార్, పట్టణ తెదేపా అధ్యక్షుడు వేముల దుర్గా, సామినేని నర్సయ్య, అంకారావు తదితరులు పాల్గొన్నారు.

జెట్టిపాలెం (రెంటచింతల), న్యూస్‌టుడే: మరుగుదొడ్ల బిల్లులు చెల్లించనిదే గ్రామసభ జరగటానికి వీలులేదని జెట్టిపాలెం జన్మభూమి సభలో మహిళలు ఆందోళన చేశారు. శనివారం మండలంలోని జెట్టిపాలెంలో సర్పంచి మంగ్లానాయక్ అధ్యక్షతన గ్రామసభ ఏర్పాటు చేశారు. జెట్టిపాలెంలో 111 మంది వ్యక్తిగత మరుగుదొడ్లు నిర్మించుకుని ఏడాదిపైగా గడిచింది. పలుసార్లు ఎంపీడీవో శ్రీదేవిని కలిసినా.. విచారణ పేరిట కాలయాపన చేస్తున్నారని ఆరోపించారు. అందువల్ల బిల్లులు చెల్లింపుపై స్పష్టమైన హామీ ఇవ్వాలని ఆగ్రహం వెలిబుచ్చారు. మండల ప్రత్యేకాధికారి శివన్నారాయణ జోక్యం చేసుకుని ఈ నెల 11లోగా లబ్ధిదారుల ఖాతాలో జయచేయిస్తానని హామీ ఇవ్వటంతో గ్రామస్థులు శాంతించారు. అనంతరం అన్ని శాఖల అధికారులు మండలంలో చేపట్టిన అభివృద్ధి పనులను ఏకరువు పెట్టారు. గ్రామస్థుల నుంచి 176 దరఖాస్తులు స్వీకరించినట్లు పంచాయతీ కార్యదర్శి శ్రీనివాసరావు వెల్లడించారు. 170 రేషన్ కార్డులు పంపిణీ చేస్తున్నట్లు తహశీల్దార్ జి. లెవీ వివరించారు. ఎంపీపీ వడితె జీజాబాయి లబ్ధిదారులకు రేషన్‌కార్డులు అందజేశారు. కార్యక్రమంలో ఎస్సై కోటేశ్వరరావు, ఏవో నరసింహారావు, వైద్యులు దీప్తి, సతీష్, గొట్టం శ్రీనివాసరెడ్డి, తుల శ్యానాయక్, మల్లయ్య, ఊదేనాయక్ పెద్ద సంఖ్యలో గ్రామస్థులు పాల్గొన్నారు. పాఠశాల విద్యార్థులు వేసిన నృత్యాలు సభికులను ఆనందింపచేశాయి.

సమస్యల పరిష్కారానికే జన్మభూమి


విద్యార్థినికి ప్రశంసాపత్రం అందిస్తున్న నాగేశ్వరరావు

కండ్లకుంట (వెల్దుర్తి), న్యూస్‌టుడే : ప్రజా సమస్యలను తెలుసుకొనేందుకు జన్మభూమి కార్యక్రమాన్ని సీఎం చంద్రబాబు ప్రారంభించారని స్టేట్ చీఫ్ ఇంజనీర్ బీ.కె.నాగేశ్వరరావు అన్నారు. శనివారం కండ్లకుంటలో జరిగిన కార్యక్రమానికి ఆయన హాజరై మాట్లాడుతూ ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను అధికారుల దృష్టికి తేవాలనే లక్ష్యంతో సీఎం ఈ కార్యక్రమం ద్వారా ప్రజల వద్దకు అధికారులను పంపించారని, లబ్ధిదారులు ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు క్రీడా పోటీలు నిర్వహించారు. ప్రతిభ చూపిన విద్యార్థులకు ప్రశంశాపత్రాలు అందజేశారు. తహశీల్దార్ మువ్వా వెంకటేశ్వరరావు కొత్తగా మంజూరైన రేషన్ కార్డులను లబ్ధిదారులకు అందజేశారు. కొత్తపుల్లారెడ్డి గూడెంలో గర్భిణులకు అంగన్‌వాడీ సూపర్ వైజర్ జ్ఞానసలోమిని గర్భిణులకు సీమంతాలు చేశారు. కార్యక్రమంలో పంచాయితీరాజ్ ఏఈఈ పాశం శ్రీనివాసరెడ్డి, ఎంఈవో అల్లి సురేష్, ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ నాగశ్రీనివాస్, విద్యుత్తుశాఖ ఏఈ వీరాంజనేయులు, తదితరులు పాల్గొన్నారు.

పింఛన్లు, రేషన్ కార్డులు మంజూరు చేయండి


పింఛన్లు మంజూరు కాలేదని ఆవేదన వ్యక్తం చేస్తున్న గ్రామస్థులు

మిరియాల (కారంపూడి), న్యూస్‌టుడే : జన్మభూమి గ్రామ సభలకు వచ్చిన అధికారులకు గ్రామస్థుల నుంచి నిరసనలు ఎదురయ్యాయి. శనివారం మండలంలోని మిరియాల, లక్ష్మీపురం గ్రామాల్లో ఎంపీడీవో హీరాలాల్‌నాయక్, తహశీల్దార్ ప్రసూన బృందాలు జన్మభూమి-మా ఊరు గ్రామ సభలను నిర్వహించాయి. ఈ మేరకు మిరియాల గ్రామంలోని వృద్ధులు, మహిళలు గత జన్మభూమిలో ఎన్నిసార్లు పింఛన్ల కోసం దరఖాస్తులు చేసుకున్నా, మంజూరు కావటం లేదని తమకు పింఛన్లను మంజూరు చేయాలని కోరారు. ఈ నేపథ్యంలో నిర్వహించిన గ్రామ సభల్లో ఉద్యానవన శాఖ ఉప సంచాలకులు ఎంజీ దేవమునిరెడ్డి పాల్గొని లబ్ధిదారులకు రేషన్‌కార్డులు, చంద్రన్న సంక్రాంతి కానుకలను పంపిణీ చేశారు. ముందుగా మిరియాలలో జరుగుతున్న గ్రామ సభకు ఎమ్మెల్యే వస్తున్నారన్న సమాచారంతో పెద్ద ఎత్తున పోలీసులు బందోబస్తు ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో సర్పంచులు మేకల భూలక్ష్మి, గొరిగే అమరనాగేశ్వరరావు, ఎంపీటీసీ వజ్రాల రామిరెడ్డి, పంగులూరి అంజయ్య, పుల్లయ్య, రాము, ప్రభాకరరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

మాదిగల అభ్యున్నతికి కార్పొరేషన్ ఏర్పాటుచేయాలి


మాట్లాడుతున్న రాష్ట్రకార్యనిర్వాహక అధ్యక్షుడు రాజు

మాచర్లగ్రామీణ, న్యూస్‌టుడే: ఎస్సీ కార్పొరేషన్ ద్వారా కొందరికే లబ్ధిచేకూరుతుందని, మాదిగల సమగ్రాభివృద్ధికి ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని ఏపీ ఎమ్మార్పీఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు ఎంఎస్ రాజుమాదిగ డిమాండ్ చేశారు. శనివారం మాచర్లలోని నరిశెట్టి కల్యాణమండపంలో జరిగిన రాష్ట్రస్థాయి ప్రతినిధుల సదస్సులో పాల్గొని ప్రసంగించారు. సభకు జిల్లా అధ్యక్షుడు మేకల దాసుమాదిగ అధ్యక్షత వహించారు. రాష్ట్ర అధ్యక్షుడు జెన్నీ రమణయ్య మాట్లాడుతూ గత ఎన్నికల్లో తెదేపా గెలుపు కోసం పనిచేసిన మాదిగలకు ఇచ్చిన మాటను ముఖ్యమంత్రి చంద్రబాబు విస్మరించారన్నారు. ఇప్పటికైనా వర్గీకరణ విషయంలో ఇచ్చిన మాట నిలబెట్టుకొని మాదిగలకు న్యాయం చేయాలన్నారు. వివిధ జిల్లాల నుంచి రాష్ట్రనాయకులు కలివెల ఎలీషా, సోమసుందర్, సంజయ్, రవి, విజయ్, సుబ్బారావు, నెపోలియన్‌లతోపాలు పలు జిల్లాల అధ్యక్షులు పాల్గొన్నారు. అంతకు ముందు పట్టణంలోని ర్యాలీ నిర్వహించారు.

విద్యార్థులకు పుస్తకాల పంపిణీ


పుస్తకాలు పంపిణీ చేస్తున్న ప్రధానోపాధ్యాయుడు ఈశ్వరయ్య

మండాది (వెల్దుర్తి), న్యూస్‌టుడే : మండాది జడ్పీ ఉన్నత పాఠశాలలో చంద్రన్న విద్యాజ్యోతి పుస్తకాల పంపిణీని ప్రధానోపాధ్యాయులు టంగుటూరి ఈశ్వరయ్య ఆధ్వర్యంలో శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉదయం సాయంత్రం పాఠశాలకు క్రమం తప్పకుండా విద్యార్థులు హాజరవ్వాలని, ఉపాధ్యాయులు సూచించిన ప్రణాళికా ప్రకారం చదవాలన్నారు. విద్యార్థులకు స్టడీ అవర్స్‌లో పౌష్టికాహారం అందించేందుకు జిల్లా పరిషత్తు వద్ద నిధులు లేనందున గ్రామ పెద్దలు, ఉపాధ్యాయులు, తెదేపా నేతలు ముందుకు వచ్చి 10వ తరగతి విద్యార్థుల పౌష్టికాహారం కోసం సాయం చేశారు. వీరిలో తెదేపా నేత కళ్లం రామాంజిరెడ్డి రూ.2 వేలు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఈశ్వరయ్య రూ.1000, పాఠశాల ఉపాధ్యాయులు కేశవరావు రూ.500, ఆంజనేయులు రూ.500, విద్యార్థుల తల్లిదండ్రులు కొంత విరాళం ఇచ్చారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు బీఎస్ఆర్‌కె. ప్రసాదు, రాధా కృష్ణమూర్తి, ప్రసాదు తదితరులు పాల్గొన్నారు.

మాచర్ల పట్టణంలో..


మాచర్లగ్రామీణ, న్యూస్‌టుడే: పదో తరగతి విద్యార్థులు తమకు అందుబాటులో ఉన్న పుస్తకాలను సద్వినియోగం చేసుకొని అత్యుత్తమ ఫలితాలు సాధించాలని మాచర్ల జడ్పీటీసీ సభ్యుడు శేరెడ్డి గోపిరెడ్డి అన్నారు. శనివారం పట్టణంలోని జడ్పీ బాలికోన్నత పాఠశాలలో పది విద్యార్థులకు చంద్రన్న విద్యాజ్యోతి పుస్తకాలను పంపిణీ చేశారు. పాఠశాల హెచ్ఎం ఐవీ నాగమణి మాట్లాడుతూ పదిలో వందశాతం మార్కులు సాధించేందుకు చిత్తశుద్ధితో కృషి చేస్తామన్నారు. గాలీబ్, రమణారెడ్డి, రాజ్యలక్ష్మి, హనుమమ్మ, దివ్యజ్యోతి, ఉషా, వాణి, మంజుల తదితరులు పాల్గొన్నారు.

INDEX


BUSINESS SERVICES

WANTED DEALERS/AGENTS

B-Marts, Schools, Col-legess 160 పైగా Softwares గల కంపెనీకి డిస్ట్రిబ్యూటర్స్ కావలెను. ఆసక్తి గల వారు సంప్ర: 9494093932, 9121091270.







BUSINESS OFFER

గొప్ప బిజినెస్ ఆఫర్: చాయ్ బాబు చాయ్ కంపెనీకి డిస్ట్రిబ్యూటర్స్ & టీస్టాల్స్ కొరకు సంప్ర॥ ✆ 93935 25252, 99855 55532, 70137 14142, 90141 42345.

BUILDING & CONSTRUCTION

WATER PROOFING

101% వాటర్‌ప్రూఫింగ్ సివిల్ ఇంజినీర్ పర్యవేక్షణలో అత్యాధునిక పవర్ మెషిన్ ద్వారా ఇంటి కప్పులు, ఫ్లోరింగ్‌లు, బాత్‌రూమ్‌లు (పగల కొట్టకుండా) 20 సం॥ అనుభవం. ✆ 99124 71999, www.water-proofing.in

EDUCATION

శ్రీ వెంకటేశ్వర ఎడ్యుకేషనల్ ఇనిస్టిట్యూట్ ఫైర్ & సేఫ్టీ, ల్యాండ్ సర్వే, JCB, ప్రొక్లెయిన్, క్రేన్, ఫోర్క్ లిఫ్ట్, వెల్డింగ్, A/C మెకానిక్, ఆపరేటర్ ట్రైనింగ్స్. కోర్సు తర్వాత జాబ్ లభించును. హాస్టల్, ఫుడ్స్ కలదు. రైల్వేస్టేషన్ రోడ్, ఆంధ్రాబ్యాంక్ ATM పైన రాజమండ్రి. ✆ 99668 41177.

INDUSTRY



REAL ESTATE

రాజధాని ప్రాంతంలో CRDA వారు రైతులకు డ్రా ద్వారా ఇచ్చిన రెసిడెన్షియల్, కమర్షియల్ విల్లాస్ ప్లాట్స్ అ/కొ డైరెక్ట్ పార్టీతో స్పాట్ సెటిల్‌మెంట్ చేయబడును. నాగార్జున రియల్‌ఎస్టేట్, తుళ్ళూరు. ✆ 80083 36995.

గుంటూరు లోకల్ అమరావతి రోడ్, నగరాలు, గోరంట్ల, ఇన్నర్ రింగ్ రోడ్ లాం పంచాయితీ పరిధిలోని ప్లాట్లు, పొలములు, అ॥కొ॥ బాలాజీ రియల్ ఎస్టేట్, కొరిటిపాడు. ✆ 98492 69367.

నూతన రాజధాని అమరావతి పరిధిలో భూములు+పూలింగ్ ప్లాట్స్ అమ్మ/కొనబడును & డెవలప్‌మెంట్ ల్యాండ్, ప్లాట్స్ కొరకు. సంప్ర॥ 94943 65769/90104 72097.

AP రాజధాని "అమరావతి"లో CRDAవారు రైతులకు డ్రా ద్వారా ఇచ్చిన రెసిడెన్షియల్, కమర్షియల్ విల్లాస్ ప్లాట్లు అ/కొ శ్రీఅమరావతి రియాల్టీ, తుళ్ళూరు. ✆ 95736 65666

FLAT FOR SALE

Vja - Tadepalli (close to Varadhi) near CSR Function Hall, New Super Deluxe 2 BHK (1230 SFT) Flats, All Aminiles, Ready to Occupy. ✆ 96187 86626.

2B/R Flats (1200 sft) E/F Nagaralu, 3 B/R (16000 sft) N/F Arundelpet, 2B/R (1200 sft) E/F, W/F Vidyanagar, Guntur. Vastu ✆ 78939 30699

మంగళగిరి LB నగర్ ఇప్పటం రోడ్‌లో 2BHK డీలక్స్ ఫ్లాట్స్ 1120, 1078 SFT గల ఫ్లాట్స్ అన్ని వసతులతో సిద్ధంగా వున్నవి. సంప్ర: 94404 34922, 94400 88741.

తెనాలి గుంటూరు రోడ్‌లో JMJ కాలేజి ఎదురుగా లక్ష్మీవిలాస్ బ్యాంక్ ప్రక్కన మహదేవగ్రాండ్‌లో 2BHK లగ్జరీ ఫ్లాట్లు (Ready to Occu-py) అమ్మకం. ✆ 85559 16710.

శ్రీలక్ష్మి గాయత్రి కన్‌స్ట్రక్షన్స్ హిందు ఫార్మసి కాలేజి ఎదురు గాయత్రి నివాస్ నందు మరియు వికాస్ నగర్ 1వ లైన్ పెనుమత్స హైట్స్ నందు 3BHK ఫ్లాట్స్ Ready to occupy. ✆ 94408 63588.

రూ.50 వేలకే నవ్యాంధ్ర రాజధాని అమరావతి నందు 1BHK 10 లక్షలు, 2BHK 14 లక్షలు, 15లక్షలు 18 లక్షలకే మీ సొంతం చేసుకోండి. ✆ 79979 93837, 97005 86161.

రూ.15 లక్షలకే 1BHK, 18 లక్షలకే 2BHK ఫ్లాట్స్ రాజధాని అమరావతిలో 50 వేలు చెల్లించి ఫ్లాట్ బుక్ చేసుకోండి. ఈ ఆఫర్ జనవరి 15 వరకే. ✆ 89787 77223, 89788 80223.



LAND FOR SALE

ఎడుకాడు, ఊటీ (ooty) దగ్గర 250 ఎకరాలు T- Plantation అగ్రికల్చరల్ ల్యాండ్ మొత్తంగా గానీ! విడివిడిగా గానీ అమ్మబడును. వివరాలకు : 095001 08888.

PLOT FOR SALE

ఊటీ (ooty)లో ఆహ్లాదకరమైన వాతావరణంలో 25 సెంట్లుతో కూడిన ప్లాట్లతో తక్షణం గెస్ట్‌హౌస్‌లు నిర్మించుకొనుటకు అనువైనవి అమ్మబడును. వివరములకు ✆ 095001 08888.

నూతన రాజధాని అమరావతి నందు CRDA (LP. No.26/2017) చ॥గ॥ 7,999/- మాత్రమే బ్యాంక్‌లోన్ స్పాట్ రిజిస్ట్రేషన్ సదుపాయం. ✆ 99497 92229, 89777 79917

గుంటూరు, నల్లపాడు, విక్టోరియా ఫార్మసీ కాలేజీ వెనుక ఇళ్ళ మధ్య తక్షణ గృహ నిర్మాణానికి అనువైన (తూర్పు 30x55 పడమర 30x50) ప్లాట్లు స్పాట్ రిజిస్ట్రేషన్‌తో కలవు. ✆ 73868 13867

GNT-HYD హైవేకి అతిసమీపంలో 28,000కోట్లతో 4000 M.V.అల్ట్రా మెగా విద్యుత్‌కేంద్రం సూపర్ క్రిటికల్ టెక్నాలజీతో BHEL సంస్థచేత నిర్మాణం 400మంది Genco ఉద్యోగులు తరలివస్తున్న ప్రాంతంలో Gated Developmentsతో 200, 400గ॥ ప్లాట్లు అమ్మకం. సంస్థ ఫోన్ నెం: 9866444251.

LEASE / RENT

ఏటుకూరు బైపాస్, Nh-5 గుంటూరు సమీపంలో సాయి శ్రీనివాస ట్రేడర్స్ ప్రక్కన 16000 sft కమర్షియల్ ఖాళీ స్థలము అద్దెకు/లీజుకు ఇవ్వబడును. ✆ 99590 85005.

TOLET

VJA వారధి దగ్గర CSR కళ్యాణ మండపం రోడ్డులో New రాయల్ హోమ్స్ నందు 3 BHK (1700 S.Ft.) Flat కారు పార్కింగ్, Lift, etc., సౌ.తో అద్దెకు. ✆ 94948 56789.

COMMERCIAL

VJA, సూర్యారావుపేట, దేవి ఆయిల్‌మిల్ రోడ్డులో, ఇండ్ల రామసుబ్బారెడ్డి హాస్పటల్ ఎదురు (G+3) 418 చ.గ.లలో 10 వేల చ.అ. కన్‌స్ట్రక్షన్ ఏరియా ఆఫీసు/ హాస్పటల్/ బ్యాంక్/ అద్దెకు. ✆ 98494 63323.

SECONDS SALE

ACలు, ఫ్రిజ్‌లు, వాషింగ్ మెషన్, ఎయిర్ కూలర్, ఎలక్ట్రికల్, మోటార్స్, గ్రీజర్, ఐరన్ ఎలక్ట్రికల్ ఐటమ్స్, ఏ కండిషన్‌లో ఉన్న కొనబడును. ✆ 97040 78063, 90633 13224.

JOBS

Reputed CBSE School at A.T Agraharam, Guntur wants Maths&Science Teacher for 9th, 10th. min 1yr exp. com.skills. ✆ 98498 76544.

A Leading Multinational Animal Health Care Company Requires- 1) Export Executives having minimum 2 Years Experience in Preparation of Export Documents. Preference will be given to Pharmacy/ Biological Science Graduates. Retired Bank Officials also can apply. 2) Female Purchase Executive: Qul: Bachelors Degree with Procurement Experience of 2 Years. Contact: 90105 98309, 0866- 2485361/ 71, Email: aabtindia@yahoo.co.in, website: www.aabt.in

ప్రముఖ ఆడిటర్ (C.A) ఆఫీసు నందు పనిచేయుటకు B.Com & Tally అనుభవం కల్గి ఉన్న Male అభ్యర్థులు కావలెను. సాయిరామ్ కాంప్లెక్స్, కొత్తపేట, గుంటూరు. ✆ 99896 66307.

సువర్ణకుటీర్ డవలపర్స్ బ్రైఇలి నందు పనిచేయుటకు మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్స్, మేనేజర్స్ కావలెను. అర్హత: 7th-డిగ్రీ. జీతం: 7000-22,000 (9/3 అరండల్‌పేట). ✆ 90003 07788, 93981 12070.

అమెరికా వెళ్ళుటకు విజిటింగ్ వీసా కలిగిన మహిళ, ఇంట్లో పని, ఇద్దరు పిల్లలను చూసుకొనుటకు కావలెను. ఫోన్: 9652432483

లేజర్ కటింగ్ మిషన్‌కు అనుభవం కలిగిన ఆపరేటర్స్ కావలెను. ఆకర్షణీయ మైన జీతం & రూమ్ సౌకర్యం ప్రభుడిజటల్స్, 4/5 అరండల్‌పేట, Gnt. 86869 98686, 96188 88848.

మా షోరూం నందు BRIDGE STONE మరియు ప్రముఖ కంపెనీల టైర్స్ మార్కెటింగ్ చేయుటకు మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్స్ మరియు టైర్స్ చేంజింగ్, బ్యాలన్సింగ్ చేయుటలో అనుభవం కలవారు కావలెను. ఆటోమొబైల్స్ రంగంలో అనుభవం కలవారికి ప్రాధాన్యత. సంప్రదించండి. రాయల్ ఎంటర్‌ప్రైజెస్ ఆథరైజ్డ్ డీలర్. BRIDGE STONE టైర్స్, తాడికొండ క్రాస్‌రోడ్స్, తాడికొండ. సెల్. ✆ 83676 36555, 94931 36555.

మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను. టూ వీలర్ కలిగి ఉండాలి. సంప్రదించండి SR.Ads, 11/1 అరండల్‌పేట, గుంటూరు ఫోన్: 99082 44195

AGRIBUSINESS

ప్రముఖ కంపెనీకి చెందిన శ్రీగంధం, మలబారువేప, తైవాన్ జామ లభించును. మా ప్రత్యేకత 2 సం॥ సర్వీసు & రీప్లేస్‌మెంట్ ✆ 81850 37777, 97055 99599.

రొయ్యలు (ఓనామి) ఏకౌంట్ అయిన స్పాట్ క్యాష్‌కి కొనబడును. రైతులు, మీడియేటర్స్, మేత (Feed) కెమికల్స్ వ్యాపారస్తులకు పెట్టుబడి సౌకర్యం కలదు. 7306233333

మా వద్ద హోమాలకు, దహన కార్యక్రమాలకు సరిపడా శ్రీగంధం కొమ్మలు 1 అంగుళం నుండి 3 అంగుళాల వరకు హోల్‌సేల్‌గా అమ్మబడును. ✆ 81850 37777.

AUTOMOTIVE

VEHICLES FOR SALE

Sale-A Brand New-2016 Model Eicher Body Type Bag Cement Vehicles- Reg. In Andhra Pradesh. Ct: 9912395688

TATA MARCOPOLO 42 Seaters School Buses 2010- 6,25,000/-. 2012- 8,75,000/-. 2013- 9,75,000/-. 2014- 11,00,000/-, 2015- Eicher Skyline 12,50,000/-. 75% Finance. ✆ 95333 31111.

1) Tata Indica CR4eV2 Good Condition, 2014 Model, White Colour, 2) Eicher Jumbo 20.16, Good & Excellent Condition are for Sale. Interest Person Can Send their Offer to prabirbanik@sugunafoods.co.in Ph: 76809 01127, 040-30923000

చంటి కార్స్ - మా వద్ద అన్నిరకముల కార్లు అమ్మబడును & కొనబడును. బ్యాంక్/ప్రైవేట్ ఫైనాన్స్ సౌకర్యం కలదు. మెట్రో దగ్గర, మొగల్‌రాజపురం, విజయవాడ. ✆ 98664 47090, 98665 57090.

BUSINESS SERVICES

WANTED DEALERS / AGENTS

Wanted Dealers for Automobile Equipment (for Mileage) Neoplatron India Pvt. Ltd. Contact Ph: 7337441146.

Wanted Distributors For New Andhra Coffee Industrial Leading in Hyderabad Since-25 Years ✆ 9394957575/ 9394930008

Wanted Distributors. ప్రముఖ కూల్‌డ్రింక్స్ పంపిణీ చేయుటకు పట్టణముల వారీగా/ ఏరియాల వారీగా డిస్ట్రిబ్యూటర్స్ కావలెను. ✆ 8125787353, 9849777717.

మనీ ట్రాన్స్ఫర్స్, టికెట్ బుకింగ్స్, ఇతర ఆన్‌లైన్ సర్వీసులు, ఇవ్వబడును. తక్కువ పెట్టుబడితో లాభం, జిల్లావారీగా నెట్వర్క్ కలిగిన డిస్ట్రిబ్యూటర్స్ కావలెను. ✆ 7286030004/ 7286030005.

BUSINESS OFFER

Work With Global Garner App In Your Home Town & Earn Monthly Income. Contact: 9100050814

Wanted Finance for well Established Organization in Hyderabad for Monthly Interest Basis ✆ 9581435689/ 9441395689.

Are You a B.Com/ M.Com/ MBA Graduate, Want to Earn 50,000+ PM by starting an Accounts Institute in your Area. ✆ 7095888895.

Are You Looking for Investors to Develop your Business we will do Agents also Contact Call: 8838928406

అతితక్కువ పెట్టుబడితో ప్లాస్టిక్ వస్తువులు తయారుచేయు మిషన్‌లు కలవు. ముడిసరుకు ఇస్తాం, తయారైనవి మేమే కొంటాం. కుమార్ ఎంటర్‌ప్రైజెస్, Rjy, ✆ 93933 32227, (నో ఛార్జెస్).

శ్రీ అన్నయ్ క్యాండిల్స్ ట్రైనింగ్ ఉచితం కొవ్వొత్తులు చేస్తూ రోజూ మంచి ఆదాయం. అచ్చు, మైనము మేమే ఇస్తాము. No Charges. 09791195576, 097908 52975.

శ్రీమారుతి క్యాండిల్స్: మైనపు ఒత్తులు మీ ద్వారా తయారు చేయించి By Back తీసుకోబడును రోజుకి 2,700/- సంపాదించుకునే అవకాశం. సంప్ర: 73973 21499, 99401 39053.

మంచి ఆదాయం సంపాదించండి. కాగితం ప్లేట్లు/ కప్పులు తయారీ ద్వారా తిరిగి కొనుగోలు. ముడి పదార్థం ఉచితం. కొత్త సంవత్సరం డిస్కౌంట్ అందుబాటులో ఉంది. వాసు ఎంటర్‌ప్రైజెస్. ✆ 8587844784, 9899108864.

2 లక్షల పెట్టుబడితో మీ ఆఫీసు/ఇంటివద్దే కోల్డ్ ప్రెస్డ్ టెక్నాలజీ (మెషినరీ) ద్వారా అన్నిరకాల వంటనూనెలు తయారుచేసి మాకు రెగ్యులర్‌గా సప్లైచేయడానికి స్త్రీ/పురుష జాబ్‌వర్క్ కాంట్రాక్టర్లు/బిజినెస్ అసోసియేట్స్ కావలెను. ఫిక్స్‌డ్ జీతం+ మేకింగ్ ఛార్జెస్ ఇవ్వబడును. సంప్ర: 7993981306/ 9885494846/ 9493967959/ 9493966328.

శ్రీవాసవి క్యాండిల్స్ మార్కాపురం కొవ్వొత్తుల తయారీ ద్వారా రోజుకు 700/- సంపాదన. అచ్చు మైనము అమ్ముతాము. తయారైన క్యాండిల్స్ కొంటాము. ✆ 8367554858.


సోయా మిల్క్, పన్నీర్ తయారీ ట్రైనింగ్ ఇవ్వబడును మరియు మిషనరీస్ సప్లై చేయబడును. సంప్ర: 73968 71871, 93947 71871. Web: www.hindustansoya.org

కార్తికేయ ఏజెన్సీస్, ప్లాస్టిక్ వస్తువులు తయారయ్యే హ్యాండ్ మౌల్డింగ్ & హైడ్రాలిక్ మిషన్లు కలవు. ముడిసరుకు మేమే ఇస్తాం, తయారైనవి మేమే కొంటాం. RJY., ✆ 94918 55236, 94914 57236.

సొంతంగా ఫైర్ & సేఫ్టీ ఇనిస్టిట్యూట్ పెట్టాలనుకునేవారికి మంచి అవకాశం తక్కువ ధరకే ఫ్రాంచైజీ లైసెన్స్, సపోర్ట్ ఇవ్వబడును. ✆ 9666696796 / 9666696085.

Bosch కంపెనీ కొరకు జిల్లాలో ఏరియాల వారీగా డీలర్స్ కావలెను. మరియు ఎకౌంటెంట్ కావలెను. సంప్ర: 94405 36040, 90635 00222.

కాంట్రాక్టర్లకు శదవకాశం తార్ అమ్మబడును. BULK మరియు Drums శ్రీసిద్ధివిఘ్నేశ్వర రూరల్‌గోడౌన్స్ వేజెండ్ల తెనాలి గుంటూరు రోడ్. ✆ 98484 98629, 99516 03997.



FOR SALE

గుంటూరులో ప్రముఖ Weight loss Centre అమ్మకంనకు కలదు. prime Locality మెయిన్‌రోడ్ 2000 sft ఫుల్లీఫర్నిష్డ్ విత్ మిషనరీ. ✆ 97035 77899.

PACKERS & MOVERS

Chowdary Packers & Movers Local & Non Local, All over India. Cont: 24 hrs, 5/2 Chandramoulinagar, GNT, Ongole. ✆ 98858 68402, 90307 70999.





EENADU THE WAY CLASSIFIEDS

CONSULTANCY SERVICES

గుంటూరులో సింగిల్ రూమ్/ డబుల్‌రూమ్/ 3BHK / 2BHK, బాలికల & బాలుర హాస్టల్స్ సూపర్‌మార్కెట్, ఆఫీసులు అద్దెకు ఇవ్వలెన్నా, కావాలన్నా : ✆ 88857 77631, 88857 77634

BUILDING & CONSTRUCTION

పాత బిల్డింగ్‌లు పగులకొట్టి కల్ప కొనబడును. ఫర్నీచర్, రేకులు దర్వాజాలు, కిటికీలు, పాత ఇనుము కొనబడును. Cont: 98495 03901, 99492 61705.

WATER PROOFING

బాత్‌రూమ్ లీకేజ్ గోడలపై చెమ్మ, శ్లాబ్ లీక్, శ్లాబ్‌క్రాక్స్ వాటర్ ట్యాంకర్ లీక్, సంప్ లీక్, వాల్‌క్రాక్స్, ఎటువంటి లీకేజైనా 100% గ్యారంటీతో కెమికలింగ్ చేయగలము. ✆ 96424 58892.

గృహములోని బాత్‌రూమ్స్ పగల గొట్టకుండా శ్లాబ్స్, వాటర్ ట్యాంక్స్, గోడపగులు అత్యాధునిక పద్ధతుల ద్వారా వెంటనే నివారించబడును. ✆ 94921 69483.

COMPUTER EDUCATION

కంప్యూటర్‌పై "speed"గా టైప్ చేయుట (డేటాఎంట్రీ) (ఇంగ్లీషు/తెలుగు) 15 రోజులలో నేర్పబడును. CHSL, CGL పరీక్షలకు Type Testలో ప్రత్యేక శిక్షణ. సం॥ జయలక్ష్మి టైప్ & కంప్యూటర్ ఇన్‌స్టిట్యూట్, మూడువంతెనల దగ్గర, డొంకరోడ్డు, మెయిన్‌రోడ్, గుంటూరు. సెల్‌నం. ✆ 93941 11606.

ఉద్యోగులకు, విద్యార్థులకు, గృహిణులకు మీ ఇంటివద్దనే కంప్యూటర్ Basics, Fundamentals, M.S.Office, Tally నేర్పించబడును. మీ వద్ద కంప్యూటర్ తప్పనిసరిగా ఉండాలి. గుంటూరు వారికి మాత్రమే 77308 22777

EDUCATION

అందరికి ఉచితముగా బైబిలు ట్రైనింగ్ ఇవ్వబడును. స్త్రీలకు, పురుషులకు, దంపతులకు. ఉచితముగా సంప్రదించండి. ✆ 98481 20346.

HOME TUITIONS

For 1-10 (STATE/ CBSE/ ICSE), Inter, NEET, IIT-JEE, B.tech, Maths, Phy, Chem, Hometution Ph: 8801677508. welcome Tutor.

ప్రతిభ హోం ట్యూషన్స్ LKG to X (CBSE/ICSE/State), IIT Foundation, OLYMPIAD, NTSE. సంప్రదించు 98667 67809, 94901 70298.

ఇంటికి వచ్చి ట్యూషన్ చెప్పబడును. 1st to 10th , ICSE, CBSE, State సిలబస్ నందు ఇంటర్, ఎంసెట్, IIT, CA, CPTలకు అన్ని సబ్జెక్టులకు చెప్పబడును. ✆ 99891 41565.

DISTANCE EDUCATION

BNYS, BPT, B.Sc, MLT, DMLT, all Para Medical Cources and all Degrees & P.G 100% pass ✆ 89773 59598.

FINANCIAL SERVICES

SHARES

Free & Low Brokerage షేర్ ట్రేడింగ్‌లో zerodhaలో Equity del free f&o Comodity 20 Rs/- P.T only. ✆ 81850 89092.

Lowest Brokerage in NSE/MCX: Yearly 6000 Brokerage లేదా 20 per trade. 10 days Trading classes. Ramu 720 720 4400.

FINANCIAL PLANNER

CIBIL Issue Clearance Is Possible Contact: FCS, 8977800014, 040 - 40020011. www.fortunecreditservices.com

HEALTH CARE

త్రాగుడు(ఆల్కహాల్) & సిగరెట్,గుట్కా మానండి, మాన్పించండి. త్రాగేవారికి తెలియకుండా 15రోజుల్లో మాన్పించవచ్చు. సైడ్‌ఎఫెక్ట్స్ ఉండవు. కేంద్రీయ ఆయుర్వేద స్టోర్స్& క్లినిక్. ✆ 9121331666.

బాడీమసాజ్, హెడ్‌మసాజ్, పెయిన్ మసాజ్ చేయబడును. ఫిజియోథెరపి హోమ్ సర్వీసు చేయబడును. సంప్ర. ✆ 79978 75060.

అహల్యా పేషెంట్ సర్వీసెస్ వృద్ధులకు, వృద్ధులు, హాస్పటల్ పేషెంట్స్‌కి మీ ఇంటి వద్దకు వచ్చి ANM/ GNM నర్సులు (ఆయా)తోటి 24గం॥ సర్వీస్ చేయబడును. ANM, GNM నర్సులు అర్జంట్‌గా కావలెను. ✆ 90596 07205, 92473 60125

ACUPUNCTURE

థైరాయిడ్, PCOD, నడుం నొప్పులకు ఆక్యుపంక్చర్ చికిత్స కోర్సులకు ట్రైనింగ్ ఇవ్వబడును. అమృత ఆక్యుపంక్చర్ 5/3, చంద్రమౌళీనగర్, గుంటూరు. ✆ 99128 92096.

HOMEOPATHY

మోకాళ్ళ నొప్పులు/సయాటికా నరం నొప్పి, మెడనరాల నొప్పులు, పిస్తులా, మొలలు, సోరియాసిస్ మొ॥ అనువంశిక హోమియో వైద్యం. ✆ 94905 73613.

HOME NEEDS

MOSQUITO SCREENS

Fiber Glass Netlon Designer Mosquito Screens Elegent Colour Detachable Washable. Free Estimation. Durga Prasad. Ph:0863-2254111, 98495 69111.

దోమలా? మీ ఇంటి కిటికీలకు, తలుపులకు మెష్‌లు, అల్యూమినియం మెష్‌డోర్‌లు, క్లైన్‌రాడ్స్ & కర్టెన్‌లు, గ్రెయింట్స్... గణేష్. ✆ 99495 25123.

PEST CONTROL

చెదలు, బొద్దింకలు మరియు అన్నిరకాల పెస్ట్ సర్వీస్ (వాసనరాని) కెమికల్స్ SS HICARE PEST CONTROL (I) PVT LTD (ISO Certified) ✆ 9959955554/9177567788.

చెదపురుగు నివారణ 20సం॥ల గ్యారంటీ సంప్ర॥ యూనివర్సల్ పెస్ట్ కంట్రోల్, ఇండియన్ టుబాకో అసోసియేషన్ ప్రక్కన G.T రోడ్, GNT. ✆ 90305 09880, 97059 81969, 77021 27789.

చెదపురుగులు, బొద్దింకలు నివారణ 20 సం॥ల గ్యారంటీ ప్రభుత్వ గుర్తింపు గల లాస్టర్ పెస్ట్ కంట్రోల్ సంప్ర. పట్నంబజారు, గుంటూరు. ✆ 98481 31213.

చెదలు మరియు పాత బిల్డింగులకు "చెదల" మరియు అన్ని రకముల పెస్ట్ నివారణ కొరకు సంప్రదించండి. AN ISO: 9000:2008 సర్టిఫైడ్ కంపెనీ. ✆ 98491 81439, 87128 11252.

INDUSTRY

గుళ్ళాపల్లి గ్రోత్ సెంటర్‌లో 84 సెంట్ల విస్తీర్ణములో 99 HP పవర్, 2800 చ.అడుగుల గోడౌన్ Sale/ lease కు ఉన్నది. సంప్ర: 9849813059.

MACHINERY FOR SALE

BEML-D-355 Dozer Fitter with Automatic Ripper Excellent Condition for Lease/ Sale Contact: 9908691735/ 8309724104.

PROFESSIONAL SERVICES

ASTROLOGY

హస్తసాముద్రికము (హ్యాండ్‌రీడింగ్) ద్వారా మీ భవిష్యత్తుకు చెందిన కొన్ని ముఖ్యమైన విషయాలను నాకు సాధ్యమైనంతవరకు చెప్పగలను. అప్పికట్ల వెంకటేశ్వరరావు, సిద్ధాంతి, తెనాలి. ✆ 94414 52404

PEOPLE CARE

OLD AGE HOME

ప్రశాంతమైన వాతావరణంలో అన్ని సౌకర్యాలతో కూడిన రుచి, శుచి కలిగిన భోజనంతో పాటు, వైద్య సౌకర్యాలు గుంటూరులో అందుబాటులో గల ఓల్డేజ్ హోమ్ పరిమిత సభ్యులకే. ✆ 72878 34788.

సత్యనారాయణ ఓల్డేజ్ హోం & హోంకేర్ సర్వీస్. వృద్ధులు, మంచాన ఉన్నవారికి 24 గం॥ సేవచేయుటకు ఆయా/ అటెండర్లను మీ ఇంటికి పంపగలము. ✆ 96035 47766, 96035 87766.

విజయ ఓల్డేజ్ హోం & హోంకేర్ సర్వీస్. వృద్ధులు, మంచాన ఉన్నవారికి 24 గం॥ సేవలు చేయుటకు ఆయా/ అటెండర్లను మీ ఇంటికి పంపగలము. ✆ 99121 73322, 99124 53322.

భవాని ఓల్డేజ్ హోం & హోంకేర్ సర్వీస్. వృద్ధులు, మంచాన ఉన్నవారికి 24 గం॥ సేవలు చేయుటకు ఆయా/ అటెండర్లను మీ ఇంటికి పంపగలము. ✆ 99120 68855, 99121 08855.

అమరావతి ఓల్డేజ్ హోం & హోంకేర్ సర్వీస్. వృద్ధులు, మంచాన ఉన్నవారికి 24 గం॥ సేవలు చేయుటకు ఆయా/ అటెండర్లను మీ ఇంటికి పంపగలము. ✆ 97057 89955, 97058 69955.

అను హోమ్ కేర్ సర్వీస్ వృద్ధులకు, చిన్న పిల్లలను చూసుకొనుటకు, వంట చేయుటకు 24 గం॥ ఆయాలను, అటెండర్స్‌ను మీ ఇంటికి పంపగలము. 90100 80587, 90100 52563.

అనురాగ్ ఓల్డేజ్ హోమ్ & కేర్ సెంటర్ పట్టాభిపురం, గుంటూరు వృద్ధులను, మంచంపై ఉన్న వృద్ధులను చేర్చుకోబడును. వివరాలకు ✆ 90590 36856

PET & PETS CARE

KENNELS

బొమ్మకుక్కపిల్లలు, డాబర్‌మాన్, జర్మన్ షెఫర్డ్, లాబ్రిడార్, అన్ని జాతుల కుక్కపిల్లలు, డాగ్ ఫుడ్, Accessories లభించును. డార్విన్ పెట్స్ లక్ష్మీపురం, గుంటూరు. ✆ 99499 54959

REAL ESTATE

House for Sale 2 & 3 Bed Room Newly Constructed 2 Stair Independent House Mallikarjunpet, 3 Lane, Near to Amaravathi Road, Guntur. ✆ 97048 65777.

గుంటూరు సిటీ, గోరంట్ల, లాం, అగతవరప్పాడు, వెనిగండ్ల, కాకాని, కొత్త బైపాస్, కొప్పురావూరు, JKC రోడ్‌లో ప్లాట్లు అ/కొ సం॥ (జనరైతన్న ప్లాట్లు మా ప్రత్యేకత). Ph: 94927 70739.

రాజధాని పరిధిలో ప్లాట్లు కొనాలన్నా లేదా అమ్మాలన్నా వెంటనే సంప్రదించండి. స్పాట్ రిజిస్ట్రేషన్ ప్లాట్లు కలవు. సంప్ర: 79891 65329, 99635 10534.

హైదరాబాద్ పటాన్ చెరువు ఇంద్రేశం, ఇస్నాపూర్, శంకరపల్లి ప్రాంతములో ప్లాట్స్ కొనబడును. ✆ 98856 88996, 99485 15397.

A.P.Govt అమరావతి రాజధాని నిర్మాణములకు రైతులనుంచి తీసుకున్న భూములకు ప్రతిగా సచివాలయం/VIT ప్రాంతంలో రైతులకిచ్చిన స్థలం అమ్మకము. J.P.వాదం. ✆ 84640 37777.

హైదరాబాద్‌లో తూప్రాన్‌పేట్, గ్రీన్‌సిటీ, హయత్‌నగర్, కుంట్లూరు, పెద్దఅంబర్‌పేట్, కొహెడ, తుర్క యాంజల్, మంగళపల్లిలలో ప్లాట్లు కొనబడును. ✆ 9849688626

ప్రముఖ పుణ్యక్షేత్రం అయిన కోటప్పకొండ ప్రక్కన 30 ఎకరాల DTCP వెంచర్ నందు 12-36 సెంట్ల సుఖ వాయిదాలలో తక్కువ ధరలో ప్లాట్‌లు. అమరావతి దగ్గర CRDA అప్రూవల్ ప్లాట్లు కలవు. సంప్ర: 95506 95955.

ముట్లూరు లాల్‌పురం రోడ్ నల్లపాడురోడ్‌లో ప్లాట్స్ కావల్సినవారు అ॥దలచిన కొ॥దలచినవారు సంప్ర. చంటి ✆ 98480 41788.

విశాఖపట్నంలో ఇండ్లు / స్థలాలు / Flats కొనాలన్నా / అమ్మాలన్నా అద్దెకు ఇవ్వాలన్నా / తీసుకోవాలన్నా కన్సల్టన్ & ఇంటీరియర్ వర్క్స్ కొరకు సంప్ర. @ Sunil ✆ 7993034455.

రాజధాని అమరావతి రాయపూడి మందడం, ఉద్దండరాయునిపాలెం వెలగపూడి అతి దగ్గరలో గ॥ 7500/- అపార్ట్‌మెంట్ ఫ్లాట్ 15 లక్షలు. బ్యాంక్‌లోన్ కలదు. 92464 70909.

గుంటూరు -విజయవాడ, హైవేలో పెదకాకాని MRO ఆఫీసు దగ్గర, హిందూఫార్మసీ కాలేజిని ఆనుకొని 497 చ॥గ॥ ప్లాటు అమ్మకమునకు కలదు. సంప్ర॥ 93925 11116

FLAT FOR SALE

Premium 2, 3 BHK & Duplex Flats for Sale in Luxury Community Beside Happy Resorts. Opp: DGP Office, Mangalagiri. ✆ 97048 16666.

Guntur Vaishnavi orchids JKC College road Vijayapuri 1st lane 3 B/R (1740 Sft) Deluxe Flats Ready to Occupy for Sale. ✆ 96189 54269.

For sale 2BHK flats full finished ready for Occupation at JKC College Road by Sri Sri Constructions ✆ 81067 23530

Flat for sale Sai Sudarsan sft f3. 1000set east face Chandramoulinagar 7/2 Guntur Contact on 93471 15677

3BHK 1830 Sft 7yrs Old 2 Floor Paturu Road Near NH5 Tadepally Full Cupboards ✆ 9848994447

G.S.T Exempted Occupency Letter Ready to Occupy 2BHK Luxury Flats for Sale only Vegitarians Ram's Annam Raju Soliteire 6/15 Brodipet Guntur. ✆ 92472 92485 web:Ram'sGroup.in

2 BHK Flats 1145 Sq.ft Full Furniture Ready for Occupation at Inner Ring Road Guntur, Municipal Administrative Office back side by TNR Constructions. ✆ 98481 34857, 99661 24453.

2 BHK (1225 SFT) S/F 3BHK (1600 SFT) N/F Luxury Flats for Sale only. 2 Flats Available Ready to Occupy Sarada's Stan Vishnunagar, 2nd lane, Saibaba Road. ✆ 90525 34444, 97044 44469.

3 BHK 1750 Sft Deluxe Flats Ready to Occupy near B.V.R.Convention (opp) Prasanthinagar 1st line (nagaralu). ✆ 92467 32791.

రాజధానిలో చిన్నకాకాని హాయ్‌లాండ్ రోడ్ 4వ నందు ఉత్తంత అధునాతనముగా నిర్మించబడిన 2&3 BHK ఫ్లాట్స్ అమ్మకమునకు కలవు. సంప్ర: 98483 53146, 89197 92578.

గుంటూరు విద్యానగర్ 1st లైను 8వ అడ్డరోడ్ తులసి రెసిడెన్సీ నందు 1600 అడుగులు గల 3 బెడ్‌రూమ్ ఫ్లాట్ గృహ ప్రవేశమునకు సిద్ధంగా ఉన్నది. కార్ పార్కింగ్, ఈస్ట్ ఫేసింగ్ 24 గం॥ వాటర్ ఫుల్ ఫినిష్ సంప్ర॥ 99519 09966, 90103 90303.

గుంటూరు రాజేంద్రనగర్ 2వ లైను ప్రజ్ఞారాయల్ ఫుల్లీ ఫర్నిష్డ్ 3BHKD లగ్జరియస్, పవర్ ఫుల్ వాస్తు 1650 sft 2 కార్ పార్కింగ్ సోలార్, 1.5 డైకిన్ A/Cలు 4, కర్టెన్ రాడ్స్, గ్లాస్ ఫిట్టింగ్స్ in బాత్‌రూమ్స్ & కిచెన్. ✆ 73827 14181.

అమరావతి రోడ్ సినీస్క్వేర్ థియేటర్ వెనుక శ్రీరామ్ నగర్ 1st లైన్ వరలక్ష్మి రెసిడెన్సీ 2BHK Sft 1100 ఈస్ట్, వెస్ట్ ఫేసింగ్ ఫ్లాట్స్ అమ్మకానికి కలవు. 94919 42233.

AT అగ్రహారం 14వ లైను ఎదురు శాంతి నగర్ 3వ లైనులో "సాయిస్నేహ రెసిడెన్సీ"లో ఫ్లాట్ నెం: 503(1150 sft) 2BHK అన్ని వసతులతో అమ్మకమునకు కలదు 25L. ✆ 94940 20044.

అమరావతి రోడ్, అన్నపూర్ణనగర్ 5వ లైను రెండవ అడ్డరోడ్ లక్ష్మీ ఎవెన్యూ అపార్ట్‌మెంట్ 5వ ఫ్లోర్ ఫుల్ ఫర్నిష్డ్ గృహప్రవేశానికి సిద్ధంగా ఉన్న పడమర ఫేసింగ్ 2BHK లగ్జరీ ఫ్లాట్ అమ్మకం. ✆ 88014 20099.

మంగళగిరి(మం), పెదవడ్లపూడి సాయిబాబా గుడి దగ్గర హరిప్రియ రెసిడెన్సీలో 2&3 BHK ఫ్లాట్స్ అమ్మకం. ✆ 94908 97755 & 94407 72776.

సాగర్ రెసిడెన్సీ నందు 2 B/R ఫ్లాట్ 1230 S.Ft, 3 B/R ఫ్లాట్ 1530 S.Ft కవర్డ్ పార్కింగ్, లైటింగ్‌తో గృహప్రవేశానికి సిద్ధంగా వున్నవి. ఉండవల్లి సెంటర్, మంగళగిరి రోడ్ ✆ 79959 44918.

గుంటూరు 7/3 చంద్రమౌళినగర్ ఆక్స్‌ఫర్డ్ స్కూల్ దగ్గర ప్రక్కన స్వాతి అవెన్యూ 2వ ఫ్లోర్(201)లోని 3BHK (1875 చ॥గ) ఫుల్లీ ఫినిష్డ్ ఫ్లాట్ అమ్మబడును. Ph: 98491 78420.

వెంగళాయపాలెం కనకమహాలక్ష్మి టవర్స్ నియర్ విక్టోరియా కాలేజ్ 2BHK, sft 1079, ఫుల్‌ఫినిషింగ్‌తో ఫ్లాట్స్ అమ్మబడును. ✆ 93932 53919, 94407 51992.

గుంటూరు శ్రీనగర్ 5/1లో ఫ్లాట్స్ 2BHK Sft 930, 1000, ఫుల్ ఫినిషింగ్‌తో అమ్మకమునకు కలవు. 88865 50494, 89777 55796.

గుంటూరు ఇన్నర్ రింగ్‌రోడ్డు అన్నపూర్ణనగర్ ప్రక్కన సాయినగర్‌కాలనీ 1వలైనులో 100% వాస్తుతో, అన్ని టిక్వర్లతో ఫుల్లీ ఫర్నిష్డ్ గల 1240 sft 2BHK తూర్పు ఫ్లాటు కలదు. సంప్ర. ✆ 90305 67835.

JKC కాలేజ్ నుండి RTO ఆఫీసు రోడ్డు నందు 3BHK 100% వాస్తు ఫుల్ ఫర్నిష్ 4 Flats తూర్పు ఫేసింగ్ 1615 Sft Cont: 78426 06669, 87900 09509.

3BHK తూర్పు ఫేస్ ఫుల్ ఫినిష్ ఫ్లాట్స్ మున్సిపల్ నీటితో "ఉషా రెసిడెన్సీ" తారకరామ నగర్ 4 లైను (SVN కాలనీ EXTN) నందు అమ్మకానికి కలవు. ✆ 94416 04466, 99491 40579.

గుంటూరు, RTC కాలనీ 'A' బిస్కెట్ నంది వెంగళ రోడ్డు క్రాస్ దగ్గర విష్వేశ్వర హైట్స్ ఫుల్ ఫినిష్ 2 B/R ఫ్లాట్లు-27 లక్షలకే. 1st, 2nd ఫ్లోర్‌లో అమ్మకానికి కలవు. ✆ 81259 73545, 88854 64555.

గుంటూరు, SVN కాలనీ 7/2 పార్క్ దగ్గర, సెంట్రల్ పార్క్ అపార్ట్‌మెంట్ నందు గృహప్రవేశానికి సిద్ధంగా ఉన్న, అన్ని వసతులు కలిగిన 3 బెడ్ రూమ్ ఫ్లాట్ అమ్మకమునకు కలదు. 92469 68855.

బాలకుటీర్ స్కూల్ దగ్గరలో శ్యామలానగర్ 12వ లైన్‌లో క్రిస్టల్ కౌంటి అపార్ట్‌మెంట్ 4వ అంతస్తులో 2BHK ఫ్లాట్ అమ్మబడును. సెల్ : 98494 21407

గుంటూరు శ్యామలానగర్‌లో Park Ville Projects వారి లక్ష్మీనిలయం అపార్ట్‌మెంట్ నందు 2 & 3 BHK గేటెడ్ కమ్యూనిటీలో 120 ఫ్లాట్స్ కలవు. ✆ 99633 88996.

గుంటూరు అమరావతిరోడ్, ద్వారకా నగర్ 1వలైనులో 1575 sft తూర్పు ఫేసింగ్ ఫుల్ ఫినిష్ 3BHK ఫ్లాట్ అమ్మబడును. ✆ 96769 72691, 98661 81235

S.Ft. రూ. 2500/- మాత్రమే. ★ శరవేగంగా నిర్మాణం జరుగుతున్న మంగళగిరి, NRI దగ్గర ఆక్షిత ప్యారడైజ్‌నందు 2&3 BHK ఫ్లాట్స్ అమ్మకం. ✆ 82977 01800.

భవ్యమేనర్ అపార్ట్‌మెంట్ 6/15 బ్రాడీపేట నందు 2BHK ఫ్లాట్ (1100 Sft) 3 BHK ఫ్లాట్ (1500 Sft) 100% వాస్తు Ready to occupy. 92487 13999.

శ్యామలానగర్ 3వ లైను శ్రీరామ్ రెసిడెన్సీ(op) బాలకుటీర్ plot నెం 207(N.E) corner plot అమ్మబడును. కార్ పార్కింగ్ సౌకర్యం. Ph: 94411 15506.

గోరంట్ల తూర్పు బజార్, శివాలయం ప్రక్కన 192 గజాలు తూర్పు ఫేసింగ్ సంప్ర: 98663 34809, 91773 77803

అతి కొద్ది ఫ్లాట్స్ మాత్రమే కలవు. సాయిబాబారోడ్, శారదాకాలనీ, మట్టు గుంట సెంటర్, గుంటూరులో ఫుల్ ఫినిష్ 2&3 BHK ఫ్లాట్స్ గృహ ప్రవేశానికి సిద్ధంగా అమ్మకమునకు కలవు. ✆ 77996 58856, 84639 86666.

గుంటూరు - అమరావతి రోడ్‌లో అన్ని ఆధునిక సదుపాయాలతో 400 Flats గల గేటెడ్ కమ్యూనిటి ప్రాజెక్ట్ నందు Ready to occupy 2/3 BHK లగ్జరీ ఫ్లాట్స్ బ్యాంక్‌లోన్‌తో కలవు. ✆ 94913 57465

Ready to Occupy తాడేపల్లి నందు విజయవాడ క్లబ్ దగ్గర 3BHK సూపర్‌డీలక్స్ ఫ్లాట్ 1562 & 1712 E/F పొజిషన్ 100% వాస్తు. ✆ 98492 82897.

SAI HOMES
3/2, Vidyanagar, Opp.Park
5 LUXURY FLATS SALE
OPP.BIG BAZAAR LANE
AVAILABLE ONLY IN GROUND FLOOR
One Flat for Each Floor
2817 Sft 3 BHK Flat
✆ 91773 93969
VIJAYA SAI CONSTRUCTIONS

HOUSE FOR SALE

275 Sq.y 6251 Sft 3 Storied Building E/F, 100% Vasthu in 3rd Lane Rajendra Nagar Guntur-6 (2 Car Parking) Contact: 8142806353

House For Sale In Mangalagiri. 1-1450, Koneti street, mangalagiri. contact Details. ph No: 9618849797.

తెనాలి మండలం సంగం జాగర్లమూడిలో 110 చ॥గ॥లోని G+1 బిల్డింగ్ ఉత్తర ఫేసింగ్ అమ్మకానికి కలదు. ✆ 98661 15966, 93984 08459.

గుంటూరు సిటీలో Chakri అపార్ట్‌మెంట్, చంద్రమౌళినగర్ 6/2 3rd ఫ్లోర్, 3BHK ఫుల్ ఫినిష్‌తో అమ్మకానికి కలదు. Cont: 96188 88686.

బాపట్ల పొన్నూరు రోడ్‌లో అప్పికట్ల గ్రామంలో మెయిన్‌రోడ్ మీదగల ఇల్లు అమ్మకమునకు కలదు. సంప్రదించండి. Ph: 9490130184/ 9704232148

అమరావతి రోడ్ భారత్‌పేట 8వ లైను 3 స్టేర్ బిల్డింగ్ కొత్తది 3450 Sft, లక్ష్మీపురం, పండరీపురం 1వ లైనులో 100 గ॥ స్థలం అమ్మకం. ✆ 77802 37836, 99668 02345.

గుంటూరు అమరావతి రోడ్ నగరాలు బికికాం కాలేజ్ EXTN సరస్వతీ కాలనీ 7వ లైను 33 అ॥ని రోడ్ తూర్పు ఫేస్ డ్యూప్లెక్స్ బిల్డింగ్ ఫుల్ ఫినిష్ అమ్మకానికి కలదు. ✆ 92973 09626, 98481 61087.

తెనాలి చెంచుపేట అమరావతి ఫ్లాట్స్‌లో 110 చ॥గ॥లోని G+1 తూర్పు ఫేస్ బిల్డింగ్ అమ్మబడును. ✆ 94905 73469.

ఇండిపెండెంట్ హౌస్ 139 గ॥ 2 గదులు 1 హాల్ అంకిరెడ్డిపాలెం నందు అమ్మకమునకు కలదు. 100% వాస్తు. వివరాలు 9966489288.

విజయవాడ, కృష్ణలంక, బాలాజీనగర్, 4th లైన్, 206 గ.ల E/F G+2 బిల్డింగ్, 2.3 Cr. అద్దె: 38 వేలు వచ్చు బిల్డింగ్ కార్ పార్కింగ్‌తో అమ్మబడును. ✆ 98855 73519.

గుంటూరు శ్రీనగర్ మెయిన్‌రోడ్ 25 గజాలలోపు 2 అంతస్తులు గల బిల్డింగ్ అమ్మబడును. ఫోన్ : 90105 18885.

ప్రొఫెసర్‌జిల్లా నరసరావుపేట, పల్నాడురోడ్, బాలయ్య నగర్‌లో 96 గజాలు RCC బిల్డింగ్ - 28 లక్షలకే - లోను వస్తుంది. East Face - Cont : 94920 00259

గుంటూరు బ్రాడీపేట 2/9 నందు డోర్‌నెం. 5-10-12 ఇంటిలో సగభాగము అమ్మకమునకు కలదు. వివరములకు సంప్రదించండి. ✆ 94901 87878

LAND FOR SALE

గుంటూరు కూరగాయల మార్కెట్ నుండి 7 KM పొత్తూరు NH5 ఈనాడు ఎదురుగా 7.5 సెంట్లు (360 చ.గ.) నాయుడు పేటలో 3.5 సెంట్లు (169 చ.గ.) భూమి అమ్మకం. ✆ 95504 98827.

నూతనరాజధాని 29 గ్రామలలో పూలింగ్ Lands/ Plots కొనబడును. అమ్మబడును. విజయవాడ/ గుంటూరు/ మంగళగిరిలో Dev. Sites & Dev Lands Avl & Required. ✆ 9849001795

అన్నిరకాల ల్యాండ్స్ & ప్రాపర్టీస్ అవసరాలకు ఒకే కన్సల్టెన్సీ వేదిక. (Lands upto 100's in Acres, Properties upto 100's in Crores) A.P. & Hyd. ✆ 9063399660/1.

ప్రకాశం జిల్లా ఒంగోలు-నంద్యాల రోడ్‌లో ఒంగోలుకు 62 k.m, దొనకొండకు 34 k.m దూరంలో ఉద్యానవన పంటలను సేంద్రీయ సహజ పద్ధతిలో సాగుచేయుటకు అనువుగా తయారు చేసి, గోవులను, కషాయములను కావలసిన మొక్కలను పెంచుతూ 10 బోర్లు కల్గిన ఏక ప్రదేశముగానున్న 50 ఎకరాల భూమి అమ్మకొనకు కలదు. ✆ 9949163768.

మధిర దర్గా కోళ్ళపారం రోడ్డులో గల 3 ఎ॥ 8 కుంటలు & మధిర నగర పంచాయతీ ముదుపల్లిలో రోడ్డుకు 1/2 KM, 2 ఎ॥ వ్యవసాయ భూమి అమ్మకం. ✆ 95502 60607, 97051 10861.

నార్కట్‌పల్లి - అద్దంకి హైవేపైన మిర్యాలగూడకి దగ్గరలో 41/2 ఎ॥ వ్యవసాయభూమి 3బోర్లు & డెయిరీఫామ్ షెడ్, లేబర్ రూంతో భూమి అమ్మబడును. ✆ 9652982354/ 9493106162.

పశ్చిమగోదావరి జిల్లా ఏలూరు సమీపమున కొవ్వలి గ్రామము నందు గోదావరి ఆయకట్టు క్రింద సాగులో నున్న సుక్షేత్రమైన మాగాణి భూమి సుమారు 23 ఎకరములు అమ్మకమునకు కలదు. ఆసక్తి గల వారు 73373 05211 ని సంప్రదించండి.

PLOT FOR SALE

215 Sq.Yds: Corner Plot No. 810/ D-32 (Srilakshmi Enterprises) Layout Near Inner Ring Road, Agatavarapadu, Guntur. ✆ 9848117597

విజయవాడ నిడమానూరు భారతీ ఎయిర్‌టెల్‌కు దగ్గరలో 158 చ॥గ॥లు పూర్తి ఆకర్షణీయమైన రేటుతో నిర్మాణమునకు సిద్ధంగా ఉన్న ఖాళీ స్థలము అమ్మకమునకు కలదు. ✆ 93966 35688.

శంషాబాద్, షాద్‌నగర్, కొత్తూర్, పైనాన్షియల్ డిస్ట్రిక్ట్, జన్వాడ, మహబూబ్‌నగర్ ప్రాంతాలలో Open Lands, Plots అమ్మబడును/ కొనబడును. ✆ 9848589182/ 9392303122

గుంటూరు కాకాని, నంబూరు, కొప్పురావూరు, గోరంట్ల, నల్లపాడు, వెంగళాయపాలెం, తెనాలి, హైవేలో అన్ని వెంచర్లలో ఫ్లాట్స్, పొలాలు, స్పాట్ రిజిస్ట్రేషన్‌తో కొనబడును. A1 రియల్ ఎస్టేట్, Regd 188/05. ✆ 88858 85544

గుంటూరు విజయవాడ హైవేకి దగ్గరలో సాఫ్ట్‌వేర్ జోన్‌కి ఆనుకొని CRDA అప్రూవల్‌తో SRM, VIT 220 ఎకరాల రోడ్‌కి దగ్గరలో గేటెడ్ కమ్యూనిటీ వెంచర్ 70% బ్యాంక్‌లోన్‌తో స్క్వే॥ 96422 90414.

గుంటూరు సిటీ నందు పొన్నూరురోడ్ శ్రీచైతన్య టాగూర్ జూనియర్ కాలేజ్ ఎదురు మెయిన్‌రోడ్ ఫేసింగ్‌తో 1016 చదరపు గజముల కమర్షియల్ స్థలము షాపింగ్ కాంప్లెక్సులకు, మోటార్ షోరూమ్‌లకు, ఇతర కమర్షియల్‌కు అనువైన స్థలము చుట్టూ 8 అడుగుల కాంపౌండ్‌వాల్, డబ్బపుల్లింగ్ చేసిన 2 కల్వర్ట్స్, 2 పెద్ద గేట్లతో నిర్మాణానికి సిద్ధంగా ఉన్న స్థలము అమ్మకమునకు కలదు. ✆ 93941 02664, 95732 68961.

TO BE CONTINUED ON PAGE 13,15

ఆటాడేస్తారు!

ఒకటి కాదు.. రెండు.. మూడు క్రీడల్లో రాణింపు

సత్తా చాటుతున్న చిలకలూరిపేట విద్యార్థులు



క్రీడలు సాధన చేస్తున్న విద్యార్థులు

చిలకలూరిపేట పట్టణం, న్యూస్‌టుడే


పోటీతత్వాన్ని అలవరచుకుని ధైర్యంగా రాణించడానికి క్రీడలు ఎంతగానో దోహదపడతాయి. చదువుతో పాటు క్రీడలకు కూడా సమయాన్ని కేటాయించినప్పుడే విద్యార్థుల్లో ఆలోచన శక్తి పెరిగి పరిపూర్ణమైన విద్యను అభ్యసించగలడు. ఈ విషయాన్ని అవగతం చేసుకున్న చిలకలూరిపేట విద్యార్థులు క్రీడల్లో పతకాల పంట పండిస్తున్నారు. ఒకటి కాదు. రెండు, మూడు క్రీడల్లో సత్తాచాటుతున్నారు. చదువుకు ఎంత సమయం కేటాయిస్తారో.. అంతే సమయాన్ని ఆటలకు కేటాయిస్తూ చక్కగా రాణిస్తున్నారు. కష్టమైన క్రీడలను ఎంచుకొని కఠోర సాధనతో సత్తాచాటుతున్నారు. రెండు, మూడు క్రీడల్లో సైతం రాష్ట్ర, జాతీయ పోటీలకు ఎంపికై బహుమతులు అందుకుంటున్నారు. ఇదే మాదిరి క్రీడలు సాధన చేసి భవిష్యత్తులో మరిన్ని పతకాలు సాధిస్తామని క్రీడాకారులు చెబుతున్నారు. క్రీడా కోటాలో ఉన్నతవిద్యను అభ్యసించి భవిష్యత్తులో ప్రభుత్వ ఉద్యోగాలు సాధిస్తామని పతకాలు సాధించిన పలువురు విద్యార్థులు తమ అభిప్రాయాలను 'న్యూస్‌టుడే'తో పంచుకున్నారు.

కష్టమైనా.. ఇష్టంతో..



ప్రత్యేకమైన క్రీడలను ఎంచుకుని పోటీల్లో తలపడటమంటే **గీతా గాయత్రి**కి ఎంతో ఇష్టం. చిలకలూరిపేట మండలం పసుమర్రుకు చెందిన ఈ బాలిక 8వ తరగతి చదువుతుంది. క్రీడల్లో ప్రతిభ చూపుతూ పలువురి ప్రశంసలు అందుకుంటుంది. సాఫ్ట్ బాల్, చౌక్‌బాల్ ఇష్టపడే విద్యార్థిని వాటిలో జిల్లాస్థాయిలో ప్రతిభ చూపి పతకాలు అందుకుంది. కష్టంగా ఉండే రగ్బీ క్రీడను కూడా ఎంచుకుని జిల్లా స్థాయి పోటీల్లో ప్రతిభచూపి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైంది. లగోరి రాష్ట్రస్థాయి పోటీల్లో కూడా జిల్లాస్థాయిలో ప్రతిభచూపిన గీతాగాయత్రీ మంగళూరులో జరిగే పోటీలకు వెళ్లనుంది. క్రీడ కోటాలో ఉన్నత చదువులు చదువుకుని ప్రభుత్వ ఉద్యోగం సాధించడమే లక్ష్యంగా చెబుతుంది విద్యార్థిని.

నాలుగింట రాణింపు



క్రీడలంటే ఇష్టపడే నితిన్ సాయి గణపవరం నుంచి చిలకలూరిపేట నారాయణ పాఠశాలకు వచ్చి చదువుతున్నాడు. ప్రతిరోజు క్రీడలకు కేటాయించే 45 నిమిషాలతో పాటు అదనంగా కూడా సాధన చేస్తూ మంచి క్రీడాకారుడిగా గుర్తింపు తెచ్చుకున్నాడు. చౌక్‌బాల్, త్రోబాల్, రగ్బీ, లగోరి ఆడిన నితిన్‌సాయి నాలుగు క్రీడల్లో జిల్లాస్థాయిల్లో ప్రతిభ చూపాడు. కర్ణాటకలో జరిగే లగోరి జాతీయస్థాయి పోటీలకు సాధన చేస్తున్నాడు. జాతీయస్థాయిలో ప్రతిభచూపాలని లక్ష్యంగా పెట్టుకున్న విద్యార్థి ఆ దిశగా చౌక్‌బాల్, త్రోబాల్‌లో పీఈటీల వద్ద ప్రత్యేక శిక్షణ కూడా తీసుకుంటున్నాడు **నితిన్‌సాయి.**

జాతీయ స్థాయిలో సత్తా



తొమ్మిదో తరగతి చదువుతున్న **కల్యాణ్‌రామ్** రగ్బీపై ఎక్కువగా దృష్టి పెడుతున్నాడు. రెండుసార్లు రాష్ట్రస్థాయి జట్టులో చోటు దక్కించుకుని పోటీలకు వెళ్లాడు. 8వ తరగతి చదువుతున్నప్పుడు రగ్బీలో తన క్రీడా ప్రతిభను చూపి జట్టు రాష్ట్ర స్థాయిలో రెండో స్థానంలో నిలిచేలా చేశాడు. జొన్నలగడ్డలో జరిగిన సాఫ్ట్‌బాల్ జిల్లాజట్టు ఎంపిక పోటీలో ప్రతిభచూపి అనంతపురంలో జరిగిన రాష్ట్ర జట్టు తరపున ఆడాడు. జాతీయస్థాయి లగోరి పోటీలకు కూడా ఎంపికైన కల్యాణ్‌రామ్ ఆ క్రీడను సాధన చేస్తున్నాడు. పోలీసు అధికారి కావాలని లక్ష్యంగా పెట్టుకున్నాడు.


చదువుతో సమాన ప్రాధాన్యం



తొమ్మిదో తరగతి చదువుతున్న సింధూజకు క్రీడలంటే ఎంతో ఇష్టం. చదువుకునేందుకు ఎక్కువ సమయాన్ని కేటాయించాల్సి ఉన్నప్పటికీ ఖాళీ సమయం దొరికితే చాలు స్నేహితులతో కలిసి ఆటలాడుతుంటుంది. గత సంవత్సరం నరసరావుపేట ఇండోర్ స్టేడియంలో స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన పోటీల్లో బాలికల విభాగంలో షటిల్ టోర్నమెంట్‌లో పాల్గొని జిల్లాస్థాయిలో ఆడింది. జొన్నలగడ్డలో జరిగిన జిల్లాస్థాయి ఎంపిక పోటీల్లో పాల్గొని ప్రతిభను కనబరిచి ఒంగోలులో జరిగిన రాష్ట్ర జట్టు తరపున పోటీల్లో తలపడింది. సీఆర్ కళాశాలలో జరిగిన రాష్ట్రస్థాయి చౌక్‌బాల్ పోటీల్లో కూడా ప్రతిభ చూపింది. వేలూరులో జరిగిన త్రోబాల్ జిల్లాస్థాయిలో ప్రతిభ చూపి రాష్ట్ర జట్టుకు ఎంపికైంది. జాతీయ స్థాయి పోటీల్లో విజయం సాధించడమే లక్ష్యంగా పెట్టుకున్నానంటోంది **సింధూజ.**

రమణీయం.. రంగుల ఉత్సవం

తిరుపతమ్మ అమ్మవారి జాతరకు ఘనంగా ఏర్పాట్లు



తిరుపతమ్మ ఆలయానికి విద్యుద్దీపాలంకరణ

పెనుగంచిప్రోలు, న్యూస్‌టుడే

తిరుపతమ్మ అమ్మవారి రంగుల ఉత్సవానికి రంగం సిద్ధమైంది. రెండేళ్లకోసారి అత్యంత వైభవంగా నిర్వహించే ఉత్సవం గ్రామ దేవతల సంప్రదాయానికి మచ్చుతునకలా నిలుస్తోంది. ఈనెల ఎనిమిదో తేదీ (సోమవారం) నుంచి రంగుల ఉత్సవం ప్రారంభం కానున్న నేపథ్యంలో ప్రత్యేక కథనం.

మొత్తం 11 విగ్రహాలు: తిరుపతమ్మ అమ్మవారి రంగుల ఉత్సవం వచ్చిందంటే పెనుగంచిప్రోలు, జగ్గయ్యపేట పరిసర గ్రామాల ప్రజలకు పెద్ద పండగ. తిరుపతమ్మ, గోపయ్య స్వామి వార్లతో పాటు ఆలయంలో అమ్మవారికి పరివారంగా ఉన్న సహ దేవతలు ఉన్నఊరు అంకమ్మ, వినుకొండ అంకమ్మ, చంద్రమ్మ, మల్లయ్య, పెద్దమ్మ అమ్మవారు, మద్దిరావమ్మ, గుర్రం విగ్రహాలతో పాటు తిరుపతమ్మ, గోపయ్య ఉత్సవ మూర్తులు మొత్తంగా 11 విగ్రహాలు జగ్గయ్యపేట తరలి వెళ్తాయి. జగ్గయ్యపేటలో 20 రోజుల పాటు విగ్రహాలకు రంగుల కార్యక్రమం జరగనుంది. అనంతరం తిరిగి పెనుగంచిప్రోలు తరలి వచ్చే కార్యక్రమం అత్యంత రమణీయంగా సాగనుంది. అమ్మవారి పరివారంలో శక్తి స్వరూపిణి అంకమ్మ తల్లికి భక్తులు మొక్కులు చెల్లిస్తారు.

వెళ్లేటప్పుడు ఎడ్లబళ్లు.. వచ్చేటప్పుడు పల్లకీలు: పెనుగంచిప్రోలులోని రంగుల విడిది మండపం నుంచి విగ్రహాలను లాటరీలో ఎంపిక చేసిన రైతుల ఎడ్లబళ్లపై జగ్గయ్యపేట తీసుకెళ్తారు. బళ్లను విద్యుద్దీపాలతో అత్యంత శోభాయమానంగా అలంకరిస్తారు. ఒక్కో బండికి రైతులు సొంతంగా రూ.లక్ష వరకు వెచ్చిస్తున్నారు. రాత్రి 10 గంటలకు విగ్రహాలను బళ్లపై ఉంచి భక్తజన సమూహం నడుమ వేడుకగా ముందుకు కదులుతాయి. మక్కపేట, చిల్లకల్లు గ్రామాల మీదుగా తెల్లవారేసరికి జగ్గయ్యపేటలోని రంగుబజార్‌కు చేరుకుంటాయి. తిరుగు ప్రయాణంలో విగ్రహాలను అందంగా తయారు చేసిన పల్లకీల్లో పెనుగంచిప్రోలు తీసుకొస్తారు. 8 పల్లకీలపై 11 విగ్రహాలను ఉంచి పెనుగంచిప్రోలు తీసుకొస్తారు. పెనుగంచిప్రోలుకు చెందిన ఐదు, అనిగండ్లపాడు, సుబ్బాయిగూడెం, ముండ్లపాడు గ్రామాలకు చెందిన మూడు పల్లకీల్లో విగ్రహాలను ఉంచుతారు. పల్లకీలను రజకులు భుజాలపై మోసుకుంటూ చిల్లకల్లు, భీమవరం, లింగగూడెం మీదుగా పెనుగంచిప్రోలులోని రంగుల విడిది మండపంలో దించుతారు. అక్కడ విగ్రహాలకు ప్రత్యేక పూజలు చేసిన అనంతరం దేవస్థానానికి చెందిన రథంపై ఉంచి ఊరేగింపుగా ఆలయానికి తీసుకొస్తారు.



పల్లకీలో ఉత్సవ విగ్రహాల ఊరేగింపు

ఉత్సవంలో ముఖ్యమైన ఘట్టాలు

❖ **8న:** పెనుగంచిప్రోలులోని అమ్మవారి ఆలయం నుంచి విగ్రహాలు బయలుదేరుతాయి. ❖ **30న:** జగ్గయ్యపేట నుంచి తిరుగు ప్రయాణం ❖ **31న:** పెనుగంచిప్రోలు చేరనున్న విగ్రహాలు ❖ **ఫిబ్రవరి 1న:** తిరుపతమ్మ, గోపయ్య స్వాముల కల్యాణం

పక్కాగా ఏర్పాట్లు చేస్తున్నాం



అమ్మవారి రంగుల ఉత్సవం 31వ తేదీ వరకు జరుగుతుంది. వచ్చే నెల ఒకటో తేదీన నిర్వహించనున్న అమ్మవారి కల్యాణోత్సవంతో పెద్ద తిరునాళ్లు మొదలవుతాయి. ఉత్సవాల్లో ఇబ్బందులు తలెత్తకుండా పక్కాగా ఏర్పాట్లు చేస్తున్నాం. రూ. 40 లక్షల అంచనాలతో పనులు చేపట్టాం. భక్తులకు అన్ని వసతులు కల్పిస్తాం. **- రఘునాథ్, ఆలయ ప్రధాన అధికారి**

భక్తుల సహకారంతోనే విజయవంతం



అత్యంత వైభవంగా జరిగే ఉత్సవాన్ని విజయవంతం చేయడంలో భక్తులే కీలకం. సుమారు నెల రోజుల పాటు సాగే జాతరలో దేవస్థానం యంత్రాంగంతో పాటు, అన్ని శాఖల అధికారులు భాగస్వాములుగా ఉంటారు. గతంలో కంటే మరింత వైభవంగా ఉత్సవాన్ని నిర్వర్తించేందుకు దేవస్థానం తరపున అన్ని చర్యలు తీసుకుంటున్నాం. **- కర్ల వెంకటనారాయణ, ఆలయ ఛైర్మన్**



భారత విదేశాంగ శాఖ నూతన కార్యదర్శిగా విజయ్ కేశవ్ గోఖలే నియమితులయ్యారు. 2018 జనవరి 28 న పదవీ విరమణ పొందనున్న ఎస్. జై శంకర్ స్థానంలో ఈయన బాధ్యతలు చేపడతారు. 2017 లో భారత్-చైనా నడుమ డోక్లామ్‌లో 73 రోజులపాటు చోటు చేసుకున్న సైనిక ప్రతిష్ఠంభనను చర్చల ద్వారా పరిష్కరించడంలో కీలకపాత్ర పోషించిన విజయ్ ఈ పదవిలో రెండేళ్ల పాటు ఉంటారు.

ప్రతిభ

పౌరసత్వం పొందిన తొలి రోబో..?

కరెంట్ అఫైర్స్

1. 2018 జనవరి 1 న ఏ రెండు దేశాలు ఆయా దేశాల్లోని అణుకేంద్రాలు, వాటికి సంబంధించిన సమాచారాన్ని పరస్పరం మార్పిడి చేసుకున్నాయి? (ఈ రెండు దేశాల్లోని అణుకేంద్రాలపై పరస్పర దాడుల నిషేధ ఒప్పందం 1988 డిసెంబరు 31 న జరగ్గా, 1991 జనవరి 27 నుంచి అమల్లోకి వచ్చింది. దీని ప్రకారం ప్రతి ఏడాదీ జనవరి 1 న అణుకేంద్రాలు, సంబంధిత అంశాల సమాచారాన్ని మార్చుకుంటారు.)
ఎ) ఉత్తర కొరియా - దక్షిణ కొరియా
బి) ఇజ్రాయెల్ - పాలస్తీనా
సి) ఇరాన్ - ఇరాక్ డి) భారత్ - పాకిస్థాన్

2. దేశ ప్రజలకు ఇచ్చిన నూతన సంవత్సర సందేశంలో 'అణ్వాయుధాలు ప్రయోగించే మీట ఎల్లప్పుడూ నా టేబుల్ పైనే ఉంటుంది' అని వివాదాస్పద వ్యాఖ్యలు చేసిన వ్యక్తి ఎవరు?
ఎ) అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్
బి) ఉత్తర కొరియా అధ్యక్షుడు కిమ్ జోంగ్ ఉన్
సి) ఇరాన్ అధ్యక్షుడు హసన్ రౌహానీ
డి) దక్షిణ కొరియా అధ్యక్షుడు మూన్‌జేఇన్

3. భారత్, మొజాంబిక్‌లలో లభ్యమయ్యే బొగ్గు నుంచి మిథనాల్ తయారీకి ఉన్న అవకాశాలపై అధ్యయనానికి కేంద్ర ఉక్కుశాఖ ఎవరి నేతృత్వంలో టాస్క్‌ఫోర్స్‌ను ఏర్పాటు చేసింది? (ఇది 60 రోజుల్లోపు నివేదిక అందించాల్సి ఉంటుంది).
ఎ) నీతి ఆయోగ్ సభ్యుడు వి.కె. సారస్వత్
బి) విశాఖ ఉక్కు సీఎండీ పి. మధుసూదన్
సి) పారిశ్రామికవేత్త సజ్జన్ జిందాల్
డి) రిలయన్స్ అధినేత ముఖేశ్ అంబానీ

4. ప్రకృతి సేద్యంపై ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ సలహాదారుగా ఇటీవల ఎవరు నియమితులయ్యారు? (2017 డిసెంబరు 31 నుంచి తొమ్మిది రోజులపాటు గుంటూరు ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం సమీపంలో ప్రకృతి వ్యవసాయంపై శిక్షణ శిబిరాన్ని నిర్వహించారు.)
ఎ) రాజేంద్రసింగ్ బి) సుభాష్ పాలేకర్
సి) బిందేశ్వర్ పాఠక్ డి) ఎం.ఎస్. స్వామినాథన్

5. 29 వ విజయవాడ పుస్తక మహోత్సవాన్ని 2018 జనవరి 1 న విజయవాడ స్వరాజ్య మైదానంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఎవరితో కలిసి ప్రారంభించారు? (మాతృభాషను కాపాడుకునేందుకు 2018 ని 'తెలుగు భాష పరిరక్షణ' సంవత్సరంగా ఈ సందర్భంగా చంద్రబాబు ప్రకటించారు.)
ఎ) నరేంద్ర మోదీ బి) ఎం. వెంకయ్యనాయుడు
సి) రామ్‌నాథ్ కోవింద్ డి) సుష్మా స్వరాజ్

6. ప్రతిష్ఠాత్మక దేశవాళీ క్రికెట్ ఛాంపియన్‌షిప్ రంజీ ట్రోఫీని 2018 జనవరి 1 న ఏ జట్టు నెగ్గింది? (ఇండోర్‌లో జరిగిన ఫైనల్లో 9 వికెట్ల తేడాతో ఏడుసార్లు రంజీ ఛాంపియన్ దిల్లీపై ఘనవిజయం సాధించింది. ఈ జట్టు ఈ ట్రోఫీ గెలవడం ఇదే తొలిసారి కావడం విశేషం. ఈ జట్టు కెప్టెన్‌గా ఫైజ్ ఫజల్ వ్యవహరించాడు.)
ఎ) బరోడా బి) బెంగాల్ సి) ఝార్ఖండ్ డి) విదర్భ



జైరాం ఠాకూర్ హిమాచల్‌ప్రదేశ్ 14 వ ముఖ్యమంత్రిగా 2017 డిసెంబరు 27 న ప్రమాణ స్వీకారం చేశారు. సిమ్లాలోని ప్రసిద్ధ రిడ్జ్ మైదానంలో ఈ కార్యక్రమం జరిగింది. గవర్నర్ ఆచార్య దేవవ్రత్ తొలుత ముఖ్యమంత్రితో, ఆ తర్వాత 11 మంది మంత్రులతో ప్రమాణం చేయించారు. ప్రధాని నరేంద్ర మోదీ ఈ కార్యక్రమానికి హాజరయ్యారు.

7. 78 వ అఖిల భారత పారిశ్రామిక ప్రదర్శనను (నుమాయిష్ - 2018) 2018 జనవరి 1 న హైదరాబాద్ నాంపల్లి ఎగ్జిబిషన్ గ్రౌండ్స్‌లో ఎవరు ప్రారంభించారు?
ఎ) తెలంగాణ ఉపముఖ్యమంత్రి మహమూద్ అలీ
బి) తెలంగాణ ఆర్థికమంత్రి, ఎగ్జిబిషన్ సొసైటీ అధ్యక్షుడు ఈటల రాజేందర్
సి) తెలంగాణ ఉపముఖ్యమంత్రి కడియం శ్రీహరి
డి) పై ముగ్గురూ

8. ఏ రాష్ట్రంలోని ఉత్తర కాశీ జిల్లాలోని మట్లి అనే గ్రామంలో ఐటీబీపీ అధికారులు, వారి కుటుంబ సభ్యులతో కలిసి హోంమంత్రి రాజ్‌నాథ్ సింగ్ 2017 డిసెంబరు 31 న నూతన సంవత్సర వేడుకల్లో పాల్గొన్నారు? (చైనాకు సరిహద్దున ఉన్న నెలాంగ్ లోయలో 11,700 అడుగుల ఎత్తున ఉన్న ఈ ప్రాంతంలో ఉష్ణోగ్రతలు మైనస్ 15 డిగ్రీల సెల్సియస్‌కు పడిపోతుంటాయి. ఇక్కడ పర్యటించిన తొలి హోంమంత్రిగా రాజ్‌నాథ్ వార్తల్లో నిలిచారు)



ఎ) జమ్మూ కశ్మీర్ బి) హిమాచల్ ప్రదేశ్
సి) సిక్కిం డి) ఉత్తరాఖండ్

9. ఆంధ్రప్రదేశ్ నూతన డీజీపీగా ఎం. మాలకొండయ్య మంగళగిరిలోని ఏపీ పోలీసు ప్రధాన కార్యాలయంలో ఏ రోజున బాధ్యతలు తీసుకున్నారు? (ఎన్. సాంబశివ రావు స్థానంలో ఈయన బాధ్యతలు స్వీకరించారు.)
ఎ) 2017 డిసెంబరు 30 బి) 2017 డిసెంబరు 31
సి) 2018 జనవరి 1 డి) 2018 జనవరి 2

10. ఆకర్షణీయ నగరాల కార్యక్రమం కింద 60 నగరాలకు విడుదల చేసిన రూ. 9,860 కోట్లలో ఎంత శాతం మేర మాత్రమే ఖర్చయినట్లు కేంద్ర పట్టణాభివృద్ధి శాఖ వెల్లడించింది?
ఎ) 7% బి) 17% సి) 27% డి) 37%

11. ఇటీవల ఏ ఐఐటీలో నిర్వహించిన టెక్‌ఫెస్ట్ 2017 లో ప్రపంచంలోనే మొదటి పౌరసత్వం పొందిన రోబో 'సోఫియా' ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది? (సోఫియా తొలిసారిగా మన దేశానికి వచ్చింది. అత్యాధునిక పరిజ్ఞానం, కృత్రిమ మేధస్సును ఉపయోగించి హాంకాంగ్‌లోని హన్సన్ రోబోటిక్స్ లిమిటెడ్ సంస్థ తయారు చేసిన సోఫియాకు సౌదీ అరేబియా పౌరసత్వం ప్రసాదించింది).
ఎ) ఐఐటీ మద్రాస్ బి) ఐఐటీ ఖరగ్‌పూర్
సి) ఐఐటీ బాంబే డి) ఐఐటీ కాన్పూర్

12. తెలంగాణలో 2016 లో పోలిస్తే 2017 లో నేరాలు ఎంత శాతం పెరిగినట్లు డీజీపీ ఎం. మహేందర్ రెడ్డి వెల్లడించారు?
ఎ) 10.93% బి) 12.93%
సి) 14.93% డి) 16.93%

13. అధికార పత్రాలను సభలో ప్రవేశపెట్టేటప్పుడు 'అర్థిస్తున్నా' (ఐ బెగ్) అనే పదాన్ని వాడొద్దంటూ ఇటీవల ఎవరు కేంద్ర మంత్రులకు సూచించారు?
ఎ) రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్
బి) లోక్‌సభ స్పీకర్ సుమిత్రా మహాజన్
సి) రాజ్యసభ ఛైర్మన్ ఎం. వెంకయ్య నాయుడు
డి) ప్రధానమంత్రి నరేంద్ర మోదీ

మీ అభిప్రాయాలు పంపాల్సిన మెయిల్ ఐడీ
pratibhadesk@eenadu.net

14. దివ్యాంగులను సాధారణ వ్యక్తులు వివాహం చేసుకుంటే ప్రస్తుతం ఇస్తున్న రూ. 50 వేల ప్రోత్సాహాన్ని తెలంగాణ ప్రభుత్వం ఎంతకు పెంచింది?
ఎ) రూ. 75 వేలు బి) రూ. లక్ష
సి) రూ. 1.5 లక్షలు డి) రూ. 2 లక్షలు

15. తెలంగాణ ఎస్సీ, ఎస్టీ కమిషన్‌ను రాష్ట్ర ప్రభుత్వం 2018 జనవరి 2 న ఏర్పాటు చేసింది. దీనికి ఛైర్మన్‌గా ఎవరు నియమితులయ్యారు? (ఛైర్మన్‌తో పాటు అయిదుగురు సభ్యులుగా నియమితులయ్యారు)
ఎ) బోయిళ్ల విద్యాసాగర్ బి) చిలకమర్రి నర్సింహ
సి) ఎర్రోళ్ల శ్రీనివాస్ డి) సుంకపాక దేవయ్య

16. ఉస్మానియా యూనివర్సిటీలో నిర్వహించ తలపెట్టిన 105 వ ఇండియన్ సైన్స్ కాంగ్రెస్ సమావేశాలను అనివార్య కారణాల వల్ల రద్దు చేసిన ఇండియన్ సైన్స్ కాంగ్రెస్ అసోసియేషన్ (ఇస్కా) తిరిగి వాటిని 2018 మార్చిలో ఏ నగరంలో నిర్వహించాలని నిర్ణయించింది?
ఎ) ఇంఫాల్ బి) ఇటానగర్
సి) కోహిమా డి) గువహటి

17. ప్రస్తుతం అమెరికాలో కొనసాగుతున్న గూగుల్ ఎక్స్ తొలిసారిగా అమెరికా వెలుపల భారత్‌లోని ఏ నగరంలో తమ కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని నిర్ణయించింది? (విప్లవాత్మక పరిజ్ఞానాలను అందుబాటులోకి తేవాలనే ప్రధాన లక్ష్యంతో ఈ సంస్థ పరిశోధనలు చేస్తుంటుంది. ఇప్పటికే ఈ సంస్థ ప్రాజెక్ట్ లూన్, ప్రాజెక్ట్ మకాని, ప్రాజెక్ట్ వింగ్, ప్రాజెక్ట్ ఫాగ్‌హార్న్ పేరిట పలు పరిశోధనలు చేపట్టింది.)
ఎ) ముంబయి బి) బెంగళూరు
సి) విశాఖపట్నం డి) హైదరాబాద్

18. 2016 తో పోలిస్తే 2017 లో ఆంధ్రప్రదేశ్‌లో నేరాలు ఎంత శాతం పెరిగినట్లు 2017 వార్షిక నేరగణాంక నివేదిక వెల్లడించింది?
ఎ) 12.73% బి) 16.73%
సి) 20.73% డి) 24.73%

19. 2017 డిసెంబరు 25 న దేశంలోనే తొలి ఏసీ సబర్బన్ రైలును ఏ నగరంలోని బొరివలి - చర్చిగేట్ స్టేషన్ల మధ్య ప్రారంభించారు?
ఎ) దిల్లీ బి) బెంగళూరు
సి) చెన్నై డి) ముంబయి

20. 15 ఏళ్ల తర్వాత రాజ్యసభలో ఏ రోజున ప్రశ్నోత్తరాల సమయంలో ప్రశ్నోత్తరాల జాబితాలోని అన్ని ప్రశ్నలు అడిగే అవకాశం దక్కింది? (చివరిసారి 2002 లో జరిగిన 197 వ సమావేశంలో ప్రశ్నోత్తరాల జాబితాలోని అన్ని ప్రశ్నలను సభలో ప్రస్తావించే అవకాశం దక్కింది. అప్పట్లో ప్రశ్నలు వేసిన 20 మందిలో 10 మంది హాజరుకాకపోవడంతో అది సాధ్యమైంది. కానీ తాజాగా సభలో కొందరు సభ్యులు హాజరు కాకపోయినా వారి స్థానంలో మరికొందరికి అవకాశం కల్పించి మొత్తం 18 మందితో మాట్లాడించారు.)
ఎ) 2018 జనవరి 1 బి) 2018 జనవరి 2
సి) 2018 జనవరి 3 డి) 2018 జనవరి 4

జవాబులు

1–డి	6–డి	11–సి	16–ఎ
2–బి	7–డి	12–బి	17–సి
3–ఎ	8–డి	13–సి	18–డి
4–బి	9–బి	14–బి	19–డి
5–బి	10–ఎ	15–సి	20–బి



రచయిత
సీహెచ్. కృష్ణప్రసాద్
విషయ నిపుణులు

వ్యవసాయానికి నిరంతర ఉచిత విద్యుత్

- తెలంగాణ రాష్ట్రంలోని మొత్తం 23 లక్షల వ్యవసాయ పంపు సెట్లకు 24 గంటలపాటు నిరంతరాయంగా నాణ్యమైన ఉచిత విద్యుత్ అందించే కార్యక్రమాన్ని 2017 డిసెంబరు 31 అర్ధరాత్రి 12 : 01 గంటలకు ప్రారంభించారు.
- 2014 జూన్ 2 న తెలంగాణ అవతరించే నాటికి రాష్ట్రంలో విద్యుత్ ఉత్పత్తి సామర్థ్యం 6,573 మెగావాట్లు. 2018 జనవరి 1 నాటికి అందుబాటులోకి వచ్చిన విద్యుత్ 14,913 యూనిట్లు.
- వ్యవసాయానికి 24 గంటల సరఫరా చేయడంతోపాటు రాష్ట్రంలోని అన్ని రంగాలకు నిరంతరాయంగా నాణ్యమైన విద్యుత్ సరఫరా చేయడానికి గడిచిన మూడున్నరేళ్ల కాలంలో విద్యుత్ సంస్థలు రూ. 12,316 కోట్ల వ్యయంతో పంపిణీ, సరఫరా వ్యవస్థలను పటిష్ఠం చేశాయి. 514 కొత్త సబ్‌స్టేషన్లు, 1724 కొత్త పవర్ ట్రాన్స్‌ఫార్మర్లు, 19,514 కిలోమీటర్ల కొత్త లైన్లు నిర్మించాయి.
- ఆర్థిక ప్రగతికి సూచికగా పేర్కొనే తలసరి విద్యుత్ వినియోగంలో తెలంగాణ రాష్ట్రం దేశ సగటును మించింది. తెలంగాణ ఏర్పడే నాటికి తలసరి విద్యుత్ వినియోగం 1200 యూనిట్లు. నేడు 1505 కు పెరిగింది.
- తెలంగాణ విద్యుత్, షెడ్యూల్డ్ కులాల అభివృద్ధిశాఖ మంత్రి జి. జగదీష్ రెడ్డి. తెలంగాణ ట్రాన్స్‌కో, జెన్‌కో సీఎండీ దేవులపల్లి ప్రభాకరరావు.

అయిదో విడత 'జన్మభూమి - మా ఊరు'

- 5 వ విడత 'జన్మభూమి - మా ఊరు' కార్యక్రమాన్ని ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ప్రకాశం జిల్లా దర్శిలో 2018 జనవరి 2 న ప్రారంభించారు. జనవరి 11 వరకూ ఈ కార్యక్రమం కొనసాగనుంది.
- జన్మభూమి కార్యక్రమాన్ని గతంలో కంటే భిన్నంగా రోజుకో అంశం చొప్పున 9 రోజుల పాటు నిర్వహిస్తున్నట్లు ముఖ్యమంత్రి ప్రకటించారు.
- మొదటి రోజు సంక్షేమం - సంతృప్తి, రెండో రోజు ఆరోగ్యం - ఆనందం, మూడో రోజు స్వచ్ఛాంధ్రప్రదేశ్, నాలుగో రోజు విద్య - వికాసం, అయిదో రోజు మౌలిక సదుపాయాలు, ఆరో రోజు సహజ వనరులు - అభివృద్ధి, ఏడో రోజు వ్యవసాయ, అనుబంధ రంగాల అభివృద్ధి, ఎనిమిదో రోజు సుపరిపాలన - టెక్నాలజీ వినియోగం, తొమ్మిదో రోజు విజన్ స్వర్ణాంధ్రప్రదేశ్ - పేదరికంపై గెలుపు అనే అంశాల పేరిట 'జన్మభూమి - మా ఊరు'ను నిర్వహించాలని ప్రభుత్వం నిర్ణయించింది. కార్యక్రమం చివరి రోజు జనవరి 11 న 'ఆనంద లహరి'ని నిర్వహించాలని నిర్ణయించింది.
- ఈ ఏడాది ఉగాది నుంచి పెళ్లికానుక పథకాన్ని ప్రారంభిస్తున్నట్లు సీఎం చంద్రబాబు ఈ సందర్భంగా ప్రకటించారు. ఎస్సీలకు రూ. 50 వేలు, ఎస్టీలకు రూ. 40 వేలు, బీసీలకు రూ. 30 వేలు చొప్పున పెళ్లి సమయంలో వారి ఖాతాల్లో జమ చేస్తామని ముఖ్యమంత్రి తన ప్రసంగంలో పేర్కొన్నారు. 2018 లో రాష్ట్రంలో లక్ష పెళ్లిళ్లకు సాయం చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు వెల్లడించారు.
- పాఠశాల విద్యార్థులకు ఇబ్బందులు లేకుండా రూ. 1617 కోట్లతో ఉపకార వేతనాలు అందిస్తున్నామని, కొత్తగా 1.50 లక్షల మందికి రేషన్ కార్డులు అందిస్తున్నామని, 19 లక్షల ఇళ్ల నిర్మాణం జరుగుతోందని సీఎం తన ప్రసంగంలో వెల్లడించారు.
- రాష్ట్రవ్యాప్తంగా 5 వేల వర్చువల్ తరగతులు ఏర్పాటు చేస్తామని ఈ సందర్భంగా చంద్రబాబు తెలిపారు.

Ajay Viswanaduni

Q: Sir, we are chatting in English as per our knowledge. But while talking to others (Directly) in English, the flow is missing. So how to resolve this one?

A: What is important is practice. The more you speak in English wrongly or rightly, without any fear of making mistakes, your English will improve. Don't be afraid of making mistakes; through mistakes we learn. Avoid fear. Whenever you have an opportunity, speak only in English. Language is mostly a matter of practice. Secondly, listen to English news telecasts every day. Read the newspaper every day. This will help you a lot.

Sanyasirao

Q: Sir, I want to know about tenses. How can we find out whether it is a present, past or future?

A: Am, is, are, verbs like go (with I, we, you and they) and goes (with he, she and it), do, does, have, has, verbs beginning with have / has are all present tense forms.

Was / were, verbs like went, sang, liked, did, had, verbs beginning with had are all past tense forms.

All verbs beginning with shall / will are future tense forms.

ప్రతిభ

స్పోకెన్ ఇంగ్లిష్ పాత సంచికల కోసం చూడండి.. www.eenadupratibha.net

SPOKEN ENGLISH
ఆంగ్లభాషణ 973

'Leaps and bounds' means...?



P.V. Madhu

Q: Dear Educator, please clarify the following doubts of English grammar.

i) Does communication mean good speaking skills ONLY? or ALSO includes good skills of reading, writing, expressing, listening, smiling, friendly & encouraging nodding?

A: Communication skills mean, not only good speaking skills, but also communicating your ideas in writing too, and sometimes by signs and gestures. It also includes listening skills.

Q: i) Leaps and bounds ii) Far and wide - వీటికి అర్థం ఏమిటి?

A: i) Make progress very quickly

ii) Over a large area. Eg: His name spread far and wide.

K. Eswaraiah, Guntakal

Q: Sir, please translate the following sentences into Telugu.

1. What is the aim of the land for run.
2. Then what should be the choice for India.
3. I am going fight to the last.
4. I will stick that last.
5. Get tuffs get going.
6. Hard to be parted form.
7. The law is what matters.
8. Father figure. 9. Hands in gloves
10. Get yourself tested
11. He can't see wood for the trees.
12. He took me off to the school.

A: 1) దీని సందర్భం తెలిస్తే తప్ప అర్థం తెలియదు.

2) అప్పుడు భారత్ దేన్ని ఎంచుకోవాలి?

3) చివరిదాకా పోరాడతాను.

4) దాన్ని నేను చివర అంటిస్తాను.

5) ఇది 'Get tough, get going' = 'నిక్కచ్చిగా ఉండి పని కానివ్వు', కానీ సందర్భం తెలిస్తే తప్ప దీని అర్థం సరిగా చెప్పలేం.

6) విడిపోవడం కష్టంగా ఉంటుంది.

7) చట్టం ముఖ్యం. 8) తండ్రిలాంటి వాడు

9) ఒకరితో ఒకరు చేతులు కలపడం, మంచి/ చెడు చేసేందుకు

10) పరీక్ష చేయించుకో

11) చిన్నచిన్న విషయాలను మాత్రమే అర్థం చేసుకుని, పెద్ద విషయాలు పట్టించుకోకపోవడం

12) నన్నతడు బడికి తీసుకెళ్లాడు.

Q: Sir, please translate the following into English.

1. ఈ సిమెంటులో జీవం ఉంది.
2. ఆడపిల్ల చదువు అవనికి వెలుగు.
3. ప్రకృతి వ్యవసాయం (సుభాష్ పాలేకర్ అనే శాస్త్రవేత్త దీని గురించి ప్రచారం చేస్తుంటారు)
4. ఒక్కడే, మంజునాథుడొక్కడే.
5. కల్లంలో కన్నీటి వాన. 6. వాస్తవంలోకి వెలుగు కల.
7. కత్తులు దూసిన పుంజులు 8. రాజకీయ క్రినీడలు.
9. నాన్నకు ప్రేమతో 10. చెమటలు పట్టించాడు.
11. నేను వాళ్లతో అగ్రిమెంట్ రాయించుకున్నాను.
12. నౌకను నావికా దళాధికారి జల ప్రవేశం చేయించారు.

A: 1) This cement has life in it.

2) A woman's education lights up the world.

3) Agriculture without the use of fertilizers / Organic agriculture.

4) There is only one god, that is Manjunath.

5) Rain of tears in the agricultural field.

6) I don't understand the meaning of it. Perhaps the translation is, 'The dream of light in reality'.

7) No correct translation for it.

8) Political shadows

9) To dad with love

10) He made me sweat with fear

11) I had them write the agreement.

12) The navy chief launched the ship.

VOCABULARY



1. Passionate = Showing or caused by strong feelings (భావోద్వేగంతో ఉన్న).

Eg: The speaker made a passionate request to the listeners not to yield to corruption.

★ Passionate X Apathetic / indifferent (శ్రద్ధ లేని/ అనాసక్తిగా ఉన్న).

Eg: Some leaders are apathetic/indifferent to people's welfare.

2. Sumptuous = Expensive and of high quality (చాలా ఖరీదైన/ ఉత్తమ శ్రేణికి చెందిన)

Eg: They served us a sumptuous meal.

★ Sumptuous X Economical (పొదుపైన).

Eg: In spite of their wealth, they are very economical.

3. Scandal = An immoral action causing public anger (ప్రజలకు కోపం కలిగించే అవినీతికరమైన పని).

Eg: Most of our ministers are involved in scandals.

★ Scandal X honour (గౌరవం)

4. Degraded = Show disrespect to someone (ఎవరినైనా కించపరిచే).

Eg: Because of his corrupt practices he has been degraded from his respectable position.

★ Degraded X Elevate / promote (ఎత్తయిన స్థానంలో ఉంచు/ ఉన్నతీకరించు).

Eg: Because of his honesty he has been elevated to a higher position.

5. Antidote = A medicine which acts against poison (విషానికి విరుగుడు).

Eg: This will act as an antidote to the poison she has taken.

★ Antidote X venom / poison. (విషం)

Eg: He has taken poison to commit suicide.

G. Nageswara Rao

Q: Most of the times while listening English news/ conversation on radio, I have observed, 'I would say' or 'I would recommend' what is the meaning of 'I would' in the context?

A: 1) Here, 'would' means wish. I would say = I wish to say.

Q: a) Minister said last year he would construct a club in the town, but not yet constructed.

b) Minister said last year he will construct a club in the town, but not yet constructed.

- Which sentence is correct?


A: Yes, if the work is not completed till now, we can use will, but would is always better. 'I will say' refers to the future = I am going to say in future.

Syed Azeez

Q: Sir, please explain correct usage of this words: Could, would, has, had, been, might, should, have.

A: 'Could' expresses ability to do something in the past. Eg: I could understand what he said yesterday = I was able to understand what he said yesterday. However, 'could' means to be able to do something in the past, but did not do it.

'Would' is often used as the past tense of will. Eg: He says he will do it (Present tense). He said he would do it (in the past). Would has other meanings too. 'Would' sometimes means 'wish'. Eg: I would (wish) rather go than stay here. 'Would' also means preference. It has other meanings too.



'Has' means to own / possess something, and 'has' is always used with he, she and it, whereas 'have' is used with I, we, you, and they. Eg: a) He/ she has a lot of property. Eg: b) The car (it) has four wheels. 'Had' is the past form of have/ has. They had a lot of property (in the past). He had a car (in the past).

'Been' is not used independently. It is used as, have been, has been, and had been. I/ we/ you/ they have been, and he/ she/ it has been means that I/ we/ you/ they have been, and he/she/it has been at some place or in some position starting from sometime in the past and are there till now or even now.

'Should' = must. He should do it = He must do it (duty / compulsion / necessity).

Srinu Saibaba

Q: Sir, please let me know the meaning of the following words.

i) Somebody else ii) Someone else

iii) In some way or the other

iv) In spite of (eg: In spite of initiate stringent action on corruption somebody else are catching somewhere else).

A: i) Somebody else = ii) someone else = some other person. Eg: He did not do it, but somebody else/ someone else did it.

iii) In some way or the other = in any way.

iv) In spite of = despite. (though / but).

Eg: In spite of his wealth, he does not spend much = He is rich, but he does not spend much.

★ Though very strict action is taken, some people continue to be corrupt.

Kantipudi Kameswara Rao

Q: Respected sir, please let me know whether the following sentence is correct or not.

He saw a young lady of no more than 17.

A: The sentence is correct, though he saw a young lady of not more than 17 is better. However, till the age of 18, girls are called girls and not ladies.



Writer

- M. Suresan

మీ ప్రశ్నలు పంపాల్సిన చిరునామా...

స్పోకెన్ ఇంగ్లిష్, ప్రతిభ విభాగం,
ఈనాడు కార్యాలయం, రామోజీ ఫిల్మ్ సిటీ,
అనాజ్‌పూర్, రంగారెడ్డి జిల్లా.

Email your questions to: pratibhadesk@eenadu.net


తాడుట్ల కోటలో గుప్త నిధుల తవ్వకాలు

✦ ఎనిమిది మందిని అదుపులోకి తీసుకున్న పోలీసులు ✦ ఒకరు పరారీ.. 10 మందిపై కేసు నమోదు

మాచవరం, న్యూస్‌టుడే : రాజులు పాలించిన కోటలో రత్నాలు, వజ్రాభరణాలు ఉంటాయని కొందరు అక్రమార్కులు తవ్వకాలు చేపడుతుండగా.. స్థానిక పోలీసులు ఆదివారం అదుపులోకి తీసుకున్నారు. తమదైన శైలిలో విచారించటంతో అసలు విషయాలు వెలుగు చూశాయి. దీనికి సంబంధించిన వివరాలను సత్తెనపల్లి డీఎస్పీ కాలేషావలి విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి వెల్లడించారు. కర్నూలుకు చెందిన సిద్ధాంతికి, బెంగళూరులో స్థిరాస్తి వ్యాపారం నిర్వహించి నష్టాలు పాలైన సంజీవరెడ్డిగారి మారుతీ పరిచమయ్యాడు. అలాగే కారంపూడిలో బత్తాకాయల వ్యాపారం చేసే కొండా సత్యనారాయణ, సోమశేఖర్ (పెద హత్తూర్, కర్నూలు), మల్లెల ఏసోబు (కొండమోడు, రాజుపాలెం మండలం), బందరు వీర బ్రహ్మయ్య (నాగిరెడ్డిపాలెం, బెల్లంకొండ మండలం), కందూరు శ్రీనివాసరెడ్డి(నాగిరెడ్డిపాలెం, బెల్లంకొండ), కారుమూరు కిషోర్ (పిడుగురాళ్ల), రెంటాల లక్ష్మయ్య (పిడుగురాళ్ల), నారాయణ (ధర్మవరం, దుర్గి) ఒకరి కొకరు పరిచయాలతో (గొలుసు మాదిరి) ఒకటయ్యారు. మాచవరం మండలం వేమవరం-గోవిందాపురం నడుమ కృష్ణా నది ఒడ్డున, అటవీప్రాంతంలో తాడుట్ల కోట ఉందని, అక్కడ నెలకొల్పిన ఆంజేయ స్వామి విగ్రహం కింద సొరంగ మార్గంలో గుప్త నిధులు ఉన్నాయని వీరందర్నీ సిద్ధాంతి నమ్మించాడు. సొరంగంలో అమ్మవారి విగ్రహం కనిపించాక, తనకు ఫోన్ చేస్తే వచ్చి పూజలు చేసి, దాని వెనుక ఉన్న గుప్త నిధులను స్వాధీనం చేసుకుందామని నమ్మబలికాడు. దాంతో వీరంతా నాలుగురోజులు క్రితం వంట సామగ్రి, తవ్వకాలకు బండరాళ్లు అడ్డువస్తే పేల్చేందుకు పేలుడు పదార్థాలు, మద్యం వెంట తీసుకువచ్చారు. కోటలోని ఆంజనేయుని విగ్రహం వద్ద తవ్వకాలు ప్రారంభించారు. దాదాపు 30 అడుగుల వరకు గొయ్యి తవ్వారు. నదిలో చేపలు పట్టే జాలర్లు చూసి పోలీసులకు సమాచారం అందించారు. దాంతో పిడుగురాళ్ల గ్రామీణ సీఐ సుబ్బారావు, ఎస్సై జగదీష్ తమ సిబ్బందితో రెండు బృందాలుగా విడిపోయి ఎంతో చాకచక్యంగా వారిని పట్టుకున్నారు. ఇందులో ధర్మవరానికి చెందిన నారాయణ అనే యువకుడు పారిపోయాడు. మిగిలిన ఎనిమిది మందిని స్టేషన్‌కు తీసుకువచ్చి విచారించగా, సిద్ధాంతి చెప్పిన ప్రకారం తవ్వకాలు చేపట్టేందుకు ఇక్కడకు వచ్చినట్లు నిందితులు ఒప్పుకున్నారు. విషయం జిల్లా ఎస్పీకి తెలపగా సీఐ, ఎస్సైను అభినందించారు. మొత్తం 10మందిపై కేసు నమోదు చేశామని, లోతుగా విచారించి దీని వెనుక ఎవరైనా ఉన్నారా.. లేదా అనేది తెలుసుకుంటామని డీఎస్పీ తెలిపారు. తవ్వకాల ప్రదేశంలో 33 జిలెటిన్‌స్టిక్స్, 35 డిటోనేటర్లు, ఒక ఫీజు వైరు, గడ్డపలుగులు, పారలు, వంట సామాగ్రి స్వాధీనం చేసుకున్నామని చెప్పారు. సమావేశంలో సీఐ, ఎస్సై, సిబ్బంది ఉన్నారు.



నిందితులు వివరాలు తెలియజేస్తున్న సత్తెనపల్లి డీఎస్పీ కాలేషావలి, సీఐ సుబ్బారావు, ఎస్సై జగదీష్



అక్రమార్కులు తవ్విన గుంత


జాతీయ స్థాయి ఫ్లోర్‌బాల్ పోటీలకు ఎంపిక



ఎంపికైన విద్యార్థులతో ఉపాధ్యాయులు తదితరులు

చింతాయపాలెం(కర్లపాలెం), న్యూస్‌టుడే : ఈ నెల 10 నుంచి మహారాష్ట్రలోని పుణేలో నిర్వహించనున్న జాతీయ స్థాయి ఫ్లోర్‌బాల్ పోటీలకు తమ పాఠశాల నుంచి ఐదుగురు విద్యార్థినులు ఎంపికయ్యారని చింతాయపాలెం ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు డి.శ్రీనివాసరావు తెలిపారు. అండర్-19 విభాగంలో రావిపాటి త్రివేణి, గంపాల తేజశ్విని, అండర్-17లో పగడ హేమలత, మరక అనూరాధ, తోట అలేఖ్య ఎంపికయ్యారన్నారు. పాఠశాలలో శనివారం ఏర్పాటుచేసిన అభినందన కార్యక్రమంలో సర్పంచి డి.హైమావతి, విద్యా కమిటీ ఛైర్మన్ బి.తిరుపతయ్య, గ్రామపెద్దలు డి.రాజశేఖర్, సుభాష్ చంద్రబోస్, ఉపాధ్యాయులు మల్లికార్జునరెడ్డి, పీఈటీ ఎం.గోపి తదితరులు పాల్గొని విద్యార్థులను అభినందించారు.

ఆకట్టుకున్న 'జల తరంగిణి'



వాద్య కచేరి చేస్తున్న నేమాని సోమయాజులు

గుంటూరు సాంస్కృతికం, న్యూస్‌టుడే : త్యాగరాజస్వామి 171వ ఆరాధనా మహోత్సవం సందర్భంగా నాగార్జున సంగీత నృత్య పాఠశాల, నాగార్జున సాంస్కృతిక కేంద్రం ఆధ్వర్యంలో శనివారం రాత్రి జల తరంగిణి వాద్య కచేరీ జరిగింది. బృందావనగార్డెన్స్ వెంకటేశ్వరస్వామి దేవాలయంలో హైదరాబాద్ నుంచి వచ్చిన నేమాని సోమయాజులు కచేరీ చేశారు. కచేరీ తొలుత హంసధ్వని రాగం ఆదితాళంలో రఘునాయక కీర్తనతో ప్రారంభమైంది. ఆ తర్వాత శ్రీరాగం ఆదితాళంలో ఎందరో మహానుభావులు, శుద్ధ బంగాళరాగంలో రామభక్తి సామ్రాజ్యం తదితర కీర్తనలను ఆయన శ్రావ్యంగా వినిపించారు. సభకు సంస్థ అధ్యక్షుడు డాక్టర్ ఎన్.సత్యనారాయణ అధ్యక్షత వహించారు. కార్యదర్శి ఎం.నరసింహారావు తదితరులు ప్రసంగించారు. సంస్థ ప్రధాన కార్యదర్శి డాక్టర్ కె.సూర్యనారాయణ కార్యక్రమాన్ని నిర్వహించారు.

వ్యాపారికి రూ.లక్ష జరిమానా

పట్నంబజారు, న్యూస్‌టుడే: రైల్లో బిల్లులు లేకుండా తరలిస్తున్న రెడీమేడ్ వస్త్రాలను శనివారం వాణిజ్యపన్నులశాఖ అధికారులు పట్టుకున్నారు. వివరాలు ఇలా ఉన్నాయి. ప్రకాశం జిల్లా వరపర్లకు చెందిన వ్యాపారి వెంకటేశ్వరరావు బిల్లులు లేని ఈ వస్త్రాలను కలకత్తా నుంచి దిగుమతి చేసుకొంటున్నారు. ఈ సమాచారం తెలుసుకున్న ఆశాఖ అసిస్టెంట్ కమిషనర్ ఆర్.వేణుగోపాల్ తన సిబ్బందితో శనివారం గుంటూరు రైల్వేస్టేషన్‌లో నిఘా పెట్టి ఆ వస్త్రాలను పట్టుకున్నారు. సదరు వ్యాపారి నుంచి రూ.1లక్ష అపరాధరుసుం వసూలు చేశారు. తనిఖీల్లో జీఎస్టీ ఆఫీసర్ ఎ.కృష్ణారావు, సిబ్బంది పాల్గొన్నారు. రైల్వేస్టేషన్లలో అధికారుల తనిఖీలు నిరంతరం కొనసాగుతాయని అసిస్టెంట్ కమిషనర్ తెలిపారు.



గుంటూరు రైల్వేస్టేషన్‌లో అధికారులు పట్టుకున్న రెడీమేడ్ వస్త్రాలు ఇవే

ఈటీవీలో ఈనాడు

ఉదయం

05-45 ఆరాధన, 06-30: అన్నదాత, 07-00: ఈటీవీ న్యూస్, 07-30: శుభమస్తు: ఈ వారం గ్రహఫలం.. వృత్తి విద్యలో రాణించడానికి శ్రీ సత్యనారాయణ స్వామి వారి వ్రతం ఎలా ఆచరించాలి? 08-30: టాలీవుడ్ టైమ్, 09-00: పాడుతా తీయగా (రిపీట్), 10-00: శ్రీ భాగవతం (భక్తి రసాత్మక దృశ్యకావ్యం) 11-00: జబర్దస్త్ (కామెడీ షో రిపీట్).

మధ్యాహ్నం

12-00: జబర్దస్త్ జల్సా టైం (రిపీట్) 12-30: ఢీ-10 (సుప్రీం డాన్స్ షో) (రిపీట్), 2-00: సండే సూపర్‌హిట్ సినిమా: కత్తిపట్టి శక్తిచాటిన కాకతీయ ధీరవనిత వీరగాథ రుద్రమదేవి (అనుష్క, అల్లు అర్జున్, రానా)

సాయంత్రం

04-30: పుష్పకవిమానం ప్రఖ్యాత దర్శకుడు సింగీతం శ్రీనివాసరావు సినీ ప్రయాణం... నటుడు రంగనాథ్, శారద నటించిన జమీందారు గారి అమ్మాయి చిత్ర విశేషాలు. 05-30: ఎక్స్‌ట్రా జబర్దస్త్ (రిపీట్), 6-30: ఎక్స్‌ట్రా జబర్దస్త్ జల్సా టైం (రిపీట్).

రాత్రి

07-00: స్వరాభిషేకం: సుమధుర స్వరకర్తలు అందించిన అపురూప గీతాలతో... 09-00: ఈటీవీ న్యూస్, 9-30: పాడుతాతీయగా యువగళాల స్వరసమరం. 10-30: స్పెషల్ సీరియల్: పిల్ల 11-00: స్పెషల్ మూవీ: మాధురి (అబ్బాస్, మాధురి)

ఈటీవీ ప్లస్

మధ్యాహ్నం

11:00 పోవే..పోరా రిపీట్
12:00 ఎక్స్‌ప్రెస్ రాజా బ్యాండ్ బాజా
01:00 ఎక్స్‌ట్రా జబర్దస్త్ రిమిక్స్ రిపీట్
02:00 పటాస్ పంచెస్ రిపీట్
03:00 కిర్రాక్ కిడ్స్ రిపీట్

సాయంత్రం

04:00 పటాస్ రిపీట్
05:00 సండే కామెడీ మూవీ.. 'నువ్విలా'

రాత్రి

07:30 పటాస్ పంచెస్ రిపీట్
08:30 ఎక్స్‌ట్రా జబర్దస్త్ రిమిక్స్
09:30 నా షో నా ఇష్టం రిపీట్
10:30 సినిమా చూపిస్త మావ రిపీట్
11:30 పటాస్ రిపీట్

ఈటీవీ లైఫ్

★ సద్గురు సన్నిధిలో (ఉ.6:00)
★ మానస (ఉ.6:30, 7:00, 10:00, 10:30, 11:00)
★ సైజ్ జీరో (ఉ.7:30)
★ అమృతం (ఉ.8:00, మ.12:00, 1:00, సా.6:00, రా.8:00)
★ హెల్దీ & టేస్టీ (ఉ.8:30, మ.12:30, 01:30, సా.06:30, రా.8:30)
★ ఆరోగ్యమస్తు (ఉ.9:00, మ.2:00, రా.7:00, 9:00, 10:00)
★ డా.ఈటీవి (ఉ.09:30, మ.2:30, 3:30, రా.7:30, 9:30, 10:30)
★ అందరికి ఆరోగ్యం (మ.3:00)
★ అమృతం చిరుధాన్యాల స్పెషల్ (రా.11:30)

ఈటీవీ సినిమా

రామ్‌నగర్(బాపట్ల), న్యూస్‌టుడే : గోవింద నామస్మరణతో బాపట్ల మండలంలోని మత్స్యకార గ్రామం రామనగర్ మార్మోగింది. తితిదే శ్రీనివాస కల్యాణ ప్రాజెక్టు, హిందూ ధర్మ పరిరక్షణ సమితి, సమరసత సేవా ఫౌండేషన్ ఆధ్వర్యంలో శనివారం రాత్రి స్వామి కల్యాణోత్సవం కనుల పండువగా నిర్వహించారు. స్థానిక రామాలయ ఆవరణలో ప్రత్యేకంగా రూపొందించిన మండపంపై తిరుమలలో నిర్వహిస్తున్న విధంగా శ్రీలక్ష్మి, పద్మావతి సమేత శ్రీనివాసుని ఉత్సవమూర్తులకు తితిదే అర్చకులు, వేదపండితులు పరాంకుశం సాయికృష్ణమాచార్యులు ఆధ్వర్యంలో పండితుల బృందం వేద మంత్రోచ్ఛారణల నడుమ ఉత్సవం అత్యంత వైభవంగా జరిపారు. డీఎస్పీ గంగాధరం, పురపాలక అధ్యక్షురాలు తోట మల్లీశ్వరి, నారాయణ దంపతులు, ఎంపీపీ మానం విజేత, జాతీయ మత్స్యకార సంఘం జాతీయ ఉపాధ్యక్షుడు అనంత నగేష్‌బాబు దంపతులు పాల్గొని స్వామికి ప్రత్యేక పూజలు చేశారు. తితిదే కల్యాణ ప్రాజెక్టు అధికారి కె.ప్రభాకరరావు, సూపరింటెండెంట్ హరినాథరాజు, జిల్లా ధర్మ ప్రచారకులు అమ్మడు, సమరసత సేవా ఫౌండేషన్ కన్వీనర్ శ్రీనివాస్, కో-కన్వీనర్ సత్యనారాయణ, సమన్వయకర్తలు వెంకటేశ్వర్లు, సుకుమారన్, భావనారాయణ స్వామి ఆలయ ధర్మకర్తల మండలి అధ్యక్షుడు రమణబాబు, సభ్యులు శ్రీనివాసరావు, ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు నారాయణ, రామనగర్, ఆదర్శనగర్, పల్లెపాలెం కమిటీ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.



ఉత్సవానికి హాజరైన భక్తులు

బాపట్ల

వెంకటేశ్వరునికి ప్రత్యేక పూజలు

బాపట్ల పట్టణం, న్యూస్‌టుడే : పట్టణంలోని త్యాగరాయనగర్‌లోని శ్రీవెంకటేశ్వర స్వామి దేవాలయంలో ధనుర్మాస ఉత్సవాల్లో భాగంగా శనివారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఉదయం నుంచి శ్రీవారికి సుప్రభాతంతో పూజలు జరిపారు. పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు. ఆలయ కమిటీ సభ్యుడు శ్రీనివాసరావు స్వామికి పుష్పాభిషేకం చేశారు. సంక్రాంతి వరకు జరిగే కొనసాగే ఈ పూజల్లో భక్తులు పాల్గొనాలని ఆయన కోరారు.

భక్తిశ్రద్ధలతో ధనుర్మాస ఉత్సవాలు

చందోలు(పిట్టలవానిపాలెం), న్యూస్‌టుడే : చందోలు శ్రీచెన్నకేశవ స్వామి, అల్లూరు శ్రీలక్ష్మీనరసింహ స్వామి దేవస్థానాల్లో, ఖాజీపాలెం, పిట్టలవానిపాలెం, సంగుపాలెం, కోడూరు గ్రామాల్లో ధనుర్మాస ఉత్సవ పూజలు భక్తిశ్రద్ధలతో నిర్వహిస్తున్నారు. సుప్రభాతం, తిరుప్పావై ప్రవచనాలు, మంగళ శాసనాలు చేస్తున్నారు. భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని పూజలు నిర్వహించి కార్యక్రమాలు తిలకించారు.

పారదర్శకంగా ఈ-కొనుగోళ్లు.. వేలం



మాట్లాడుతున్న ఏఎన్‌యూ సీఎస్ఈ విభాగాధిపతి శ్రీనివాసరెడ్డి

బాపట్ల, న్యూస్‌టుడే : కొనుగోళ్లు, వేలం పాటలో పారదర్శకత కోసమే ఈ-ప్రొక్యూర్‌మెంట్ విధానాన్ని ప్రభుత్వం ప్రవేశపెట్టిందని ఏఎన్‌యూ సీఎస్ఈ విభాగాధిపతి ఇ.శ్రీనివాసరెడ్డి అన్నారు. స్థానిక ఏపీహెచ్ఆర్డీ సంస్థలో 'ఈ-కొనుగోళ్ల విధానం అమలు-అవరోధాలు' అంశంపై నిర్వహిస్తున్న మూడ్రోజుల శిక్షణ తరగతులు శనివారం ముగిశాయి. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ విధానంలో న్యాయ సంబంధమైన విషయాలపై అధికారులు అవగాహన కలిగి ఉండాలన్నారు. ప్రపంచ వ్యాప్తంగా అమలు చేస్తున్న సమర్థ విధానాలు, కొనుగోలు పద్ధతులపై ఆయన వివరించారు.

ప్రతి ఇంటికి విద్యుత్తు.. వంట గ్యాస్

బాపట్ల, న్యూస్‌టుడే : పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లో మౌలిక సదుపాయాల కల్పనకు ప్రభుత్వం అధిక ప్రాధాన్యం ఇస్తోందని సరస్వతి స్మారక ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ జి.వేదవతి అన్నారు. పట్టణంలో కళాశాల విద్యార్థులు, అధ్యాపకులు శనివారం ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీలంవారిపాలెంలో ఏర్పాటు చేసిన సభలో ప్రిన్సిపల్ మాట్లాడుతూ ప్రతి ఇంటికి కొళాయి, విద్యుత్, వంట గ్యాస్ కనెక్షన్లు మంజూరు చేస్తున్నారని పేర్కొన్నారు. రహదారుల నిర్మాణం ద్వారా గ్రామాల్లో రవాణా సౌకర్యాలు మెరుగుపరుస్తున్నారన్నారు. అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా బాలింతలు, గర్భిణులకు పౌష్టికాహారం, పాఠశాల విద్యార్థులకు మధ్యాహ్న భోజనం అందిస్తున్నట్లు వివరించారు.



మాట్లాడుతున్న ప్రిన్సిపల్ వేదవతి

ఫార్మసీ విద్యార్థుల శ్రమదానం

బాపట్ల, న్యూస్‌టుడే : బాపట్ల ఫార్మసీ కళాశాల ఎన్ఎస్ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో నరాలశెట్టిపాలెంలో స్వచ్ఛభారత్ కార్యక్రమం శనివారం నిర్వహించారు. విద్యార్థులు శ్రమదానం చేసి రహదారికి రెండు వైపులా ఉన్న వ్యర్థాలు, ముళ్ల కంపలు తొలగించి శుభ్రపరిచారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకుని మొక్కలు నాటి పర్యావరణ పరిరక్షణకు కృషి చేయాలని నినాదాలు చేస్తూ ప్రదర్శన జరిపారు. ప్రిన్సిపల్ టీఈజీకే మూర్తి, ఎన్ఎస్ఎస్ అధికారి పూర్ణచంద్రరావు పాల్గొన్నారు.



ముళ్లకంప తొలగిస్తున్న విద్యార్థులు

లోక్‌అదాలత్‌లో మూడు కేసుల పరిష్కారం

బాపట్ల, న్యూస్‌టుడే : లోక్ అదాలత్ ద్వారా కక్షిదారులకు సత్వర న్యాయం లభిస్తుందని మండల న్యాయ సేవాధికార సంస్థ అధ్యక్షురాలు, సీనియర్ సివిల్ జడ్జి ఎం.శోభారాణి అన్నారు. స్థానిక సబ్‌కోర్టులో లోక్‌అదాలత్‌ను శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రాజీ పడదగిన కేసుల్లో ఇరువర్గాలు రాజీపడటమే ఉత్తమమని పేర్కొన్నారు. లోక్‌అదాలత్‌లో సివిల్, క్రిమినల్, ప్రీ-లిటిగేషన్ కేసులు మూడింటిని పరిష్కరించినట్లు తెలిపారు. ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి షేక్ అరీఫా, లోక్‌అదాలత్ సభ్యులు చంద్రయ్యశర్మ, నాగమోహిని, న్యాయవాదులు పాల్గొన్నారు.

'పేదలకు అండగా ముఖ్యమంత్రి'

చెరువుజమ్ములపాలెం, నరసాయపాలెం(బాపట్ల): నిరుపేద, మధ్యతరగతి కుటుంబాలకు చెందిన వారు తీవ్ర అనారోగ్యానికి గురై ఆసుపత్రుల్లో చికిత్స చేయించుకోవటానికి అయిన



చెక్కు అందజేస్తున్న శ్రీనివాసరెడ్డి

వ్యయాన్ని ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా అందజేస్తూ చంద్రబాబు అండగా నిలుస్తున్నారని తెదేపా మండల అధ్యక్షుడు కావూరి శ్రీనివాసరెడ్డి అన్నారు. చెరువుజమ్ములపాలెం, నరసాయపాలెం, బేతపూడిలో నలుగురు లబ్ధిదారులకు సీఎం సహాయ నిధి రూ.లక్ష సాయం చెక్కులను పార్టీ నేతలతో కలిసి ఆయన శనివారం పంపిణీ చేశారు. తెదేపా జిల్లా కార్యనిర్వాహక కార్యదర్శి బడుగు నాగేశ్వరరావు, మండల ప్రధాన కార్యదర్శి చెన్నుపాటి కిషోర్, సర్పంచి ముప్పలనేని నాగరాజు, ఎంపీటీసీ సభ్యుడు శ్రీనివాసరావు, నాయకులు కరణం యజ్ఞేశ్వరరావు, ఏడుకొండలు, సుబ్బారావు పాల్గొన్నారు.

'అసత్య ఆరోపణలు తగదు'

బాపట్ల, న్యూస్‌టుడే : అంగ్రూ బోధనేతర ఉద్యోగులు, కార్మికుల సంఘ రాష్ట్ర అధ్యక్షుడు కె.వెంకటేశ్వరరావుపై సీఐటీయూ అనుబంధ కార్మిక సంఘ నాయకులు అసత్య ఆరోపణలు చేయటం తగదని టైమ్‌స్కేల్ ఉద్యోగులు, కార్మికుల సంఘ నాయకులు శ్రీనివాసరావు, వెంకటేశ్వరరావు అన్నారు.



కార్మికులతో మాట్లాడుతున్న శ్రీనివాసరావు

బాపట్లలో వ్యవసాయ కళాశాల క్షేత్రం వద్ద శనివారం నిర్వహించిన విలేకర్ల సమావేశంలో వారు మాట్లాడుతూ టైమ్‌స్కేల్ ఉద్యోగులకు తన వల్లే హెచ్ఆర్‌ఏ వచ్చిందని వెంకటేశ్వరరావు ఎక్కడా చెప్పలేదన్నారు. సీఐటీయూ ఆధ్వర్యంలో కార్మికులు హెచ్ఆర్‌ఏ కోసం చేసిన ఉద్యమానికి సహకరించినట్లు మాత్రమే కరపత్రాల్లో ముద్రించారన్నారు. ఈ విషయం తెలుసుకోకుండా కొందరు నేతలు విమర్శలు చేయటం దురదృష్టకరమని, దీనిని తీవ్రంగా ఖండిస్తున్నట్లు పేర్కొన్నారు.

యువతకు ఉపాధి కల్పించాలి

బాపట్ల పట్టణం, న్యూస్‌టుడే : రాష్ట్రంలో అధికారంలోకి వస్తే యువతకు ఉపాధి కల్పిస్తామన్న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు హామీ నిలబెట్టుకోవాలని బీసీ సంఘాల ఐక్య వేదిక రాష్ట్ర అధ్యక్షుడు ఉప్పాల మురళి పేర్కొన్నారు. చీలురోడ్డులో శనివారం ఆయన మాట్లాడుతూ రాష్ట్రం అభివృద్ధి చెందాలంటే యువతకు ప్రాధాన్యం కల్పించాలన్నారు. ఉపాధి కల్పించే దిశగా ఇప్పటి వరకు ప్రభుత్వం అడుగులు వేయకపోవడం బాధాకరమన్నారు. ఆయనతోపాటు నాయకులు నవీన్, సతీష్, చంద్రమౌళి తదితరులు ఉన్నారు.

హోంగార్డులకు సేవా పురస్కారాలు

బాపట్ల, న్యూస్‌టుడే : సూర్యలంక తీరంలో గత నెల 13న సముద్ర స్నానం చేస్తూ ప్రమాదవశాత్తూ నీటిలో మునిగి కొట్టుకుపోతున్న యువతులు దీపిక, గంగాభవాని, వెంకట సుజాతను కాపాడి ప్రాణాలు రక్షించిన మెరైన్ హోంగార్డులు నాయుడు శ్రీనివాసరావు, కొక్కిలిగడ్డ నాగరాజుకు ఉత్తమ సేవా పురస్కారాలను గ్రామీణ ఎస్పీ సీహెచ్ వెంకట అప్పలనాయుడు ప్రకటించారు. త్వరలో ఎస్పీ నుంచి ఇద్దరు హోంగార్డులు పురస్కారాలు అందుకోనున్నారు. సూర్యలంక బీచ్‌లో సముద్ర స్నానం చేస్తూ ప్రమాదవశాత్తూ నీటిలో మునిగి కొట్టుకుపోతున్న పదుల సంఖ్యలో పర్యాటకులు, భక్తుల ప్రాణాలను వీరు కాపాడారు. ఈ సందర్భంగా శ్రీనివాసరావు, నాగరాజును డీఎస్పీ గంగాధరం, బాపట్ల గ్రామీణ సీఐ కోటేశ్వరరావు, మెరైన్ సీఐ ధర్మేంద్రబాబు, ఎస్సైలు రవికృష్ణ, సురేష్, అబ్రహం అభినందించారు.



నాయుడు శ్రీనివాసరావు



నాగరాజు

భిక్షాలురెడ్డి మృతికి సంతాపం

బాపట్ల, న్యూస్‌టుడే : ఆసోదివారిపాలేనికి చెందిన వైకాపా నేత దొంతిని భిక్షాలురెడ్డి(60) గుండెపోటుతో మరణించారు. ఆయన మృతదేహాన్ని ఎమ్మెల్యే కోన రఘుపతి, ఎమ్మెల్సీ అన్నం సతీష్ ప్రభాకర్, మాజీ ఎమ్మెల్యే చీరాల గోవర్దన్‌రెడ్డి, తెదేపా మండల అధ్యక్షుడు కావూరి శ్రీనివాసరెడ్డి శనివారం సందర్శించి నివాళి అర్పించారు. కుటుంబ సభ్యులను పరామర్శించారు.

'నాయకులు ఆక్రమించిన భూములు స్వాధీనం చేసుకోవాలి'

బాపట్ల పట్టణం, న్యూస్‌టుడే : ప్రభుత్వ భూములను ఆక్రమించిన వారిని వెంటనే ఖాళీ చేయిస్తామన్న ఎమ్మెల్సీ అన్నం సతీష్ ప్రభాకర్ ప్రకటనను స్వాగతిస్తున్నామని, రాజకీ(ఎంఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి మేకల ప్రసాదు అన్నారు. బాపట్లలో శనివారం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ మండలంలో ఇప్పటికే 110 మంది రాజకీయ నాయకుల ఆక్రమణలో వందలాది ఎకరాల భూములు ఉన్నట్లు గుర్తించిన రెవెన్యూ శాఖ ముందుగా స్వాధీనం చేసుకోవాలన్నారు. అర్హులైన పేదలకు పంపిణీ చేయాలన్నారు. అనంతరం పేదలు ఆక్రమించిన ప్రభుత్వ భూములను స్వచ్ఛందంగా అప్పగిస్తామని ఆయన వెల్లడించారు. సమావేశంలో సీపీఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ జిల్లా నాయకుడు బెజ్జం శ్రీనివాసరావు, పీవోడబ్ల్యూ మండల అధ్యక్షురాలు కొండా అన్నమ్మ, పల్లవి తదితరులు పాల్గొన్నారు.

రూపుదిద్దుకొన్న కళావేదిక

ఖాజీపాలెం (పిట్టలవానిపాలెం), న్యూస్‌టుడే : ఖాజీపాలెం శ్రీకాశీ విశ్వనాథస్వామి దేవస్థాన ఆవరణలో రూ.5 లక్షలతో కళావేదిక రూపుదిద్దుకొంది. దేవస్థానం వారు ఉత్సవాల సందర్భంగా నిర్వహించే పౌరాణిక, సాంస్కృతిక కార్యక్రమాలను ఈ కళావేదికపైనే నిర్వహిస్తారు. గ్రామస్థుల సహకారంతో ఆలయ ఛైర్మన్ యోగేంద్రనాథ్‌శర్మ ప్రత్యేక శ్రద్ధతో కళావేదిక నిర్మాణ పనులు పర్యవేక్షించారు. ఆలయ కార్యక్రమాలతో పాటు వివాహాది శుభకార్యక్రమాలకు వేదిక ఉపయోగపడుతుందని గ్రామస్థులు తెలిపారు. కళావేదిక రూపుదిద్దుకోవడం పట్ల భక్తులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

ఆర్యవైశ్య సంఘ నూతన కార్యవర్గ ఎన్నిక

కర్లపాలెం: కర్లపాలెం మండల ఆర్యవైశ్య కల్యాణ మండపంలో ఆర్యవైశ్య సంఘం మండల ఎన్నికలు శనివారం నిర్వహించారు.



ఎంపికైన సభ్యులు వీరే

మండల అధ్యక్షునిగా తూనుగుంట్ల వెంకటసుబ్బారావు, కార్యదర్శిగా కూనం చంద్రశేఖర్, కోశాధికారిగా కోడూరి చంద్రను సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నుకొన్నారు. ఎన్నికల అధికారిగా పోతూరి సుబ్బారావు, పరిశీలకునిగా పి.నాగేశ్వరరావు వ్యవహరించారు. సభ్యులు పి.శ్రీనివాసరావు, పి.వెంకటేశ్వర్లు, బి.కిషోర్, కె.మురళి, టి.లలితబాబు, కాజా వెంకటేశ్వర్లు, కొమ్మూరి మురళి, టి.సత్యనారాయణ, ఎం.రామకృష్ణ పాల్గొన్నారు.

కష్టపడి చదివితే ఉన్నత స్థానం

పెదగొల్లపాలెం(కర్లపాలెం), న్యూస్‌టుడే : పదో తరగతి విద్యార్థులు కష్టపడి చదివి నూరు శాతం ఉత్తీర్ణత సాధించాలని జడ్పీటీసీ సభ్యుడు గుంపుల కన్నయ్య అన్నారు. పెదగొల్లపాలెం ఉన్నత పాఠశాలలో శనివారం 10వ తరగతి విద్యార్థులకు విద్యాజ్యోతి స్టడీ మెటీరియల్ ఆయన అందజేశారు. సద్వినియోగం చేసుకుని ఉత్తమ జీపీఏ సాధించాలని సూచించారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు జి.ఏడుకొండలు, గ్రామ సర్పంచి మార్పు కనకరత్నం, మాజీ సర్పంచి బొమ్మనబోయిన సాంబయ్య, బెజ్జం వెంకటేశ్వర్లు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.



స్టడీ మెటీరియల్ అందజేస్తున్న జడ్పీటీసీ సభ్యుడు కన్నయ్య, సాంబయ్య

శ్రీనివాస : హలో **అలంకార్ :** వివేకం
అన్నపూర్ణ : ఒక్కక్షణం **విజయకృష్ణ :** ఎంసీఏ

గ్యాస్ సమాచారం

హెచ్.పి.గ్యాస్, కర్లపాలెం	08643- 272645 (9666023456)	01-01-18
హెచ్.పి. గ్యాస్, బాపట్ల	08643-224145 (9666023456)	04-01-18
ఇండేన్‌గ్యాస్, బాపట్ల	08643-224737 (9848824365)	05-01-18
ఇండేన్‌గ్యాస్, పిట్టలవానిపాలెం	08643-258555 (9848824365)	03-01-18

బాపట్ల నుంచి బస్సు సర్వీసుల వేళలు

హైదరాబాద్ (బీహెచ్‌ఈఎల్)- రాత్రి 8, 10 గం.
హైదరాబాద్ (ఈసీఐఎల్) - రాత్రి 9 గం.
విజయవాడ- ఉదయం 6, 7.30గం, మధ్యాహ్నం 1 గం, సాయంత్రం 4.15 గం.

బాపట్ల

నేడు మండల పరిషత్తు సర్వసభ్య సమావేశం

బాపట్ల, న్యూస్‌టుడే : మండల పరిషత్తు సర్వసభ్య సమావేశం ఆదివారం ఉదయం 11 గంటలకు నిర్వహిస్తున్నట్లు ఎంపీపీ మానం విజేత తెలిపారు. ఆమె శనివారం మాట్లాడుతూ మండల అధికారులు, ప్రజాప్రతినిధులు ఈ సమావేశానికి హాజరుకావాలని కోరారు. గ్రామాల్లో చేస్తున్న అభివృద్ధి పనులు, రానున్న వేసవిలో తాగునీటి ఎద్దడి తలెత్తకుండా తీసుకోవాల్సిన చర్యలపై చర్చిస్తామన్నారు.



బాపట్ల: మహిళకు సంక్రాంతి కానుక అందజేస్తున్న ఎమ్మెల్సీ సతీష్, పురపాలిక అధ్యక్షురాలు మల్లీశ్వరి



మాట్లాడుతున్న పాఠశాల విద్యార్థిని భానుతేజ



మంతెనవారిపాలెంలో విద్యార్థికి ఉపకార వేతనం అందజేస్తున్న సర్పంచి ఆదిలక్ష్మి

నియోజకవర్గాన్ని మేటిగా తీర్చిదిద్దుతాం

బాపట్ల, న్యూస్‌టుడే : బాపట్ల నియోజకవర్గాన్ని అభివృద్ధిలో మేటిగా తీర్చిదిద్దుతామని ఎమ్మెల్సీ అన్నం సతీష్ ప్రభాకర్ అన్నారు. బాపట్లలోని 20వ వార్డు, వెదుళ్లపల్లిలో నిర్వహించిన జన్మభూమి గ్రామసభలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ వెదుళ్లపల్లిలో రూ.6.31 కోట్లతో అభివృద్ధి పనులు చేపట్టామన్నారు. ప్రస్తుతం రూ.కోటిన్నర వ్యయంతో రహదారి విస్తరణ, రెండు వైపులా సిమెంటు మురుగు కాల్వలు నిర్మిస్తున్నట్లు తెలిపారు. వెదుళ్లపల్లి జడ్పీ ఉన్నత పాఠశాలలో అదనపు తరగతి గదులు, ప్రహరీ నిర్మిస్తామని, పాఠశాల స్థలం పూర్తిగా కేటాయించేలా చర్యలు తీసుకుంటామని చెప్పారు. గ్రామంలో రైల్వేట్రాకు రెండువైపులా ఉండే ప్రజలకు ఇబ్బంది లేకుండా రెండు ప్రాంతాల్లో రేషన్, పింఛన్ల పంపిణీకి అధికారులు చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ఆర్డీవో నరసింహులు మాట్లాడుతూ నియోజకవర్గానికి కొత్తగా 1235 తెల్లరేషన్‌కార్డులు మంజూరు చేశామని తెలిపారు. తొలుత వెదుళ్లపల్లి జడ్పీ ఉన్నత పాఠశాల విద్యార్థిని భానుతేజ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలే ఉత్తమమని, తమ పాఠశాలలో తరగతి గదుల సమస్య పరిష్కరించాలని కోరారు. అన్యాక్రాంతమైన పాఠశాల స్థలాన్ని పూర్తిగా అప్పగించి ప్రహరీ, ప్రయోగశాలలు, తరగతి గదుల భవనాన్ని నిర్మించాలని ఎమ్మెల్సీకి విన్నవించారు. పురపాలక అధ్యక్షురాలు మల్లీశ్వరి, ఎంపీపీ విజేత, ఉపాధ్యక్షులు రాంబాబు, వైదేహమ్మ, సర్పంచి స్వరూపరాణి, తహశీల్దారు వల్లయ్య, పురపాలక కమిషనర్ వెంకటకృష్ణయ్య, తెలుగురైతు జిల్లా అధ్యక్షుడు నాగమల్లేశ్వరరావు, జీడీసీసీబీ డైరెక్టర్ విజయ్ తదితరులు పాల్గొన్నారు.

సమస్యల పరిష్కార వేదిక

భవనంవారిపాలెం(పిట్టలవానిపాలెం) : గ్రామాల్లోని సమస్యలు సత్వరమే పరిష్కరించేందుకు ప్రభుత్వం జన్మభూమి-మాఊరు నిర్వహిస్తోందని ఎమ్మెల్సీ సతీష్ ప్రభాకర్ అన్నారు. భవనంవారిపాలెంలో శనివారం నిర్వహించిన జన్మభూమి-మాఊరు సభలో ఆయన మాట్లాడారు. నియోజకవర్గంలో అర్హత కలిగిన ప్రతి ఒక్కరికి పింఛను అందజేస్తామన్నారు. భవనంవారిపాలెంలో 75 మంది పింఛను కోసం దరఖాస్తు చేసుకోగా 30 మందికి మాత్రమే ఇస్తున్నారని సర్పంచి వెంకటేశ్వరరెడ్డి ఎమ్మెల్సీ దృష్టికి తీసుకెళ్లారు. స్పందించిన సతీష్ ప్రభాకర్ గ్రామంలోని 75 మందికి పింఛను ఇవ్వాలని అధికారులకు సూచించారు. ముందుగా అనారోగ్యంతో ఉన్న చెన్నారెడ్డి భారతమ్మకు సీఎం సహాయ నిధి నుంచి వచ్చిన రూ.3,42,500 చెక్కును అందజేశారు. మండల ప్రత్యేకాధికారి ఉషారాణి మాట్లాడుతూ ప్రభుత్వ పథకాలను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు. వివిధ శాఖల పనితీరు సమీక్షించారు. మంతెనవారిపాలెంలో జరిగిన కార్యక్రమంలో సర్పంచి ఆదిలక్ష్మి విద్యార్థులకు ఉపకార వేతనాలు అందజేశారు. కార్యక్రమంలో ఎంపీపీ వెంకట సులోచన, జడ్పీటీసీ సభ్యుడు నారపారెడ్డి, తెదేపా గ్రామ కమిటీ అధ్యక్షుడు రవి, ప్రధాన కార్యదర్శి మల్లేశ్వరరావు, అధికారులు పాల్గొన్నారు.

దాతల సహకారంతో అభివృద్ధి

స్టూవర్టుపురం, జిల్లెళ్లమూడి(బాపట్ల), న్యూస్‌టుడే : దాతల సహకారంతో గ్రామాలను తెదేపా ప్రభుత్వం అభివృద్ధి చేస్తోందని ఎంపీపీ మానం విజేత అన్నారు. స్టూవర్టుపురం, జిల్లెళ్లమూడిలో జన్మభూమి మా ఊరు కార్యక్రమం శనివారం నిర్వహించారు. ఎంపీపీ మాట్లాడుతూ జిల్లెళ్లమూడిలో నూరుశాతం మరుగుదొడ్లు నిర్మించి స్వచ్ఛగ్రామంగా తీర్చిదిద్దడం అభినందనీయమన్నారు. స్టూవర్టుపురంలో ఎస్టీ గురుకుల పాఠశాలను ప్రభుత్వం



భవనంవారిపాలెంలో మాట్లాడుతున్న ప్రత్యేకాధికారి ఉషారాణి

ఏర్పాటు చేసిందన్నారు. నవోదయం కార్యక్రమం ద్వారా నాటుసారా తయారీ, విక్రయాల నుంచి స్థానిక మహిళలను దూరం చేసి వారికి కుట్టు శిక్షణ ఇచ్చి ఉచితంగా కుట్టు యంత్రాలు అందజేశారన్నారు. జిల్లెళ్లమూడిలో ఉపాధ్యాయుడు సుబ్బారావు సహకారంతో విద్యార్థులకు క్రీడాపరికరాలు, పాఠశాలకు బల్లలు విజేత అందజేశారు. వెదుళ్లపల్లి కొత్తపాలెంలో ఆర్డీవో నరసింహులుతో కలిసి గర్భిణులకు సామూహిక సీమంతం, చిన్నారులకు అక్షరాభ్యాసాన్ని ఎంపీపీ నిర్వహించారు. జడ్పీ ఉన్నత పాఠశాల విద్యార్థులు ఏర్పాటు చేసిన వైజ్ఞానిక ప్రదర్శన తిలకించారు. సర్పంచులు వాణి, సత్యవతి, ఎంపీడీవో సుబ్బారావు, ఎంఈవో నిరంజన్, తెదేపా మండల అధ్యక్షుడు శ్రీనివాసరెడ్డి, ప్రధాన కార్యదర్శి కిషోర్, నాయకులు శివ, ప్రసాద్, హెచ్ఎం రత్నకళ, ఏపీఎం లక్ష్మీకుమారి తదితరులు పాల్గొన్నారు.

ఉత్తమ ర్యాంకు సాధనకు కృషి...

పురపాలక సంఘాన్ని పరిశుభ్రంగా ఉంచి స్వచ్ఛ సర్వేక్షణ్‌లో ఉత్తమ ర్యాంకు సాధించేలా అందరూ సహకరించాలని పురపాలక అధ్యక్షురాలు తోట మల్లీశ్వరి అన్నారు. పట్టణంలో 06, 08, 28 వార్డుల్లో జన్మభూమి మా ఊరు సభలను శనివారం నిర్వహించారు. మల్లీశ్వరి మాట్లాడుతూ పురసేవా యాప్‌ను స్మార్ట్‌ఫోన్‌లో ప్రజలు డౌన్‌లోడ్ చేసుకుని సమస్యలు తెలియజేస్తే సత్వరమే పరిష్కరిస్తామన్నారు. ఆరో వార్డు కౌన్సిలర్, ప్రతిపక్ష నేత సయీద్ పీర్ మాట్లాడుతూ మరుగుదొడ్లను అసంపూర్తిగా నిర్మించి వదిలేశారని, రహదారికి అడ్డుగా ఉన్న విద్యుత్తు స్తంభాన్ని తొలగించాలని కోరారు. కార్యక్రమంలో కౌన్సిలర్లు జబీనా, పార్వతి, డీఈ సాంబశివరావు, టీపీవో రమణమూర్తి, కోఆప్షన్ సభ్యుడు హనుమంతరావు, తెదేపా జిల్లా కార్యదర్శి నారాయణ, పట్టణాధ్యక్షుడు దయాబాబు, ప్రధాన కార్యదర్శి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

అర్హులందరికీ సంక్షేమ పథకాలు

యాజలి(కర్లపాలెం) : అవినీతి, అక్రమాలకు తావు లేకుండా సంక్షేమ పథకాలను ప్రజలకు అందించేందుకు ప్రభుత్వం జన్మభూమి మా ఊరు గ్రామసభలు చేపట్టిందని ఎమ్మెల్సీ అన్నం సతీష్ ప్రభాకర్ అన్నారు. యాజలి గ్రామంలో సర్పంచి గుండ్రెడ్డి శివ అధ్యక్షతన శనివారం నిర్వహించిన గ్రామసభకు ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. రాజకీయాలకు అతీతంగా ప్రతి గ్రామంలోని అర్హులకు సంక్షేమ పథకాలు అందిస్తున్నట్లు తెలిపారు. సర్పంచి శివ మాట్లాడుతూ సమస్యలు పరిష్కరించేందుకు అధికారులే ప్రజల వద్దకు వస్తున్నారని పేర్కొన్నారు. అనంతరం చంద్రన్న సంక్రాంతి కానుకలు, కొత్త రేషన్ కార్డులు అందజేశారు. ఐసీడీఎస్ ఆధ్వర్యంలో గర్భిణులకు సీమంతం జరిపారు. కార్యక్రమంలో ఎంపీడీవో పులి శరత్‌బాబు, మండల ప్రత్యేక అధికారి ఏవీఎస్ శాస్త్రి, మార్కెట్ యార్డు అధ్యక్షుడు ఆంజనేయరాజు, ఎంపీపీ వెంకటరత్నం, వెలుగు ఏపీఎం వెంకటేశ్వర్లు, మండల జన్మభూమి కమిటీ సభ్యులు వెంకటస్వామి, బాజీ, వీరయ్య, ఏవో వాసంతి, గ్రామ జన్మభూమి కమిటీ సభ్యులు పి.సుబ్బారావు, డి.సూర్యనారాయణ పాల్గొన్నారు.

పెదపులుగువారిపాలెంలో..

పెదపులుగువారిపాలెం సర్పంచి కోమట్ల కృష్ణ చలపతి రెడ్డి అధ్యక్షతన గ్రామసభ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజా సమస్యలు తెలుసుకుని పరిష్కరించేందుకు జన్మభూమి మా ఊరు సరైన వేదికన్నారు. తహశీల్దారు ఎన్‌వీ ప్రసాదు మాట్లాడుతూ ప్రజలు తమ సమస్యలను అధికారుల దృష్టికి తీసుకొచ్చి పరిష్కరించుకోవాలని సూచించారు. కార్యక్రమంలో కొత్త రేషన్ కార్డులు, చంద్రన్న సంక్రాంతి కానుక అందజేశారు. గ్రామ జన్మభూమి కమిటీ సభ్యులు పి.గోపాలరెడ్డి, శ్రీనివాసరెడ్డి, సుబ్బారావమ్మ, అధికారులు తదితరులు పాల్గొన్నారు.



బాపట్ల: చిన్నారితో అక్షరాభ్యాసం చేయిస్తున్న ఆర్డీవో నరసింహులు, ఎంపీపీ విజేత



ఆకట్టుకొన్న చిన్నారుల నృత్యం



కర్లపాలెం: గ్రామసభలో మాట్లాడుతున్న తహశీల్దారు నూనె వెంకట ప్రసాదు



రచ్చబండ కార్యక్రమంలో మాట్లాడుతున్న రఘుపతి

పేదల అభ్యున్నతికే నవరత్నాలు : ఎమ్మెల్యే

పేరలి(కర్లపాలెం), న్యూస్‌టుడే : ప్రజలచేత ఎన్నుకోబడిన ప్రజాప్రతినిధులకు గౌరవం లేకుండా పోయిందని ఎమ్మెల్యే కోన రఘుపతి అన్నారు. మన ఎమ్మెల్యే- మన ఇంటికి కార్యక్రమం శనివారం కొత్తనందాయపాలెం, పాతనందాయపాలెం గ్రామాల్లో నిర్వహించారు. ఎమ్మెల్యే ప్రతి ఇంటికి వెళ్లి చేతిసంచులు పంపిణీ చేస్తూ మహిళలను, రైతులను పలకరించి సమస్యలను అడిగి తెలుసుకొన్నారు. అనంతరం మాట్లాడుతూ పేదల అభివృద్ధి కోసమే జగనన్న నవరత్నాల్లాంటి పథకాలు ప్రకటిస్తున్నారని వివరించారు. 2014లో తెదేపా అధికారంలోకి వస్తే ఇంటికో ఉద్యోగం కల్పిస్తామని, రుణమాఫీ పూర్తిగా చేస్తామని హామీలు ఇచ్చారని.. వాటిని ఎంతవరకు అమలు చేస్తున్నారని ప్రశ్నించారు. అనంతరం కల్యాణ మండపంలో నిర్వహించిన రచ్చబండ కార్యక్రమంలో 426 మంది పింఛనుదారులకు దుప్పట్లు పంపిణీ చేశారు. పోతురాజు కోటేశ్వరరావుతోపాటు మరికొందరు ఎమ్మెల్యే సమక్షంలో వైకాపాలో చేరారు. కార్యక్రమంలో వైకాపా కర్లపాలెం మండల అధ్యక్షుడు దొంతిబోయిన సీతారామిరెడ్డి, ఎంపీటీసీ సభ్యులు వెంకటేశ్వరమ్మ, శామ్యూల్‌జాన్, బాపట్ల మండల, పట్టణ పార్టీ అధ్యక్షులు కోకి రాఘవరెడ్డి, నరాలశెట్టి ప్రకాశరావు, నాయకులు తాతపూడి మనోహర్, యల్లావుల ఏడుకొండలు తదితరులు పాల్గొన్నారు.

ఏజీ ఇంజినీరింగ్ కళాశాలలో ప్రాంగణ నియామకాలు

బాపట్ల, న్యూస్‌టుడే : వ్యవసాయ ఇంజినీరింగ్ కళాశాలలో మహేంద్ర అండ్ మహేంద్ర ట్రాక్టర్స్ సంస్థ ఆధ్వర్యంలో ప్రాంగణ నియామక పోటీలు శుక్రవారం నిర్వహించారు. తొలుత ఆన్‌లైన్ పరీక్షలో 15 మంది విద్యార్థులు అర్హత సాధించారు. బృంద చర్చలు, మౌఖిక పరీక్ష అనంతరం నలుగురు విద్యార్థులను మహేంద్ర ట్రాక్టర్స్ సంస్థలో ఉద్యోగులుగా ఎంపిక చేశారు. వీరికి 12 నెలల పాటు శిక్షణ ఇచ్చి ఏడాదికి రూ.4.2 లక్షల వేతనం సంస్థ చెల్లిస్తుందని ఇన్‌ఛార్జి ఏడీ బీవీఎస్ ప్రసాద్ తెలిపారు. ఉద్యోగాలు సాధించిన విద్యార్థులను ప్రాంగణ ఎంపిక విభాగాధికారి బి.హరిబాబుతో కలిసి ఆయన అభినందించారు.

బీఈసీలో.. : బాపట్ల ఇంజినీరింగ్ కళాశాలలో హైపెర్క్ టెక్నాలజీ ప్రై.లిమిటెడ్ భువనేశ్వర్ ఆధ్వర్యంలో ఇంజినీరింగ్, పాలిటెక్నిక్ ఆఖరి సంవత్సరం విద్యార్థులకు ప్రాంగణ ఎంపికలను శనివారం నిర్వహించారు. ట్రిపుల్‌ఈ, మెకానికల్ ఇంజినీరింగ్ విద్యార్థులు బృంద చర్చలు, సాంకేతిక, హెచ్‌ఆర్ మౌఖిక పరీక్షలకు హాజరయ్యారు. కంపెనీ ప్రతినిధులు మనీషా, సందీపికా, భిషుప్రసాద్ ఆధ్వర్యంలో పరీక్షలు నిర్వహించారు. తుది పరీక్షల అనంతరం 50 మంది ఇంజినీరింగ్ విద్యార్థులు, 14 మంది డిప్లొమా విద్యార్థులు ఉద్యోగాలకు ఎంపికైనట్లు కళాశాల ప్రాంగణ ఎంపికల విభాగాధికారి, ఆచార్యులు డి.నిరంజ్‌బాబు తెలిపారు. ఉద్యోగాలు సాధించిన విద్యార్థులను బాపట్ల ఎడ్యుకేషన్ సొసైటీ అధ్యక్షుడు ముప్పలనేని శేషగిరిరావు, కార్యదర్శి మానం నాగేశ్వరరావు, ఇంజినీరింగ్ కళాశాల ప్రిన్సిపల్ నాగళ్ల సుధాకర్ అభినందించారు.

ఆధార్ అనుసంధానించండి

ఖాజీపాలెం(పిట్టలవానిపాలెం), న్యూస్‌టుడే : ప్రతి ఒక్కరూ బ్యాంకు ఖాతాలకు ఆధార్ అనుసంధానం చేయించుకోవాలని ఆర్థిక అక్షరాస్యత డివిజన్ సమన్వయకర్త విజయ్‌కుమార్ అన్నారు. ఖాజీపాలెం ఎస్‌బీఐలో శనివారం బ్యాంకింగ్, ఆర్థిక అక్షరాస్యత, ఆధార్ అనుసంధానం తదితర కార్యక్రమాలపై ఏర్పాటు చేసిన అవగాహన సదస్సులో ఆయన మాట్లాడారు. భారతీయ పౌరుడిని గుర్తించుటతో పాటు బ్యాంకు లావాదేవీలు, రైతుల రుణమాఫీ, విద్యార్థులకు ఉపకార వేతనాలు, ఉపాధి హామీ పథకం కూలీలకు నగదు, ప్రభుత్వం ఇస్తున్న రాయితీ సక్రమంగా లబ్ధిదారులకు చేరాలంటే ఆధార్ అనుసంధానం చేసి ఉండాలన్నారు. ప్రధాన మంత్రి జీవనజ్యోతి, ప్రధానమంత్రి సురక్ష బీమా యోజన తదితర పథకాలపై ఖాతాదారులకు అవగాహన కల్పించారు. బ్యాంకు అధికారులు, ఖాతాదారులు పాల్గొన్నారు.

చిలకలూరిపేట

గ్యాస్ సమాచారం

గ్యాస్ కంపెనీ పేరు	పోన్‌నెంబర్	డెలివరితేదీ
శ్రీనివాస ఏజన్సీ	254255	04-01-2017
ఇండేన్ గ్యాస్	256366	02-01-2017
సాయిబాబా ఏజన్సీ	253732	04-01-2017
భారత్‌గ్యాస్	255111	02-01-2017

సినిమాలు

శ్రీనివాస- ఆక్సిజన్ **విజయలక్ష్మి-** జవాన్ **విజయభాస్కర్ -** ఒక్కక్షణం **భాస్కర్ -** ఎంసీఏ **కృష్ణమహల్-** టెన్ **మంగ-** అడ్వెంచర్ **రామకృష్ణ-** రాజా దిగ్రేట్ **విశ్వనాథ్ -** ఒక్కడు మిగిలాడు **కళామందిర్-** హలో **కేఆర్ -** ఇన్నీ డియస్ **వెంకటేశ్వర-** మాతాంగి **సాయికార్తీక్ స్క్రీన్-I -** జ్యూమాంజి **సాయికార్తీక్ స్క్రీన్-2 -** 2 కంట్రీస్ **జయలక్ష్మి(యడ్లపాడు) -** ఎంసీఎ

ప్రకృతి సాగు.. లాభాలు బాగు

వ్యవసాయానికి వినియోగించే రసాయన ఎరువులు, పురుగుల మందు ఖర్చుతో ఓవైపు అన్నదాతకు సాగు భారంగా మారుతుంది. మరోవైపు భూసారం కోల్పోయి పంట దిగుబడులు తగ్గిపోతున్నాయి. ఈ పరిస్థితుల్లో సాగు గిట్టుబాటు గాక రైతులు అప్పుల పాలవుతున్నారు. వ్యవసాయం భారంగా మారుతున్న నేపథ్యంలో అన్నదాతకు ప్రకృతి సాగు ఆసరాగా నిలుస్తోంది. తక్కువ ఖర్చుతో అధిక దిగుబడులు సాధిస్తూ లాభాలు ఆర్జిస్తున్నారు. సంప్రదాయ పద్ధతిలో ఆవు పేడతో తయారు చేసిన ఎరువులను వినియోగించడంతో ఖర్చులు బాగా తగ్గాయని రైతులు చెబుతున్నారు.

యడ్లపాడు, న్యూస్‌టుడే

యడ్లపాడు మండలంలోని కొత్తపాలెం, కొండవీడు ప్రాంతాల్లో పలువురు రైతులు భూసార యాజమాన్యం, మేలైన దిగుబడుల కోసం వినూత్నమైన ప్రయోగాలను అమలు చేస్తున్నారు. ప్రకృతి సాగులో పంటలు పండిస్తూ లాభాలు ఆర్జిస్తున్నారు. జీవామృతం, ఘన జీవామృతం, పంచగవ్య, పచ్చిఆకు ఎరువులను వినియోగిస్తున్నారు. ఎక్కువగా ఆవుపేడ, ఆవుమూత్రం ఇందుకోస వినియోగిస్తున్నారు. జీవామృతం పేరిట 10 కేజీల ఆవుపేడ, 10 లీటర్ల ఆవు మూత్రం, శనగపిండి, నల్లబెల్లం కేజీ చొప్పున 200 లీటర్ల నీటిలో వేసి కర్రతో బాగా కలియబెట్టి వారం రోజులు పులిసిన తర్వాత ఈ జీవామృతాన్ని పైరుకు వినియోగిస్తున్నారు. ఎకరానికి 200 లీటర్ల జీవామృతాన్ని దుక్కిపై చల్లిగాని, సాగునీటిలో కలిపి గాని భూమికి అందిస్తున్నారు. ఈవిధానంలో తక్కువ ఖర్చుతో భూమికి పోషకాలు అందిస్తున్నారు.



కొత్తపాలెంలో పూల మొక్కలు పరిశీలిస్తున్న వ్యవసాయాధికారులు

కూరగాయల సాగులో నూతన ఒరవడి

కొత్తపాలానికి చెందిన రైతు అంబటి వెంకటేశ్వర్లు బంతి, మునగ, కనకాబరం, పత్తి ఎకరం చొప్పున ప్రకృతి వ్యవసాయం పద్ధతిలో సాగు చేస్తున్నారు. పైర్లలో తాను ఘన జీవామృతాన్ని వినియోగిస్తున్నట్లు చెబుతున్నారు. ఈ పైర్లకు 100 కేజీల ఆవుపేడలో 10 లీటర్ల ఆవు మూత్రాన్ని కలిసి కేజీ నల్లబెల్లాన్ని కొద్దిపాటి మట్టితో కలిపి మిశ్రమాన్ని కొద్దిపాటి ముద్దలుగా తయరు చేస్తున్నారు. ఏడు రోజులు నీడలో ఆరబెట్టిన తర్వాత గట్టిపడిన ముద్దలను పొడి చేసి గోనెసంచిలో నిల్వ చేస్తున్నారు. వర్షాలు ప్రారంభం కాగానే సుమారు 100 కిలోల మాగిన పశువుల ఎరువుతో తాను నిల్వ చేసిన ఘన జీవామృతాన్ని 20 కేజీలు కలిపి దుక్కిపై చల్లినట్లు చెబుతున్నారు. దీంతో గతంలోకన్నా మునగ, అరటి, తదితర కూరగాయలు నాణ్యమైన స్థితిలో మంచి రంగుతో నవనవలాడుతూ చేతికందాయన్నారు. పైగా రసాయనిక ఎరువుల కన్నా పెట్టుబడి వ్యయం కూడా తగ్గిందని, అధిక దిగుబడులు వచ్చినట్లు సంతృప్తి వ్యక్తం చేస్తున్నారు.

అధిక దిగుబడి సాధిస్తున్న కొత్తపాలెం రైతులు

తక్కువ ఖర్చు..

మండలంలోని కొత్తపాలానికి చెందిన కల్యాణపు రాఘవయ్య మునగ, పెసర, పత్తి పైరును ప్రకృతి వ్యవసాయం పద్ధతిలో సాగు చేపట్టారు. ఈ పైర్లకు మల్చింగ్ పద్ధతిలో మంచి దిగుబడులు పొందినట్లు చెప్పారు. ఎండ తీవ్రత నుంచి పైర్లకు హాని చేసే సూక్ష్మజీవుల నుంచి రక్షించే విధంగా పచ్చి ఆకులను ఎండిగడ్డి తదితర సేంద్రియ పదార్థాలను పైర్ల సాళ్ల మధ్యలో మట్టిలో కలిసే విధంగా అమర్చారు.. దీంతో పైర్లకు వర్షాభావం నుంచి నష్టం కలగకుండా వర్షాకాలం నీరు వృథా కాకుండా భూమిలో ఇంకే విధంగా ఉపయోగపడినట్లు వివరించారు. కొద్ది రోజులకు ఈ ఆకులు మట్టిలో కుళ్లి పైర్లకు పోషకాలను అందించాయన్నారు. తద్వారా రసాయనిక ఎరువులు లేకుండానే పైర్లు ఏపుగా ఎదిగి మంచి దిగుబడులు ఇచ్చాయని తెలిపారు. ఇదే మాదిరి ఈప్రాంతానికి చెందిన పలువురు రైతులు అమృతజలం, పచ్చిరొట్ట ఎరువులు, వానపాములు ఎరువులను వినియోగించి అధిక దిగుబడులు సాధించినట్లు చెబుతున్నారు.



ప్రకృతి సాగు విధానంలో కనకాంబరం నారు శుభ్రం చేస్తున్న రైతు

నేడు పట్టణంలో '5కె రన్'

చిలకలూరిపేట పట్టణం, న్యూస్‌టుడే: జన్మభూమి- మా ఊరు కార్యక్రమంలో భాగంగా పట్టణంలో ఆదివారం 5కె రన్ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు పురపాలక సంఘ కమిషనర్ నామా కనకారావు తెలిపారు. స్థానిక ఎన్‌ఆర్‌టీ సెంటర్ నుంచి ఉదయం 6.30 గంటలకు ప్రారంభమయ్యే 5కే రన్ రిజిస్ట్రార్ కార్యాలయం, సీఆర్ క్లబ్, పాత పోలీసు స్టేషన్, కళామందిర్, గడియారస్తంభం, అడ్డరోడ్డు మీదుగా సాగుతుందన్నారు.

నేడు రెండు గ్రామాల్లో..

రామచంద్రాపురం, తాతపూడి(చిలకలూరిపేట గ్రామీణ) న్యూస్‌టుడే: జన్మభూమి కార్యక్రమంలో భాగంగా ఆదివారం మండలంలోని రామచంద్రాపురం, తాతపూడి గ్రామాల్లో 5కె రన్ నిర్వహిస్తున్నట్లు తహశీల్దార్ పీసీహెచ్ వెంకయ్య, ఎంపీడీవో వసంతలక్ష్మిలు తెలిపారు.

నూతన కార్యవర్గ ఎన్నిక

చిలకలూరిపేట పట్టణం, న్యూస్‌టుడే: చిలకలూరిపేట ప్రైవేటు పాఠశాలల అధ్యక్షుడిగా ఎం.శ్రీనివాసరావు నియమితులయ్యారు. ఈ మేరకు పండరీపురంలోని బ్రిలియంట్ పాఠశాలలో శనివారం ప్రైవేటు పాఠశాలల నిర్వాహకుల సమావేశం జరిగింది. సమావేశంలో నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. అసోసియేషన్ ఉపాధ్యక్షుడిగా చేబ్రోలు మస్తాన్‌రావు, కార్యదర్శిగా స్వామి, సహాయ కార్యదర్శి జి.వెంకటేశ్వరరావు, కోశాధికారి ఎం.శ్రీనివాసరావులను ఎన్నుకున్నారు. సమావేశంలో అసోసియేషన్ రాష్ట్ర ఎగ్జిక్యూటివ్ మెంబర్ సూదా రమేష్‌బాబు, ఈదర గిరీష్‌బాబు పాల్గొన్నారు.

నైపుణ్యాభివృద్ధికి పోటీలు దోహదం

నరసరావుపేట అర్బన్, న్యూస్‌టుడే: విద్యార్థులు కొత్త సాంకేతికాంశాలు తెలుసుకోవటానికి, నైపుణ్యాలను పెంచుకునేందుకు ఫెస్ట్‌లు దోహదపడతాయని కేఎల్ విశ్వవిద్యాలయం ప్రాక్టీసు స్కూల్ డైరెక్టర్ డాక్టర్ వై.వి.హనుమంతరావు పేర్కొన్నారు. ఈశ్వర్ ఇంజినీరింగ్ కళాశాలలో రెండు రోజుల పాటు నిర్వహించిన ఈశ్వర్ ఫెస్ట్‌లో భాగంగా పత్ర సమర్పణ అంశంలో పోటీలు నిర్వహించారు. ముగింపు ఉత్సవానికి హాజరైన ఆయన మాట్లాడుతూ సదస్సుల కారణంగా సందేహాలను నివృత్తి చేసుకునేందుకు విద్యార్థులకు మంచి అవకాశమన్నారు. సాంకేతికతతో పాటు మానవత కూడా ముఖ్యమని పేర్కొన్నారు. కళాశాల కార్యదర్శి కరీమ్‌మొహిద్దీన్, డైరెక్టర్ మస్తాన్‌షరీఫ్, ప్రిన్సిపల్ డాక్టర్ మూర్తిరావ్‌ఖోకలే, విభాగాధిపతులు పాల్గొన్నారు. విజేతలైన విద్యార్థులకు బహుమతులు అందజేశారు.

నేటి నుంచి సైన్స్ నమూనాల ప్రదర్శన

నరసరావుపేట అర్బన్: పట్టణంలోని సింధూ విద్యాసంస్థల్లో ఆదివారం నుంచి మూడ్రోజుల పాటు సింధు-విజ్ఞాన సంగమం నిర్వహిస్తున్నట్లు డైరెక్టర్ కె.వి.రామకృష్ణ తెలిపారు. గణితం, సైన్సు, సాధారణ పరిజ్ఞానం, తదితర అంశాలకు సంబంధించిన 200 నమూనాలు ప్రదర్శనలో ఉంచామన్నారు. పట్టణంలోని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

'జన్మభూమి' వైద్య శిబిరాల పరిశీలన



మాట్లాడుతున్న రమేష్

చిలకలూరిపేట గ్రామీణ న్యూస్‌టుడే: జన్మభూమి సభల సందర్భంగా గ్రామాల్లో ఏర్పాటు చేస్తున్న వైద్య శిబిరాన్ని శనివారం గోవిందపురంలో రాష్ట్ర వైద్య విభాగం నోడల్ అధికారి డాక్టర్ రమేష్ పరిశీలించారు. శిబిరాలకు హాజరవుతున్న రోగుల వివరాలు అడిగి తెలుసుకున్నారు. అందుబాటులో ఉన్న మందులు, అందిస్తున్న సేవలను నమోదు చేసుకున్నారు.

స్వయం ఉపాధికి అవకాశాలు పుష్కలం

నరసరావుపేట అర్బన్, న్యూస్‌టుడే: రాష్ట్ర ప్రభుత్వం నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు కల్పించేందుకు అమలు చేస్తున్న పథకాలను సద్వినియోగం చేసుకోవాలని డాక్టర్ సాహితి పేర్కొన్నారు. పీఎన్‌సీ కేఆర్ డిగ్రీ కళాశాలలో ఏపీఎస్ఎస్‌డీసీ ఆధ్వర్యంలో మూడు రోజుల పాటు స్వయం ఉపాధికి అవకాశాలు అంశంపై నిర్వహించిన శిక్షణ తరగతులు శనివారం ముగిశాయి. చివరి రోజున రిసోర్స్ పర్సన్లు ఆంధ్రాబ్యాంకు చీఫ్ మేనేజరు రాజు నిరుద్యోగులుకు అందచేస్తున్న రుణసదుపాయం గురించి వివరించారు. డాక్టర్ సాహితి ఆయుర్వేద ఔషధాల తయారీ, సౌందర్యలేపనాల తయారీని వివరించారు. శిక్షకులు విష్ణువర్ధన్, లలితలు వ్యవస్థాపన సంస్థల నమోదు, మార్కెటింగ్ తదితర అంశాలపై అవగాహన కల్పించారు. ప్రాజెక్టు మేనేజరు పి.ఆజేష్ చౌదరి, కళాశాల సంయుక్త కార్యదర్శి పాలడుగు శ్రీనివాసప్రసాద్, కళాశాల ప్రిన్సిపల్ జీవీ.రావు, కె.పి.కౌశిక్, సయన్వయకర్త రామాంజనేయులు, రాధాకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

'విద్యాజ్యోతి' పుస్తకాల అందజేత

చిలకలూరిపేట పట్టణం, న్యూస్‌టుడే: పదో తరగతి విద్యార్థులు విద్యాజ్యోతి పుస్తకాలను సద్వినియోగం చేసుకుని మంచి గ్రేడ్ పాయింట్లు సాధించాలని మంత్రి ప్రత్తిపాటి పుల్లారావు పేర్కొన్నారు. స్థానిక శారదా జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలో శనివారం పదో తరగతి విద్యార్థులకు విద్యాజ్యోతి పుస్తకాలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో డిప్యూటీ డీఈవో రామారావు, ప్రధానోపాధ్యాయులు డి.ధనలక్ష్మి, ఎన్.అరుణకుమారి, ఎస్సీ వసతిగృహ వార్డెన్ రాజబాబు పాల్గొన్నారు.



పుస్తకాలు అందుకున్న విద్యార్థులతో మంత్రి ప్రత్తిపాటి

సీపీఎస్ విధానం రద్దు చేయాలని మంత్రికి వినతి

చిలకలూరిపేట పట్టణం, న్యూస్‌టుడే: కాంట్రీబ్యూటరీ పెన్షన్ పథకం(సీపీఎస్)ను రద్దు చేయాలని పింఛను సాధన కమిటీ సభ్యులు జన్మభూమి కార్యక్రమంలో మంత్రి ప్రత్తిపాటి పుల్లారావుకు శనివారం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా కమిటీ సభ్యులు మాట్లాడుతూ సీపీఎస్ విధానం వల్ల ఉద్యోగులకు పదవీ విరమణ అనంతరం ఎటువంటి ఆర్థిక భద్రత ఉండదన్నారు. సీపీఎస్ విధానాన్ని రద్దు చేసి పాత పింఛను విధానాన్ని అమలు చేయాలని కోరారు. మంత్రిని కలిసిన వారిలో పింఛను సాధన కమిటీ సభ్యులు ఎన్.శివప్రసాద్, ఎస్‌కే జమీబాషా, పి.శ్రీనివాసరావు, అనీల్‌కుమార్, టి.కుమారి, తిరుపతి స్వామి, బి.నాగేశ్వరరావు, ఆలి తదితరులు పాల్గొన్నారు.

మీరూ స్పందించండి

మీరు ఎదుర్కొంటున్న సామాజిక సమస్యలపై స్పందించండి. యంత్రాంగం దృష్టికి తీసుకెళ్లేందుకు 'ఈనాడు' వేదికగా నిలుస్తుంది. మీరు చేయాల్సిందల్లా సమస్యను ఫొటో తీసి, పరిస్థితిని క్లుప్తంగా వివరించి వాట్సప్ ద్వారా మీ పేరుతో సహా పంపడమే

వాట్సప్ నంబరు: 8008883217



(నిన్నటివి): టమాటా: రూ.10, బీరకాయ 34, దోసకాయలు 27, వంకాయలు 26, దొండకాయలు 24, బెండకాయలు 30, పచ్చిమిర్చి 26, క్యాబేజీ 24, గోరుచిక్కుళ్లు 45, చిక్కుళ్లు 40, కాకర 30, బంగాళాదుంపలు 26, క్యారెట్ 40, బీట్రూట్ 32, కాలిఫ్లవర్ 34, ఉల్లి 30, సొరకాయ 12, కూర అరటి 5, మునగకాయ 8 రూపాయలు

చిలకలూరిపేట

రాష్ట్రాభివృద్ధే ముఖ్యమంత్రి లక్ష్యం



చిన్నారికి పోషకాహారం తినిపిస్తున్న మంత్రి పుల్లారావు



సభా ప్రాంగణం ముందు ఆకట్టుకున్న రంగవల్లి

గోవిందపురం(చిలకలూరిపేట గ్రామీణ) న్యూస్‌టుడే: కష్టాల్లో ఉన్న రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపించేందుకు 67 ఏళ్ల వయస్సులోనూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నిద్రాహారాలు మాని పని చేస్తున్నారు.... ప్రజలంతా సంతోషంగా ఉండాలన్నదే ఆయన లక్ష్యం. ఇంత చేస్తున్న ముఖ్యమంత్రికి ప్రజలంతా అండగా నిలవాలని మంత్రి ప్రత్తిపాటి పుల్లారావు కోరారు. మండలంలోని గోవిందపురం జన్మభూమి-మాఊరు గ్రామసభలో శనివారం మంత్రి మాట్లాడుతూ ఒకసారి ఓటు వేస్తే ఐదు సంవత్సరాలు మీరడిగిన పనులన్నీ చేస్తున్నాం. ఉదయం నుంచి సాయంత్రం వరకు తీరిక లేకుండా తిరుగుతూ ప్రజల సంక్షేమమే లక్ష్యంగా పని చేస్తున్నామన్నారు. రైతుల రుణమాఫీ ప్రభుత్వం అనుకున్న ప్రకారం అందరి బ్యాంకు ఖాతాల్లో వేస్తుందన్నారు. డబ్బులు లేక కొంత ఆలస్యమవుతుందని రైతులు ఎవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు. నాలుగు, ఐదు విడతల్లో కూడా 10 శాతం వడ్డీతో కలిపి రైతుల ఖాతాల్లో జమచేస్తామన్నారు. త్వరలో తితిదే ఆధ్వర్యంలో మోకాళ్ల శస్త్రచికిత్స కోసం ప్రత్యేక శిబిరాలు చిలకలూరిపేటలో స్వర్ణాంధ్ర ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేస్తున్నామన్నారు. రూ.13.03 కోట్లతో గ్రామాన్ని అభివృద్ధి పథంలో నడిపించిన ఎంపీటీసీ సభ్యులు గుత్తా వెంకటేశ్వర్లును అభినందించారు. ఎమ్మెల్సీ ఫిలిప్ మాట్లాడుతూ రానున్న ఎన్నికల్లో తెదేపా ప్రభుత్వానికి ప్రజలంతా మద్దతునివ్వాలని ఆకాంక్షించారు. ముందుగా ఉపాధి పనుల ఫొటో ఎగ్జిబిషన్‌ను మంత్రి ప్రత్తిపాటి తిలకించారు. చిన్నారికి పోషకాహారం తినిపించారు. కార్యక్రమంలో ఆర్డీవో రవీంద్ర, ఐసీడీఎస్ పీడీ సుఖజీవన్ బాబు, నోడల్ అధికారి బాబురావు, ఉద్యాన విశ్వవిద్యాలయం పాలక మండలి సభ్యులు పోపూరి శివరామకృష్ణ, గ్రామ సర్పంచి కాశీ లక్ష్మి, సొసైటీ మాజీ అధ్యక్షులు హనుమయ్య, ఎంపీపీ యలగాల సాంబయ్య, జడ్పీటీసీ సభ్యురాలు రాయిపూడి సుజ్ఞానమ్మ పాల్గొన్నారు.

ఎన్నికల్లోపు సమస్యల పరిష్కారం

చిలకలూరిపేట పట్టణం, న్యూస్‌టుడే: వచ్చే ఎన్నికల్లోపు సమస్యలు లేని పట్టణంగా చిలకలూరిపేటను తీర్చిదిద్దుతామని మంత్రి ప్రత్తిపాటి పుల్లారావు అన్నారు. స్థానిక గాంధీపేటలోని చైతన్య లిటిల్స్ క్రీడా మైదానంలో శనివారం 18, 19, 20 వార్డులకు సంబంధించిన జన్మభూమి- మాఊరు కార్యక్రమం జరిగింది. సమావేశంలో మంత్రి మాట్లాడుతూ ప్రస్తుతం జరుగుతున్న జన్మభూమి కార్యక్రమాల్లో సమస్యలు తెలియజేస్తే ప్రాధాన్య క్రమంలో పరిష్కరిస్తారన్నారు. పట్టణంలో రూ.750 కోట్లతో అభివృద్ధి పనులు జరుగుతున్నాయన్నారు. స్టేడియం, స్విమ్మింగ్‌పూల్, షాదీఖానాలు, కమ్యూనిటీ భవనాలు కూడా నిర్మిస్తున్నామన్నారు. మధ్యలో ఆగిన రాజీవ్ గృహకల్ప ఇళ్లను కూడా రూ.6 కోట్ల నిధులతో పనులు పూర్తి చేశామన్నారు. ఈనెల 23న ప్రారంభోత్సవ కార్యక్రమం కూడా ఉందని తెలిపారు. 18, 19, 20 వార్డుల కౌన్సిలర్లు కొత్త కుమారి, తిరుమలరావు, ఆరీఫాలు ప్రసంగించినవారిలో ఉన్నారు. జన్మభూమి సందర్భంగా సభాస్థలి ముందు తీర్చిదిద్దిన రంగవల్లులు ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో జన్మభూమి కార్యక్రమ నియోజకవర్గ ప్రత్యేక అధికారి హేమమని వెంకటప్ప, కమిషనర్ నామా కనకారావు, మార్కెట్‌యార్డు ఛైర్మన్ విడదల లక్ష్మీనారాయణ, పట్టణ అధ్యక్ష, కార్యదర్శులు రాజేష్‌నాయుడు, సమద్‌ఖాన్, తెదేపా నాయకులు ఎస్‌కే కరిముల్లా, గంజి మోహన్, భాజపా జిల్లా మాజీ అధ్యక్షుడు పూర్ణచంద్రరావు పాల్గొన్నారు.



చిలకలూరిపేట సభలో మాట్లాడుతున్న మంత్రి ప్రత్తిపాటి

జన్మభూమి సభలో మంత్రి ప్రత్తిపాటి

గంగన్నపాలెంలో..

గంగన్నపాలెం(చిలకలూరిపేట గ్రామీణ) న్యూస్‌టుడే: ప్రభుత్వ పథకాలను అందరూ సద్వినియోగం చేసుకోవాలని జడ్పీటీసీ సభ్యురాలు రాయిపూడి సుజ్ఞానమ్మ కోరారు. మండలంలోని గంగన్నపాలెం గ్రామంలో శనివారం జరిగిన జన్మభూమి మా ఊరు కార్యక్రమంలో ఆమె పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా అర్హులైన వారికి రేషన్‌కార్డులు, పింఛన్లు, విద్యార్థులకు ఉపకార వేతనాలు పంపిణీ చేశారు. ఆటల పోటీలలో విద్యార్థులకు, ముగ్గుల, వంటల పోటీలలో విజేతలైన మహిళలకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో ఈవోపీఆర్డీ హేమలతాదేవి, ఎంఈవో కె.లక్ష్మి, గ్రామ సర్పంచి మన్నవ నళిని, ఎంపీటీసీ సభ్యురాలు కె.భారతి, గ్రామ పెద్దలు బోడి రామసుబ్బారావు, ఉమ, పద్మాకర్, సాంబశివరావు, సాంబయ్య పాల్గొన్నారు.

అంగన్‌వాడీ భవనానికి స్థలం విరాళం

కొత్తపాలెం(యడ్లపాడు), న్యూస్‌టుడే : మండలంలోని కొత్తపాలెంలో శనివారం తహశీల్దార్ రాగి రామాంజనేయులు అధ్యక్షతన జన్మభూమి-మా ఊరు కార్యక్రమం నిర్వహించారు. జన్మభూమి సభలో గ్రామానికి చెందిన మద్దిబోయిన సాంబయ్య జ్ఞాపకార్థం వారి కుమారులు దుర్గారావు, రాముడు, కనకారావు గ్రామంలో అంగన్‌వాడీ భవన నిర్మాణానికి మూడు సెంట్లు స్థలాన్ని వితరణ చేస్తామని సభాముఖంగా తహశీల్దార్‌కు రాతపూర్వక ధ్రువపత్రాన్ని అందించారు. గ్రామంలో చాలా కాలం నుండి రక్షిత నీటి సమస్య ఉందని, దాసరిచెరువును అభివృద్ధి చేసి దాని నుంచి పైపుల ద్వారా ట్యాంకుకు ఎక్కించాలని సర్పంచి గోళ్లమూడి శారద, మాజీ సర్పంచి కాకాని అంకారావు అర్జీ అందజేశారు. సభలో ఎంపీపీ పిల్లి స్టీఫెన్ కురుణాకర్, మండల తెదేపా అధ్యక్షుడు ముద్దన నాగేశ్వరరావు, పార్టీ నాయకులు కాకాని మాధవరావు, దుర్గారావు పాల్గొన్నారు.



బహుమతి అందజేస్తున్న జడ్పీటీసీ సభ్యురాలు సుజ్ఞానమ్మ

గ్రామాభివృద్ధికి చేయూత

ఎండుగుంపాలెం, బుక్కాపురం (నాదెండ్ల), న్యూస్‌టుడే : జన్మనిచ్చిన గ్రామాలను అన్ని రంగాల్లో అభివృద్ధి చేసేందుకు దాతలు చేయూతనందించాలని ప్రత్యేకాధికారి సుబ్బారెడ్డి సూచించారు. మండల పరిధిలోని ఎండుగుంపాలెం, బుక్కాపురం పంచాయతీలల్లో 'జన్మభూమి-మా ఊరు' కార్యక్రమాన్ని శనివారం నిర్వహించారు. ఎండుగుంపాలెం ప్రాథమిక పాఠశాలకు ఉపాధ్యాయులను నియమించేందుకు చర్య తీసుకోవాలని పరిశీలకురాలు హేమ మునివెంకటప్పకు విద్యార్థులు వినతి పత్రం అందజేశారు. కార్యక్రమంలో సర్పంచి శ్రీనివాసరావు, ఎంపీటీసీ సభ్యురాలు కుముద్వతి, ఏవో సునీల్‌కుమార్, ఎంఈవో ఆంజనేయులు, ఏఈలు బాబురావు, శ్రీనివాసరావు, వెలుగు ఏపీఎంవో ప్రియదర్శిని, ఉపాధి ఏపీవో పుష్పరాజు పాల్గొన్నారు.



ఎండుగుంపాలెంలో పరిశీలకురాలు హేమముని వెంకటప్పకు వినతిపత్రం అందజేస్తున్న విద్యార్థులు

ప్రభుత్వ రుణం తీర్చుకోండి ...

కారుచోల(యడ్లపాడు), న్యూస్‌టుడే : నియోజకవర్గాన్ని పెద్దఎత్తున అభివృద్ధి చేయడం ద్వారా ప్రజల రుణం తీర్చుకుంటున్నట్లు మంత్రి ప్రత్తిపాటి పుల్లారావు అన్నారు. మండలంలోని కారుచోల గ్రామంలో శనివారం జన్మభూమి-మా ఊరు కార్యక్రమం నిర్వహించారు. సభలో ఆయన మాట్లాడుతూ కారుచోల గ్రామంలో మూడేళ్లలో రూ.9 కోట్లతో అభివృద్ధి పనులు చేశామన్నారు. తాము పడుతున్న కష్టానికి 2019లో ఓట్ల రూపంలో ప్రభుత్వ రుణం తీర్చుకోవాలని కోరారు. ముందుగా స్థానిక యూపీ పాఠశాలలో ప్రవాసాంధ్రులు కోమటి జయరాం, ఆలోకం శ్రీరామ్ రూ.2 లక్షల వితరణతో ఏర్పాటుచేసిన డిజిటల్ తరగతి గదిని ప్రారంభించారు. కార్యక్రమంలో ఎమ్మెల్యే రావెల కిషోర్‌బాబు, సర్పంచి సయ్యద్ ముంతాజ్ పాల్గొన్నారు.



డిజిటల్ తరగతి గదిని ప్రారంభిస్తున్న మంత్రి ప్రత్తిపాటి

పేటలో చెంబుకు శవయాత్ర



ప్రదర్శనలో అధికారులు, విద్యార్థులు

చిలకలూరిపేట పట్టణం, న్యూస్‌టుడే: బహిరంగ మల, మూత్ర విసర్జన రహిత పట్టణంగా చిలకలూరిపేట గుర్తింపు పొందిందని పురపాలకసంఘ కమిషనర్ నామా కనకారావు పేర్కొన్నారు. పట్టణంలో చెంబుకు శవయాత్ర కార్యక్రమాన్ని శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పట్టణంలో అన్ని గృహాలకు కూడా మరుగుదొడ్లను నిర్మించామని, వాటిని ఉపయోగించుకోవాలన్నారు. బహిరంగ మూత్ర, మల విసర్జన చేసేవారికి అపరాధ రుసుం విధించడం జరుగుతుందన్నారు. అనంతరం చెంబులను పాడి మీద పెట్టి పట్టణంలోని ప్రధాన కూడళ్లలో ఊరేగించారు. కార్యక్రమంలో మార్కెట్‌యార్డు ఛైర్మన్ విడదల లక్ష్మీనారాయణ, పురపాలకసంఘ డీఈ శ్రీనివాసరెడ్డి, పారిశుద్ధ్య అధికారి ఎ.రామచంద్రరావు, పురపాలకసంఘ ఉన్నత పాఠశాల సమన్వయకర్త తిరుపతిస్వామి, ఇమ్మానియేల్, ఆర్‌వీఎస్‌సీవీఎస్, బీఆర్‌ఐజీ పాఠశాలల విద్యార్థులు పాల్గొన్నారు.

'హంతకులను కఠినంగా శిక్షించాలి'

చిలకలూరిపేట పట్టణం, న్యూస్‌టుడే: రాజమహేంద్రవరంలో నూరాని మసీదులో మౌజన్‌గా పనిచేస్తున్న సయ్యద్ ఫారుఖ్‌ను హత్య చేసినవారిని కఠినంగా శిక్షించాలని మూమెంట్ ఫర్ పీస్ అండ్ జస్టిస్(ఎంపీజే) జిల్లా కన్వీనర్ షేక్ నాగూర్‌వలి అహ్మద్ కోరారు. ఈ సంఘనటతో ముస్లింలకు రక్షణ లేకుండా పోతుందన్నారు. హత్య చేసిన వారిని చట్టప్రకారం చర్యలు తీసుకుంటే భవిష్యత్తులో ఇలాంటివి పునరావృతం కాకుండా ఉంటాయన్నారు. హత్య సంఘటనను ఖండిస్తూ శనివారం పట్టణంలోని మక్కా, మదీనా, ఆహలేహదీస్, అనివ్టియా మసీదుల్లో సంతకాల సేకరణ చేపట్టారు. అనంతరం పలు పార్టీల నాయకులను కలిసి వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో ఎంపీజే కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

'న్యాయం జరిగే వరకు పోరాడతాం'



పట్టాదారు పాసు పుస్తకాలు చూపిస్తున్న కుష్ఠువ్యాధిగ్రస్థులు

చెంఘీజ్‌ఖాన్‌పేట(యడ్లపాడు), న్యూస్‌టుడే: మండలంలోని చెంఘీజ్‌ఖాన్‌పేట పంచాయతీ పరిధిలో ఉన్న లెప్రసీ కాలనీవాసులు ఆందోళన వ్యక్తంచేస్తున్నారు. తొమ్మిదేళ్ల కిందట తమ జీవనోపాధికి సాగుభూమి పట్టాలు ఇచ్చి ఇంతవరకు భూములు అప్పగించకపోవడంతో కాలనీ వాసులంతా శనివారం తమకు పంపిణీ చేసిన సర్వే నంబరు భూమిలోకి వెళ్లారు. న్యాయం జరిగేవరకు అక్కడే ఉంటామని స్పష్టం చేశారు. సోమవారం నాటికి అధికారులు తమ స్థలాలను అప్పగించకుంటే తామే స్వాధీనం చేసుకుంటామని హెచ్చరిస్తున్నారు.

పేద మహిళకు గ్యాస్ కనెక్షన్ అందజేత

చిలకలూరిపేట పట్టణం, న్యూస్‌టుడే: ఇన్నర్‌వీల్ క్లబ్ ఆధ్వర్యంలో స్థానిక కళామందిర్‌సెంటర్‌కు చెందిన పేద మహిళకు రూ.5వేల విలువచేసే గ్యాస్ కనెక్షన్‌ను శనివారం ఉచితంగా అందజేశారు. క్లబ్ సభ్యురాలు మండవ పద్మావతి కుమారుడు హర్షిత పుట్టినరోజును పురస్కరించుకుని ఈ సాయం చేశారు. క్లబ్ అధ్యక్షురాలు శోభారాణి, సభ్యులు దండా రమాదేవి, పద్మావతి తదితరులు పాల్గొన్నారు.

గురజాల

నేడు వేమవరంలో ముగ్గుల పోటీలు

వేమవరం (మాచవరం), న్యూస్‌టుడే : సంక్రాంతి పండుగ పురస్కరించుకొని ఏటా నిర్వహించే ముగ్గుల పోటీలను ఈ ఏడాది ఆదివారం వేమవరంలో నిర్వహిస్తున్నట్లు విప్రో డిస్ట్రిబ్యూటర్ చిట్టిప్రోలు గురవయ్య తెలిపారు. పోటీల్లో గెలుపొందిన మహిళలకు బహుమతులు అందజేస్తామని చెప్పారు.

చుక్కల భూములకు..
చక్కని పరిష్కారం

శనివారం నియోజకవర్గంలోని అన్ని మండలాల్లోని గ్రామాల్లో జన్మభూమి సభలు జరిగాయి. ప్రధానాంశం భూముల సమస్యలు, పరిష్కారం.. ఈ అంశంపై సమస్యలున్న వారిపై పలు చోట్ల అర్జీలు స్వీకరించారు. పట్టా భూములకు చక్కని పరిష్కారం ప్రభుత్వం చూపుతోందని అధికారులు వివరించారు.

పాసుపుస్తకాలకు రిజిస్ట్రేషన్ తప్పనిసరి

'జన్మభూమి-మాఊరు'లో అధికారులు

తురకపాలెం, గోవిందాపురం (మాచవరం), న్యూస్‌టుడే : ప్రభుత్వం చుక్కల భూములకు చక్కని పరిష్కారం చూపిస్తోందని, 12ఏళ్ల క్రితం నుంచి రిజిస్ట్రేషన్ జరిగి ఉంటే ఆ భూములను పట్టాలుగా మారుస్తామని తహశీల్దారు తుపాకుల మస్తాన్ తెలిపారు. శనివారం ఐదోరోజు 'జన్మభూమి-మాఊరు' కార్యక్రమాన్ని తురకపాలెం, గోవిందాపురంలో నిర్వహించారు. ఈ సందర్భంగా తురకపాలెం గ్రామసభలో తహశీల్దారు మాట్లాడుతూ.. తండ్రి నుంచి సంక్రమించే భూములను భాగ పంపిణీ కింద రిజిస్ట్రేషన్ చేయించుకోవాలని సూచించారు. అగ్రిమెంట్లు, ఏ పత్రాలు లేకుండా పట్టాదారు పాసు పుస్తకాలు ఇవ్వాలంటే కుదరదని తేల్చి చెప్పారు. అలాంటి వారు పాసు పుస్తకానికి దరఖాస్తు చేసుకోవటం చాలా తేలికని.. ఇవ్వటమే తమకు కష్టమని స్పష్టం చేశారు. భూములు కొనుగోలు చేసిన తరువాత రిజిస్ట్రేషన్ చేయించుకోవాలని, వివాదాలు వచ్చినప్పుడు ఇబ్బంది ఉండదని వివరించారు. మార్చి, 31లోపు ప్రతి ఒక్కరు వ్యక్తిగత మరుగుదొడ్డి నిర్మించుకోవాలని, లేకుంటే ప్రభుత్వం నుంచి అందజేసే ప్రోత్సాహకాలను నిలిపివేస్తామని హెచ్చరించారు. అనంతరం పలువురు అధికారులు, సిబ్బంది తమ శాఖల ప్రగతి గురించి వివరించారు. మౌలిక సదుపాయాలపై చర్చ నిర్వహించారు. ఆయా గ్రామాల్లో ప్రజలు పింఛన్లు, రేషన్‌కార్డులు, పక్కా ఇళ్లు, తదితర వాటికి దాదాపు 149 అర్జీలు అందజేశారు. కార్యక్రమంలో సర్పంచులు షేక్ మాబువలి, షేక్ మాబుసుభాని, ప్రత్యేకాధికారి ఎన్‌బీఆర్ పాల్, ఎంపీడీవో దాసరి రాంబాబు, డీఈ సుబ్రమణ్యం, డీఐ విజయకుమార్, మార్కెట్ యార్డు ఉపాధ్యక్షుడు కొల్లి కృష్ణమూర్తి, తెదేపా మండల కన్వీనర్ గడిపూడి వెంకటేశ్వర్లు, అసాన్‌వలి, అల్లావుద్దీన్, జువ్వెనబోయిన వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.


తురకపాలెం : మాట్లాడుతున్న తహశీల్దారు

మీ తీరు మార్చుకోరా...

బ్రాహ్మణపల్లి (పిడుగురాళ్ల గ్రామీణ), న్యూస్‌టుడే: 'జన్మభూమి- మా ఊరు' గ్రామసభల్లో ప్రభుత్వ పథకాలను గ్రామస్థులకు వివరించేందుకు ప్రభుత్వం ఇటీవల వెలుగు ఆధ్వర్యంలో సాధికార మిత్రలకు ప్రత్యేక శిక్షణ ఇచ్చింది. అయితే పిడుగురాళ్ల మండలంలో జరుగుతున్న 'జన్మభూమి' కార్యక్రమాలకు వెలుగు సిబ్బంది గైర్హాజరు అవుతుండటంతో శనివారం బ్రాహ్మణపల్లిలో జరిగిన గ్రామసభలో ఎంపీడీవో వెలుగు సిబ్బందిపై ఆగ్రహం వ్యక్తం చేశారు. వెలుగు సిబ్బంది ఎక్కడా అని ఎంపీడీవో ప్రశ్నించగా, వారు రాలేదనడంతో ఆయన మండిపడ్డారు. '11 గంటలు దాటినా వివిధ శాఖల అధికారులు గ్రామసభకు రాకపోవడమేంటీ మీ తీరు మార్చుకోరా..?' అంటూ అసహనం వ్యక్తం చేశారు. శనివారం బ్రాహ్మణపల్లిలో జరిగిన జన్మభూమి గ్రామసభకు ప్రత్యేకాధికారి ఆనంద్‌బాబు, మధు హాజరయ్యారు. రాష్ట్రాన్ని అవినీతి రహితంగా తీర్చిదిద్దడానికి ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రభుత్వం కృషి చేస్తుందని ఎంపీపీ చింతలపూడి చంద్రమ్మ గ్రామసభలో పాల్గొని మట్లాడారు. జన్మభూమి ప్రజా సమస్యల పరిష్కార వేదికగా ఉపయోగపడుతుందని, గ్రామస్థులు ఉపయోగించుకోవాలని సర్పంచి యక్కల పుల్లారావు అన్నారు. ప్రతి కుటుంబానికి రెండు పింఛన్లు ఇచ్చే ఆలోచనలో ప్రభుత్వం ఉందన్నారు. కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.


పాటపాడుతున్న విద్యార్థులు వెనుక ఎంపీపీ, ఎంపీడీవో

జవాబుదారీగా వ్యవహరించాలి

కామేపల్లి : ప్రభుత్వం ఎంతో ప్రతిష్ఠాత్మకంగా నిర్వహిస్తున్న 'జన్మభూమి- మా ఊరు' కార్యక్రమాన్ని అందరూ సద్వినియోగం చేసుకోవాలని తహశీల్దారు రవిబాబు అన్నారు. మండల పరిధిలోని కామేపల్లిలో శనివారం జన్మభూమి నిర్వహించారు. ఈ సందర్భంగా తహశీల్దారు మాట్లాడుతూ గ్రామాల్లో వచ్చిన దరఖాస్తులను అధికారులు జవాబుదారీగా వ్యవహరించి పరిష్కరించాలన్నారు. దేవాదాయశాఖ సిబ్బంది ఎవరూ గ్రామసభకు హాజరుకాకపోవడంతో ఆయన అసహనం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా అంగన్‌వాడీ పాఠశాలలో చిన్నారుల ఆటలు, పాటలు, నాటికలు అధికారులను, గ్రామస్థులను ఆకట్టుకున్నాయి. ఎస్సీ, ఎస్టీ, బీసీ కార్పొరేషన్ల రుణాలను లబ్ధిదారులకు సర్పంచి పిట్టల వెంకాయమ్మ, ఎంపీటీసీ సభ్యులు కోరుముట్ల ఆంజనేయులు అందజేశారు. గర్భిణులకు సీమంతం, చిన్నారులకు అన్నప్రాసన చేశారు. కొత్తగా మంజూరైన పింఛన్లు, రేషన్‌కార్డులను అర్హులకు అందజేశారు. కార్యక్రమంలో వ్యవసాయాధికారి సి. హెచ్. ఆదినారాయణ, ఎంఈవో మల్లికార్జునశర్మ, వీఆర్వో హేమ, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.


కామేపల్లి గ్రామసభలో మాట్లాడుతున్న తహశీల్దారు రవిబాబు

గ్రామసభలు వినియోగించుకోండి

దైద (గురజాల), న్యూస్‌టుడే : జన్మభూమి మా ఊరు గ్రామ సభలను వినియోగించుకోవాలని గురజాల మండల ప్రత్యేక అధికారి రవిబాబు కోరారు. గురజాల మండలం దైదలో జన్మభూమి గ్రామసభ జరిగింది. దీనిలో ప్రతి అధికారి పాల్గొని తమ శాఖ ద్వారా అమలవుతున్న ప్రభుత్వ పథకాలను గురించి వివరిస్తారని తెలిపారు. ప్రజలు పథకాల గురించి తెలుసుకొని దరఖాస్తు చేసుకునే మంచి అవకాశం కల్పిస్తుందని వివరించారు. సాంఘిక సంక్షేమ శాఖ, వ్యవసాయశాఖ, ఐ. సి. డి. ఎస్. శాఖల పరిధిలో అందుతున్న పథకాలను వినియోగించుకోవాలని తెలిపారు. గ్రామానికి చెందిన ముక్కపాటి వెంకటేశ్వర్లు మంచినీటి సమస్యను, పశువైద్యుల గురించి అర్జీల రూపంలో అందచేసి సమస్యలను పరిష్కారం చేయాలని కోరారు. సభలో సర్పంచి కడియం శాంతమ్మ, ప్రధానోపాధ్యాయురాలు బి. రమణ, ఎంఈవో జి. వెంకటేశ్వర్లు, విద్యుత్తు శాఖ ఎ. ఇ. మస్తాన్‌వలి, పంచాయతీరాజ్ ఎ. ఇ. కోటేశ్వరరావు, సూపరింటిండెంట్ ఆంజనేయసూరి, ఉప సర్పంచి ఎల్. సాంబనాయక్ తదితరులు పాల్గొన్నారు.

ప్రతి ఒక్కరూ మరుగుదొడ్డిని నిర్మించుకోవాలి

పిడుగురాళ్ల, న్యూస్‌టుడే : ప్రతి ఒక్కరూ మరుగుదొడ్డిని నిర్మించుకోవాలని మార్కెటింగ్‌శాఖ కమిషనర్, జన్మభూమి-మాఊరు నియోజకవర్గం ఇన్‌ఛార్జి శామ్యూల్ ఆనంద్‌కుమార్ చెప్పారు. శనివారం పట్టణంలోని 13,14,15,16వ వార్డుల్లో జన్మభూమి-మాఊరు కార్యక్రమం జరిగింది. దీనికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ రాష్ట్రంలో అభివృద్ధి కార్యక్రమాలు బాగా జరుగుతున్నాయని చెప్పారు. సంక్షేమ పథకాలు పేదలకు అందేలా సీఎం కృషి చేస్తున్నారని తెలిపారు. సమావేశంలో ఆర్డీవో ఇ. మురళీ, పురపాలకసంఘం అధ్యక్షురాలు భవనాసి హైమావతి, ఉపాధ్యక్షుడు అద్దంకి రత్నాకరరావు, కమిషనరు కె. శివరామిరెడ్డి, కౌన్సిలర్లు పులి భూలక్ష్మి, మందా డానియేలు, సయ్యద్ అమీర్‌అలీ, గొంట్ల శ్రీనివాసరావు, డి. ఇ ఎర్రినాయుడు, టి. పి. ఎస్. సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న రవిబాబు

సీపీఎస్ జిల్లా నేతకు సన్మానం

నారాయణపురం (దాచేపల్లి), న్యూస్‌టుడే : సీపీఎస్ జిల్లా ఆర్థిక కార్యదర్శిగా ఇటీవల నియమితులైన గామాలపాడు ప్రాథమికోన్నత పాఠశాల ఉపాధ్యాయుడు మందా రాజశేఖర్‌ను ఎస్టీయూ మండల శాఖ నేతలు శనివారం ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా స్థానిక సీపీఐ కల్యాణ మండపంలో అభినందన సభ ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో చెట్టిపోగు ఏసురత్నం, ఆడెపు రాజేష్, మునగా లక్ష్మీనారాయణ, మాదగాని కోటేశ్వరరావు, రాములు, జానీబాష తదితరులు మాట్లాడారు. అనంతరం రాజశేఖర్‌ను ఘనంగా సన్మానించారు.

ముత్యాలంపాడు గ్రామసభ రసాభాస

★ ఎంపీపీ, జడ్పీటీసీ సభ్యుల వాగ్వాదం

★ జన్మభూమిని బహిష్కరించిన జడ్పీటీసీ సభ్యుడు

ముత్యాలంపాడు, సారంగపల్లి అగ్రహారం (దాచేపల్లి), న్యూస్‌టుడే : మండలంలోని ముత్యాలంపాడు, సారంగపల్లి అగ్రహారం గ్రామాల్లో శనివారం 'జన్మభూమి మా ఊరు' గ్రామసభలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలకు సర్పంచులు పాలడగు చినజానేష్, బచ్చు లక్ష్మీకుమారి అధ్యక్షత వహించారు. ముత్యాలంపాడు గ్రామసభ రసాభాస అయ్యింది. అధికార, ప్రతిపక్ష నేతల మధ్య మాటల తూటాలు పేలాయి. ఎంపీపీ, జడ్పీటీసీ సభ్యుని మధ్య తీవ్ర వాగ్వాదం చోటుచేసుకుంది. దీనిలో భాగంగానే జడ్పీటీసీ సభ్యుడు మూలగొండ్ల ప్రకాష్‌రెడ్డి మాట్లాడుతూ మండలంలో జరుగుతున్న గ్రామ సభలకు తనకు చెప్పలేదని , ముత్యాలంపాడు సర్పంచి జానేష్, కార్యదర్శి నాగెండ్ల రత్నం ఆహ్వానించడంతో వచ్చినట్లు చెప్పారు. గ్రామాభివృద్ధిపై అధికార పార్టీ నేతలు వివక్ష చూపుతున్నట్లు ఆరోపించారు. పింఛన్లు, రేషన్‌కార్డుల మంజూరులో పక్షపాతం చూపుతున్నారని ఆరోపించారు. దాంతో గ్రామసభను బహిష్కరిస్తున్నట్లు ప్రకటించారు. దీనిపై ఎంపీపీ అంబటి నవకుమార్ జోక్యం చేసుకొని మాట్లాడుతూ జడ్పీటీసీ సభ్యుడు చేసిన ఆరోపణలను తీవ్రంగా ఖండించారు. పార్టీలకు అతీతంగా గ్రామంలో అభివృద్ధి పనులు చేస్తున్నట్లు వివరించారు. దానికి ప్రతిపక్ష నేతలే అడ్డుతగులుతున్నట్లు చెప్పారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ పింఛన్లు, రేషన్‌కార్డులు ఇస్తున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఇద్దరి మధ్య తీవ్ర స్థాయిలో వాగ్వాదం చోటుచేసుకుంది. ఒకదశలో ఆ నేతలు బాహాబాహి తలపడే పరిస్థితి చోటుచేసుకుంది. అంతలోనే పోలీసులు, అధికారులు జోక్యం చేసుకొని అతికష్టం మీద ఇద్దరికీ సర్ది చెప్పారు. దాంతో సభలో వాగ్వాదం ముగిసింది. ఆ తర్వాత అధికారులు యథావిధిగా గ్రామసభను నడిపించారు. గ్రామస్థుల సహకారంతో అంగన్‌వాడీ కేంద్రాల కార్యకర్తలు స్థానిక గర్భిణులకు సీమంతాలు చేశారు. రేషన్‌కార్డులు, ఉపకార వేతనాలు, గ్యాస్ కనెక్షన్లు, చంద్రన్నబీమా నగదు పంపిణీ చేశారు. కార్యక్రమాల్లో తహశీల్దార్ దేవిశెట్టి మల్లికార్జునరావు, ఎంపీడీవో కృష్ణకుమారి, స్థానిక నేతలు వేల్పుల సైదారెడ్డి, కొప్పుల చౌదరరెడ్డితో పాటు అన్ని శాఖల అధికారులు పాల్గొన్నారు.


ఎంపీపీ నవకుమార్ జడ్పీటీసీ సుభ్యుడు ప్రకాష్‌రెడ్డిల వాగ్వాదం

సీపీఎస్ విధానం రద్దు కోరుతూ వినతి

ముత్యాలంపాడు (దాచేపల్లి), న్యూస్‌టుడే : సీపీఎస్ విధానాన్ని రద్దు చేయాలని ఉపాధ్యాయులు ప్రభుత్వాన్ని కోరారు. ఈ మేరకు శనివారం తహశీల్దార్ దేవిశెట్టి మల్లికార్జునరావుకు ముత్యాలంపాడు ప్రాథమికోన్నత పాఠశాల ఉపాధ్యాయులు వినతిపత్రం అందజేశారు. దాని స్థానంలో పాత పింఛను విధానాన్ని అమలు చేయాలని విన్నవించారు. కార్యక్రమంలో ఆ సంఘ అధ్యక్షుడు ఆడెపు రాజేష్, ఉపాధ్యాయులు శ్యాంకుమారి, శ్రీనివాసరెడ్డి, అజయ్, అనంత, పద్మ, విజయ, శాంతకుమారి తదితరులు పాల్గొన్నారు. సీపీఎస్ అధ్యక్షునిగా ఎన్నికైన రాజేష్‌ను తొలుత పాఠశాల ఉపాధ్యాయులు ఘనంగా సన్మానించారు.

గురజాల, న్యూస్‌టుడే : సీపీఎస్ విధానాన్ని రద్దు చేసి పాత పింఛన్ విధానాన్నే అమలు చేయాలని కోరుతూ పింఛన్ సాధన సమితి ఆధ్వర్యంలో 9న భారీ ప్రదర్శన నిర్వహిస్తామని నాయకులు అన్నారు. స్థానిక ఎన్. జి. ఒ. హోమ్‌లో సమావేశమై ఈ నిర్ణయం తీసుకున్నారు. అనంతరం ఆర్డీవోకు వినతి పత్రం అందిస్తామని తెలిపారు. గురజాల, కారంపూడి, దాచేపల్లి, రెంటచింతల మండలాల నుంచి అన్ని శాఖల ప్రభుత్వ ఉద్యోగులు హాజరు కావాలని కోరారు. పింఛన్ సాధన సమితి కన్వీనర్‌గా అల్లం శ్రీనివాసరావు, సభ్యులుగా స్వర్ణ శ్రీనివాసరావు, మోషే, పోట్ల నరసింహారావు, ఎం. సైదారావు, బి. పూర్ణచంద్రరావులను ఎన్నుకున్నారు.

గురజాల

నేడు చిన్నపిల్లల ఉచిత వైద్య శిబిరం

పిన్నెల్లి (మాచవరం), న్యూస్‌టుడే : పిడుగురాళ్ల పట్టణానికి చెందిన వున్నం ఆసుపత్రి ఆధ్వర్యంలో ఆదివారం పిన్నెల్లి ప్రధాన ప్రాథమిక పాఠశాలలో చిన్న పిల్లలకు ఉచిత వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు వైద్యులు వున్నం నాగ మల్లికార్జునరావు తెలిపారు. 0-14 ఏళ్ల లోపు చిన్నారులకు పరీక్షలు నిర్వహించి మందులు అందిస్తామని చెప్పారు. ఈ అవకాశాన్ని పిన్నెల్లి, రామచంద్రాపురం పరిసర ప్రజలు వినియోగించుకోవాలని కోరారు.



ఛాత్రోపాధ్యాయుల సామాజిక సేవ

నడికూడి (దాచేపల్లి), న్యూస్‌టుడే : దాచేపల్లి మండలం నడికూడి మేజరు పంచాయతీ ఇరికేపల్లిలోని మూడు కళాశాలల్లోని ఉపాధ్యాయ విద్యార్థులు తమ చదువుతో పాటు సామాజిక సేవల్లో ముందున్నారు. దాదాపు 20 ఏళ్ల కితం ఇక్కడ హిందీ పండిట్ శిక్షణ కళాశాలను ఏర్పాటు చేశారు. అదే ప్రాంగణంలో ఏడేళ్ల క్రితం పల్నాడు బీఈడీ కళాశాల, రెండేళ్లుగా డైట్ (టీటీసీ) కళాశాలను నెలకొల్పారు. 25 మంది అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బందితో ఈ కళాశాలలను డైరెక్టర్ కోలా శ్రీనివాసరెడ్డి, ప్రిన్సిపల్ రాధికారెడ్డి నడుపుతున్నారు. వాటి యాజమాన్యం ఆధ్వర్యంలో పదేళ్ల నుంచి ఇక్కడి విద్యార్థులు, అధ్యాపకులు వివిధ సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు.


డైట్ కళాశాల విద్యార్థులు

ప్రజా హితం కోసం..

కళాశాల ప్రాంగణంతో పాటు జంట గ్రామాల్లోని పలు కూడలి ప్రాంతాల్లో వివిధ రకాల మొక్కలు నాటుతున్నారు. పల్నాడు గ్రామాల్లోని ఆశ్రమాల్లో వృద్ధులకు ఏటా పలు సందర్భాల్లో పండ్ల పంపిణీతో పాటు అన్నదానం చేస్తున్నారు. సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేస్తూ ప్రజాహిత అంశాలపై ప్రచారం చేస్తున్నారు. దీనిలో భాగంగా మెరుగైన పారిశుద్ధ్యం కోసం వ్యక్తిగత మరుగుదొడ్లను నిర్మించుకోవాలని, భవిష్యత్తు తరాల కోసం తాగు నీటి అవసరాలను దృష్టిలో ఉంచుకొని ఇళ్లల్లో ఇంకుడు గుంతలు, పొలాల్లో సేద్యపు నీటి కుంటలను నిర్మించాలని, శ్రమదానం చేస్తూ వీధులను శుభ్రం చేసుకోవాలని, ఓటు హక్కు, దాని విలువను తెలియజేయడం, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధి పనులను సద్వినియోగం చేసుకోవాలని కోరుతున్నారు. అలాగే విద్య, వైద్యంపై మరింత అవగాహన పెంచుకోవాలని, ఎయిడ్స్ వ్యాధిని అరికట్టడం కోసం ప్రదర్శనలు, సదస్సులు పెడుతున్నారు. యోగా, ధ్యానంపై శిక్షణ తరగతులు నిర్వహిస్తున్నారు. ఈ విధంగా సమాజ హితంతో పాటు సామాజిక కార్యక్రమాలు చేస్తూ అక్కడి ఉపాధ్యాయ విద్యార్థులు ముందుకు సాగుతున్నారు. కొత్త వారికి ఆదర్శంగా నిలుస్తున్నారు.

సేవా కార్యక్రమాల్లో ముందుంటాం..



అభివృద్ధిలో పాలు పంచుకోవడం కోసం తమ వంతు బాధ్యతగా సేవా కార్యక్రమాల్లో ముందుంటాం. సమాజ హితానికి సంబంధించిన ప్రతి అంశంలో భాగస్వాములవుతాం. శ్రమదానం పనులను విస్తృతం చేస్తాం. కొంతమంది విద్యార్థులను వలంటీర్లుగా ఏర్పాటు చేసి పల్నాట జరిగే ఉత్సవాలు, శిబిరాలు, భక్తి కార్యక్రమాల్లో అవసరమైన సేవలు అందిస్తాం. ఉపాధ్యాయ వృత్తిలో రాణించడానికి అవసరమైన విధులు, బాధ్యతలను విద్యార్థులకు అలవరుస్తున్నాం. తద్వారా వారిలో సామాజిక సేవలను కూడా పెంపొందిస్తున్నాం. ఇవన్నీ భవిష్యత్తులో సైతం కొనసాగిస్తాం.

- కోలా రాధికారెడ్డి, కళాశాల ప్రిన్సిపల్

ఆకట్టుకొన్న పల్లె ముగ్గులు

ముత్యాలంపాడు (దాచేపల్లి), న్యూస్‌టుడే : సంక్రాంతి పండుగ నేపథ్యంలో మండలంలోని ముత్యాలంపాడులో విద్యార్థులు, మహిళలు ముగ్గుల పోటీలు నిర్వహించారు. స్థానిక ప్రాథమికోన్నత పాఠశాల ఉపాధ్యాయులు, అంగన్ వాడీ కేంద్రాల కార్యకర్తల ఆధ్వర్యంలో శనివారం వాటిని ఏర్పాటు చేశారు. పోటీల్లో బాలికలు, మహిళలు పాల్గొని పలు రకాల ముగ్గులు వేశారు. అందులో ముగ్గురు విజేతలతో పాటు పాల్గొన్న ప్రతి ఒక్కరికీ ప్రోత్సాహక బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో తహశీల్దార్ దేవిశెట్టి మల్లికార్జునరావు, ఎంపీడీవో కృష్ణకుమారి, ఎంఈవో శెట్టిపల్లి గోపాలరావు, ఎస్సై చల్లా సురేష్, ఏసీడీపీవో అనురాధ, కార్యదర్శి నాగెండ్ల రత్నం, ఐసీడీఎస్ విభాగం పర్యవేక్షకురాలు కొత్త ఆదిలక్ష్మి, ప్రధానోపాధ్యాయురాలు శ్యాంకుమారి తదితరులు పాల్గొన్నారు.


ఆకర్షణీయంగా ఉన్న ముగ్గు


ముగ్గులు వేస్తున్న మహిళలు

బ్రాహ్మణపల్లిలో .....

బ్రాహ్మణపల్లి (పిడుగురాళ్ల గ్రామీణ), న్యూస్‌టుడే: బ్రాహ్మణపల్లి జడ్పీ ఉన్నత పాఠశాలలో శనివారం విద్యార్థులకు ముగ్గుల పోటీలను నిర్వహించారు. సంక్రాంతి పండుగను పురస్కరించుకొని భారతీయ సంస్కృతి, సంప్రదాయాలు ఉట్టిపడేలా ప్రతి ఏటా ఈ ముగ్గుల పోటీలను పాఠశాలలో నిర్వహిస్తుంటారు. ఈ పోటీల్లో విద్యార్థినులు ఉత్సాహంగా పాల్గొని వారి ప్రతిభ చూపుతూ వివిధ రకాల ముగ్గులు వేశారు. వివిధ రంగులతో విద్యార్థినులు ఆకర్షణీయంగా వేసిన ముగ్గులు ఆకట్టుకున్నాయి. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు నాగేశ్వరరావు మాట్లాడుతూ మన సంస్కృతి, సంప్రదాయాలు విద్యార్థులు మరవకూడదని ప్రతి ఏటా పోటీలను నిర్వహించి బహుమతులు అందిస్తున్నామన్నారు. ఉపాధ్యాయులు సీతారామయ్య, ప్రసాద్, శ్యామల, రామగీత, పీఈటీ ప్రభాకార్ తదితరులు పర్యవేక్షించారు.


భోగి కుండల ముగ్గు


రంగులు అద్దుతూ..


ఆకట్టుకున్న రంగవల్లి

ఎస్.టి.యు కార్యవర్గ సభ్యులకు సత్కారం

పిడుగురాళ్ల, న్యూస్‌టుడే: కొత్తగా ఎన్నికైన ఎస్.టి.యు రాష్ట్ర, జిల్లా కార్యవర్గ సభ్యులను ఎస్.టి.యు మండలశాఖ నాయకులు పట్టణంలోని మన్నెం పుల్లారెడ్డి జడ్పీ ఉన్నత పాఠశాలలో శుక్రవారం రాత్రి సత్కరించారు. రాష్ట్ర కార్యవర్గం సభ్యునిగా ఎన్నికైన లింగిరెడ్డి వెంకట్రామిరెడ్డిని, జిల్లా ఉపాధ్యక్షునిగా ఎన్నికైన ఎస్.ఎం. ముసాను, జిల్లా అసోసియేట్ అధ్యక్షునిగా ఎన్నికైన బి. వెంకటరెడ్డిని, జిల్లా ఆర్థిక కమిటి సభ్యునిగా ఎన్నికైన పి.వి. శ్రీనివాసరావును పూలమాలలు వేసి దుశ్శాలువాతో సత్కరించారు. కార్యక్రమంలో కె. రామలింగయ్య, డి. విజయకుమార్, బి. శ్రీనివాసరావు, ఏసురత్నం, డి. దేవరత్నం, రమేష్, పి. మల్లారెడ్డి, రామశాస్త్రి, షేక్ రఫీ, సిహెచ్. శంకర నారాయణ, ఎ. శ్రీనివాసరావు బి.వి. రమాదేవిలు పాల్గొన్నారు.


సభ్యులను సత్కరించిన దృశ్యం

డంపింగ్‌యార్డు ఏర్పాటు చేయండి

గురజాల, న్యూస్‌టుడే : గురజాలలో డంపింగ్ యార్డును వెంటనే ఏర్పాటు చేయాలని జనసేన నాయకులు కోరారు. గురజాల దండివాగు సమీపంలో చెత్తపోయడంతో ఆ ప్రాంత వాసులు ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. చెరువు వద్ద నిర్మాణం చేసి అర్ధంతరంగా ఆపివేసిన డంపింగ్ యార్డును పూర్తి చేసి ప్రారంభించాలని కోరారు. నాయకులు బడిదెల శ్రీనివాసరావు, కటికం అంకారావు, పద్మం శ్రీను, షేక్ అజీజ్, చలవాది వెంకట్రామయ్య తదితరులు ఆర్డీవో కార్యాలయంలో వినతి పత్రం అందించారు.

కోరేగాం ఘటనపై ఖండన

గురజాల,న్యూస్‌టుడే : మహారాష్ట్రలోని పుణె సమీపంలోని కోరేగాం వద్ద దళితులు చేపట్టిన ర్యాలీపై జరిగిన దాడిని ఖండిస్తూ సమావేశం శనివారం గురజాలలో నిర్వహించారు. కోరేగాంలో ప్రతి ఏడాది ర్యాలీ మహర్‌ల ఆత్మగౌరవ ర్యాలీ జరుగుతుందని, కానీ ఈ సారి ర్యాలీపై దాడులు చేయడం దారుణమని వైకాపా లీగల్ సెల్ అధ్యక్షుడు కత్తి చలమరాజు, న్యాయవాది శానంపూడి వెంకటేశ్వరరెడ్డి అన్నారు. సమావేశంలో నాయకులు చల్లా కాశిబాబు, గురజాల అప్పారావు, బంకా జైనాన్‌కుమార్, కత్తి ప్రసంగి, కొమ్మునాగేంద్రం, కత్తి లూకయ్య, కత్తి ప్రసంగి తదితరులు పాల్గొన్నారు.

చంద్రన్న బీమా నగదు అందజేత

నడికూడి (దాచేపల్లి), న్యూస్‌టుడే : నడికూడి పంచాయతీ దుర్గాభవానీ కాలనీలో నల్లబోతుల గోపయ్య (32) మృతి చెందాడు. చంద్రన్నబీమా చేయించుకున్న అతనికి ప్రభుత్వం రూ.2 లక్షలు మంజూరు చేసింది. దీనిలో తొలుత మట్టి ఖర్చుల నిమిత్తం రూ.5 వేలను శనివారం అతని కుటుంబ సభ్యులకు అందజేశారు. మిగతా నగదు అతని నామినీ బ్యాంకు ఖాతాలో త్వరలో జమ అవుతాయని చెప్పారు. ఈ కార్యక్రమంలో బీమామిత్ర నాగమణి, వెలుగు విభాగం ఉద్యోగి జ్యోత్స్న తదితరులు పాల్గొన్నారు.

ఉచిత వైద్య శిబిరం

మోర్జంపాడు (మాచవరం), న్యూస్‌టుడే : మండలంలోని మోర్జంపాడుకు చెందిన జిలుగు రామకృష్ణారెడ్డి గుంటూరు నగరంలో ప్రముఖ గుండె వైద్య నిపుణులుగా స్థిరపడ్డారు. మాతృభూమికి ఎంతో కొంత సేవ చేయాలని శనివారం స్థానిక ప్రాథమిక పాఠశాలలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. వచ్చిన వారందరికీ పరీక్షలు నిర్వహించారు. 104 వాహన సిబ్బంది ఉచితంగా మందులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో గ్రామపెద్దలు పాల్గొన్నారు.

నేడు పట్టణంలో 5కే రన్

పిడుగురాళ్ల, న్యూస్‌టుడే: 'జన్మభూమి -మాఊరు'లో భాగంగా పట్టణంలోని మన్నెం పుల్లారెడ్డి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల దగ్గర నుంచి ఆదివారం ఉదయం 5కే రన్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు పురపాలకసంఘం అధ్యక్షుడు కె. శివరామిరెడ్డి చెప్పారు. దీనిలో యువకులు, విద్యార్థులు పాల్గొన్నాలని కోరారు.

జిల్లాస్థాయి పోటీల్లో విద్యార్థుల ప్రతిభ

పిడుగురాళ్ల, న్యూస్‌టుడే : పట్టణంలో భానోదయ స్కూల్ విద్యార్థులు జిల్లా అథ్లెటిక్స్ మీట్‌లో ఓవరాల్ ఛాంపియన్‌షిప్‌ను సాధించినట్లు డైరెక్టరు సిహెచ్. శివారెడ్డి చెప్పారు. శుక్రవారం గుంటూరులోని బ్రహ్మానందరెడ్డి స్టేడియంలో జిల్లాస్థాయి అథెటిక్స్ మీట్ నిర్వహించారు. ఈ పోటీల్లో అండర్-10 విభాగంలో వై. గోహిత్ 100మీటర్లు పరుగుపందెలో ప్రథమస్థానం, లాంగ్‌జంప్‌లో రెండో స్థానం సాధించారు. బాలికల విభాగంలో జి. మధువర్షిని 100 మీటర్లు పరుగుపందెంలో ద్వితీయ బహుమతి, లాంగ్‌జంప్‌లో మూడోస్థానం దక్కించుకున్నట్లు తెలిపారు. రిలే పరుగుపందెంలో షేక్ ఇంతియాజ్, ఎం. వీరనారాయణ, షేక్ యాసిన్, వై. గోహిత్ విజయం సాధించినట్లు చెప్పారు. అండర్-12 విభాగంలో బి. వెంకటశివ 80, 100మీటర్లు పరుగుపందెంలో ప్రథమస్థానం సాధించినట్లు చెప్పారు. కె. మహేష్‌రెడ్డి 150 మీటర్ల పరుగుపందెంలో ప్రథమస్థానం, లాంగ్‌జంప్‌లో కూడా ప్రథమస్థానం సాధించినట్లు చెప్పారు. పతకాలు సాధించిన విద్యార్థులను కరెస్పాండెంట్ ఎస్. కోటేశ్వరి, ప్రిన్సిపల్ సి. షాజి, పీఈటీ ఎం. అశోక్‌లు అభినందించారు.

నరసరావుపేట

ప్రజా సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

గ్రామీణ నరసరావుపేట: ప్రజా సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని ఎమ్మెల్సీ షరీఫ్ అన్నారు. యల్లమందలో శనివారం నిర్వహించిన జన్మభూమి-మాఊరులో ఆయన మాట్లాడారు. పేదలను ఆదుకునేందుకు ప్రభుత్వం అనేక కార్యక్రమాలను అమలు చేస్తుందన్నారు. మహిళల అభివృద్ధి కోసం డ్వాక్రా సంఘాలను గతంలో చంద్రబాబు ఏర్పాటు చేశారన్నారు. అనంతరం ఉపకార వేతనాలు పంపిణీ చేశారు. చంద్రన్న సంక్రాంతి కానుకను అందజేశారు. ఎంపీపీ ప్రభాకరరావు, యార్డు ఛైర్మన్ బొడ్డపాటి పేరయ్య, కడియాల రమేశ్, అర్జునరావు, ఎంపీడీవో శివప్రసాదు తదితరులు పాల్గొన్నారు.

పేదలందరికీ సొంతిల్లు ఇచ్చేలా కృషి

సందడిగా జన్మభూమి-మా ఊరు కార్యక్రమం


మాట్లాడుతున్న ఎమ్మెల్సీ షరీఫ్

నరసరావుపేట పట్టణం, న్యూస్‌టుడే: అర్హత ఉన్న పేదలందరికీ సొంతింటి వసతి కల్పించే లక్ష్యంగా ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు పనిచేస్తున్నారని ఎమ్మెల్సీ షరీఫ్ అన్నారు. పురపాలక సంఘం పరిధిలోని 20, 21, 22, 23, 24 వార్డుల పరిధిలో శనివారం ఏర్పాటు చేసిన జన్మభూమి సభలకు ఆయన ముఖ్యఅతిధిగా హాజరై మాట్లాడారు. ప్రజల సంక్షేమమే ధ్యేయంగా ప్రభుత్వం పనిచేస్తుందన్నారు. ప్రజలకు ఇంకా ఏమి కావాలో గుర్తించి వాటిని అందించేందుకు జన్మభూమి మా ఊరు జనవరి 2 నుంచి 11 వరకు రాష్ట్ర వ్యాప్తంగా చేపట్టారన్నారు. 13 జిల్లాల్లో పండుగలా జన్మభూమి కార్యక్రమం కొనసాగుతుందని చెప్పారు. పింఛన్లు, రేషన్ కార్డులు, మరుగుదొడ్లు తదితర అవసరాలు ఉన్న ప్రజలు దరఖాస్తు చేసుకుంటే వెంటనే ప్రభుత్వం అందిస్తుందన్నారు. భవిష్యతులో ముఖ్యమంత్రికి ప్రజలంతా సహకరించి అండగా నిలవాలన్నారు. పార్లమెంటు నియోజకవర్గ పరిశీలకులు పి. చమన్ మాట్లాడుతూ అందరూ ఆనందంగా ఉండాలన్నదే ప్రభుత్వ లక్ష్యమన్నారు. ఛైర్మన్ సుబ్బరాయగుప్తా పట్టణంలో పూర్తి చేసిన పనులు, భవిష్యత్తులో చేపట్టనున్న అభివృద్ధి పనుల గురించి వివరించారు. అనంతరం గర్భిణులకు సారె అందజేశారు. పింఛన్లు, కార్డులు, చెక్కులు పంపిణీ చేశారు. చిన్నారులకు అక్షరాభ్యాసం చేయించారు. కమిషనర్ భానుప్రతాప్, ఎంఈ వెంకటేశ్వరరావు, కౌన్సిలర్లు శ్రీదేవి, నాగూర్‌బి, విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్రాభివృద్ధికి అహర్నిశలు కష్టపడుతున్న సీఎం

రొంపిచర్ల, న్యూస్‌టుడే: రాష్ట్రాభివృద్ధికి ముఖ్యమంత్రి అహర్నిశలు కష్టపడుతున్నారని ఎమ్మెల్సీ, శాసనమండలి విప్ షరీఫ్ అన్నారు. సంతగుడిపాడులో శనివారం నిర్వహించిన జన్మభూమి- మాఊరు గ్రామసభలో ఆయన మాట్లాడారు. ప్రభుత్వంలో పని చేసే వివిధ శాఖల అధికారులు మీవద్దకు వచ్చారు. గ్రామసభ దృష్టికి తెచ్చిన ప్రతి సమస్యను పరిష్కరిస్తామన్నారు. ఈ సందర్భంగా అక్కడ విద్యార్థులు వేసిన ముగ్గులను పరిశీలించారు. గర్భిణీలకు సీమంతాలు నిర్వహించారు. రైతులకు తైవాన్‌లు పంపిణీ చేశారు. ఎంపీపీ ఎం. రామారావు, ఎంపీడీవో మాధ్యూబాబు, నియోజకవర్గ ప్రత్యేకాధికారి చంద్రబాబు, వెంకట్రామయ్య, గుదె శ్రీను, రమణారెడ్డి, ఏఈలు ఆదినారాయణ, హెచ్‌ఎం జ్యోతిర్మయి తదితరులు పాల్గొన్నారు. రామిరెడ్డిపాలెంలో నిర్వహించిన జన్మభూమి గ్రామసభలో పలువురు ఇళ్ల స్థలాలు ఇప్పించాలని తహశీల్దార్ కె. నాసరయ్య, ఇతర అధికారులను కోరారు. తురిమెళ్లలో జన్మభూమి- మాఊరు గ్రామసభ నిర్వహించారు. దీనికి వ్యవసాయాధికారి సరళ, మండల ప్రత్యేకధికారి వెంకటేశ్వర్లు అధ్యక్షత వహించారు. గ్రామస్థులు పలు సమస్యలు విన్నవించారు. శ్రీహరి, సర్పంచి ఆనందరావు, కాల్వ చిన్న తదితరులు పాల్గొన్నారు.

పల్లెల అభివృద్ధికి పెద్దపీట

కేసానుపల్లి(గ్రామీణ నరసరావుపేట), న్యూస్‌టుడే: పల్లెల అభివృద్ధికి ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని ఎంపీపీ కొమ్మాలపాటి ప్రభాకరరావు అన్నారు. కేసానుపల్లిలో శనివారం జన్మభూమి-మాఊరు నిర్వహించారు. తహశీల్దార్ విజయజ్యోతికుమారి, ఏపీఎం రామాంజనేయులు, ఏపీవో ప్రసాదు, వ్యవసాయ శాఖ ఏవో సుబ్బారెడ్డి, ఏఈ రామాంజనేయరెడ్డిలు తమ శాఖల ద్వారా ప్రజలకు అందిస్తున్న సేవల గురించి వివరించారు. గోనెపూడి గ్రామంలోను జన్మభూమి సభను నిర్వహించారు. అంగన్‌వాడీ కార్యకర్తలు వివిధ రకాల ఆహార పదార్థాలతో ప్రదర్శనను ఏర్పాటు చేశారు. లింగాల నాగమణి, మాజీ సర్పంచి మల్లికార్జునరావు తదితరులు పాల్గొన్నారు.


సారెను అందజేస్తున్న యార్డు ఛైర్మన్ పేరయ్య

రేపల్లె

పింఛను భద్రత లేని విధానం రద్దు చేయాలి

పుట్లగుంట(నగరం), న్యూస్‌టుడే : పింఛను భద్రత లేని సీపీఎస్ విధానం రద్దు చేయాలని ఎస్టీయూ మండల అధ్యక్షుడు ఇమాముద్దీన్ ఖాదరి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సీపీఎస్ అంతం కోరుతూ 9న తాలూకా కేంద్రాల్లో తలపెట్టే ధర్నాకు సంబంధించిన కరపత్రాన్ని ఆయన పుట్లగుంట ప్రాథమిక పాఠశాలలో శనివారం విడుదల చేశారు. ఉపాధ్యాయులు పి.చినకోటేశ్వరరావు, కె.సీత తదితరులు పాల్గొన్నారు.

అలక్ష్యం.. అసౌకర్యం!



ఉన్న ఒక్క మిషన్‌పై సాధన చేస్తున్న విద్యార్థులు

అంతంతమాత్రంగా విద్యార్థులకు స్వయం ఉపాధి శిక్షణ

మూలకు చేరిన 39 కుట్టు మిషన్లు

నల్లూరుపాలెం(రేపల్లె అర్బన్), న్యూస్‌టుడే

ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు విద్యతో పాటు స్వయం ఉపాధి శిక్షణ ఇచ్చి నైపుణ్యం పెంపొందించాలన్న ఆశయం ఆచరణకు నోచుకోవడం లేదు. ఉపాధి శిక్షణ పొందేందుకు కనీస సౌకర్యాలు లేక విద్యార్థులు అసౌకర్యానికి గురవుతున్నారు. రేపల్లె మండలంలోని నల్లూరుపాలెం ఉన్నత పాఠశాలలో ఎనిమిది, తొమ్మిది, పదో తరగతి విద్యార్థులకు ప్రభుత్వం కుట్టు శిక్షణ ఏర్పాటు చేసింది. అందుకు అవసరమైన 40 మిషన్లు ఇచ్చి శిక్షణ ఇచ్చేందుకు క్రాఫ్ట్ ఉపాధ్యాయినిని నియమించింది. 39 మిషన్లు మరమ్మతులకు గురై కొంతకాలంగా పనిచేయడం లేదు. ఒక్క మిషన్‌తోనే విద్యార్థులు శిక్షణ పొందాల్సి వస్తోంది. ప్రత్యేక గది వసతి కూడా లేకపోవటంతో ఖాళీగా ఉన్న తరగతి గదిలో లేదా.. ఆవరణల్లో తర్ఫీదు పొందుతున్నారు.

ప్రత్యేక పరీక్ష.. మార్కులు

8, 9 తరగతులు పూర్తిచేసిన విద్యార్థులు పదో తరగతి వార్షిక పరీక్షలతో పాటు చేతి వృత్తి కోర్సులో పరీక్ష రాస్తారు. ప్రాక్టికల్స్‌కు 60, థియరీకి 40 చొప్పున మార్కులుంటాయి. ఏటా ఇతర పాఠశాలల నుంచి ఉపాధ్యాయులు వచ్చి ఈ పరీక్ష పెడతారు. ఉత్తీర్ణులైన వారికి ప్రభుత్వం ధ్రువపత్రం మంజూరు చేస్తుంది. పదో తరగతి అనంతరం చదువు మానేసిన విద్యార్థులు బ్యాంకు ద్వారా రుణం తీసుకుని స్వయం ఉపాధి పొందవచ్చు. ప్రభుత్వ పాఠశాలల్లో తాత్కాలిక పద్ధతిపై వృత్తి విద్యా శిక్షకులుగా పనిచేసే అవకాశం ఉంది. అయితే, శిక్షణ ఇచ్చేందుకు సరైన సదుపాయాలులేక ఇక్కట్లు పడుతున్నామని సమస్యను పాలకుల, అధికారుల దృష్టికి తీసుకెళ్లినా ప్రయోజనం లేదని ఉపాధ్యాయులు వాపోతున్నారు. తమ ఇబ్బందులను పలువురు విద్యార్థులు 'న్యూస్‌టుడే'తో ఇలా పంచుకొన్నారు.

సౌకర్యాలు కల్పించాలి



చేతి వృత్తిలో పూర్తిస్థాయిలో నైపుణ్యం సాధించేందుకు అందరూ దుస్తులు కుట్టేందుకు అవసరమైన గది సౌకర్యం కల్పించాలి. అప్పుడే ప్రభుత్వం ఆశించిన విధంగా విద్యార్థులు శిక్షణ సద్వినియోగం చేసుకోగలుగుతారు. నిర్దేశించిన సమయంలో మాత్రమే ఖాళీగా ఉన్న తరగతి గది ఎంచుకుని తర్ఫీదు పొందాల్సి వస్తోంది. **-ప్రియాంక, విద్యార్థిని**

అందరికీ అవకాశం లేదు



మిషన్‌పై సాధన చేసేందుకు అందరికీ అవకాశం లేకపోవడంతో వస్త్రం కత్తిరించి దుస్తులు చేతి కుట్టుతో కుట్టడం అలవాటు చేసుకొన్నాం. నేర్చుకొన్న విద్య వృథా కాకుండా ఇంటి వద్ద ఉన్న మిషన్లపై సాధన చేశాం. జాకెట్లు, లంగా, చీరకు ఫాల్స్ వేయడం చేస్తున్నాం. చేతి కుట్టుతో పాటు అల్లికల్లో నైపుణ్యం సాధించేందుకు శిక్షకురాలి సలహాలు, సూచనలు పాటిస్తున్నాం. **-స్రవంతి**

మరమ్మతులు చేయించాలి



పాఠశాలకు కేటాయించిన 40 మిషన్లలో 39 పాడైపోయాయి. ఒకే మిషన్ ఉండటంతో విద్యార్థులందరం కుట్టుపై పట్టు సాధించలేకపోతున్నాం. విద్యతోపాటు ఉపాధి కల్పించాలన్న ప్రభుత్వ ఆశయం నీరుగారుతోంది. పాలకులు, అధికారులు స్పందించి సమస్య పరిష్కరిస్తే మెరుగైన చేతి వృత్తి శిక్షణ లభిస్తుంది. **-నిష్వంత్, విద్యార్థి**

ఉన్నంతలో మెరుగ్గా



పాఠశాలలో ఏర్పాటు చేసిన స్వయం ఉపాధి శిక్షణ ఇచ్చేందుకు సరైన గది సౌకర్యం లేదు. అయినప్పటికీ ఖాళీగా ఉన్న గదిలో దుస్తులు కుట్టేందుకు అవసరమైన కొలతలు తీయడం, కత్తిరించడం, గుండీలు కుట్టడం, ఖాజాలు కుట్టడంతో పాటు సాధన చేయిస్తున్నా. దీంతోపాటు కుట్లు, అల్లికల్లో ప్రత్యేకంగా శిక్షణ ఇస్తున్నా. **-భవాని, శిక్షకురాలు**

ప్రజలందరికీ తాగునీటి సదుపాయం



శిలాఫలకాన్ని ఆవిష్కరించిన ఎమ్మెల్యే అనగాని

రేపల్లె, న్యూస్‌టుడే : ప్రజలందరికీ మౌలిక సదుపాయాలు సమకూర్చటం తమ ప్రభుత్వ ధ్యేయమని.. ఆ దిశగా చిత్తశుద్ధితో పనిచేస్తున్నామని ఎమ్మెల్యే అనగాని సత్యప్రసాద్ పేర్కొన్నారు. స్థానిక పెద్ద మార్కెట్ ఆవరణలో రూ.2.4 కోట్లతో నిర్మించిన ఓవర్‌హెడ్ ట్యాంకును శనివారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఇక పట్టణంలో తాగునీటి సమస్య శాశ్వతంగా దూరమవుతుందన్నారు. నియోజకవర్గంలోని అన్ని గ్రామాల్లో సక్రమంగా తాగునీరు సరఫరా అయ్యేలా చూస్తామని చెప్పారు. అందుకు సమగ్ర నివేదికతో ప్రాజెక్టు రూపొందించి ప్రభుత్వానికి నివేదించామని తెలిపారు. కార్యక్రమంలో పురపాలిక ఛైర్మన్ తాడివాక శ్రీనివాసరావు, ఉపాధ్యక్షుడు టీకేవీ గుప్తా, కౌన్సిలర్లు అన్నం బాలత్రిపురసుందరి, మల్లవోలు అమ్మ, కమిషనర్ ఏఎస్ఎన్‌వీ మారుతీదివాకర్, ప్రజారోగ్య శాఖ కార్యపాలకుడు సంపత్‌కుమార్, ఉపకార్యపాలకుడు శ్రీరామమూర్తి, పురపాలిక డీఈఈ వెంకటేశ్వరరావు, ఏఈఈ ఏడుకొండలు, వెంకటేశ్వరరావు, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

'మనోభావాలు దెబ్బతినేలా మాట్లాడటం సరికాదు'



మాట్లాడుతున్న వెంకటప్రసాద్

నిజాంపట్నం, న్యూస్‌టుడే : ముఖ్యమంత్రి చంద్రబాబు మత్స్యకారుల మనోభావాలు దెబ్బతినేలా మాట్లాడుతున్నారని రాష్ట్ర పల్లవసేన ఉపాధ్యక్షుడు కన్నా వెంకటప్రసాద్ ఆందోళన వ్యక్తం చేశారు. శనివారం సాయంత్రం నిజాంపట్నంలో విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ విశాఖ జిల్లాలో నిర్వహించిన జన్మభూమి గ్రామసభలో మత్స్యకారులు తమను ఎస్టీ జాబితాలో చేర్చాలని కోరగా తీవ్ర పదజాలంతో సీఎం మండిపడ్డారని ఆవేదన వ్యక్తం చేశారు. కుప్పంలో మత్స్యకారుల ఓట్లతో విజయం సాధించి వారిపైనే దూషణలు చేయడం సమంజసం కాదన్నారు. ఈ దూషణను మత్స్యకార ప్రజాప్రతినిధులు తీవ్రంగా ఖండించి తమ పదవులకు రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. సమావేశంలో రాష్ట్ర ప్రచార కార్యదర్శి కొక్కిలిగడ్డ నాగబాబు, రాష్ట్ర కార్యదర్శి కన్నా నాగేంద్రబాబు, జిల్లా అధ్యక్షుడు మోపిదేవి శివనాగరాజు, మహేష్, పోతురాజు, శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

సమస్యలు అధికారుల దృష్టికి తీసుకురావాలి



సీమంతం చేస్తున్న తహశీల్దార్ సుజాత, సర్పంచి విజయలక్ష్మి, ఎంపీటీసీ సభ్యురాలు అన్నపూర్ణ

మంత్రిపాలెం(నగరం), న్యూస్‌టుడే : ప్రజలు తమ సమస్యలను అధికారుల దృష్టికి తీసుకురావాలని, అర్హులందరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందిస్తామని ఎంపీపీ విచారపు వీరయ్య అన్నారు. శనివారం అల్లపర్రు, మంత్రిపాలెం, సజ్జావారిపాలెంలో గ్రామసభలు నిర్వహించారు. మంత్రిపాలెం సమావేశంలో జడ్పీటీసీ సభ్యుడు మేకా శివరామకృష్ణ మాట్లాడారు. పదో తరగతి విద్యార్థులకు చంద్రన్న విద్యా జ్యోతి పుస్తకాలు, 7, 8, 9 తరగతుల విద్యార్థులకు సమదుస్తులు, ఉపకార వేతనాలు పంపిణీ చేశారు. గర్భిణులకు సామూహిక సీమంతం చేశారు. మంత్రిపాలెం సర్పంచి రావి విజయలక్ష్మి, ఎంపీటీసీ సభ్యురాలు కంతేటి అన్నపూర్ణ, అల్లపర్రు సర్పంచి ఎస్.శిల్ప, సజ్జావారిపాలెం సర్పంచి దండమూరి సత్యనారాయణ, ఎస్‌వీఆర్ఎం కళాశాల ఎన్ఎస్ఎస్ కార్యక్రమ అధికారి మందపాటి దాసు, నగరం మండల పార్టీ అధికార ప్రతినిధి నాగశ్రీను, మండలంలోని వివిధ శాఖల అధికారులు, పాల్గొన్నారు.

కనగాలలో తాగునీటి కష్టాలు

కనగాల(చెరుకుపల్లి గ్రామీణ), న్యూస్‌టుడే : కనగాలలో తాగునీటి కష్టాలు ఎక్కువయ్యాయి. రక్షిత నీటి పథకం ద్వారా అందిస్తున్న నీరు గ్రామస్థులకు సక్రమంగా అందడం లేదు. నిత్యం గ్రామంలో ఏదో ఒక మూల ఈ సమస్య తలెత్తుతూనే ఉంది. ధూళిపూడి రోడ్డులో ఒకట్రెండు కొళాయిల నుంచే తాగునీరు వస్తోంది. మిగిలిన వాటికి అందడం లేదు. 40 వేల లీటర్ల సామర్థ్యం ఉన్న పథకం నుంచి నిత్యం రెండు పూటలా తాగునీరు అందిస్తున్నారు. ఇటీవల పంచాయతీ సిబ్బందికి ఐదు నెలలుగా జీతాలు చెల్లించకపోవడంతో విధులు సక్రమంగా నిర్వహించడం లేదని, తాగునీరు, పారిశుద్ధ్య సమస్యలు పెరిగాయని స్థానికులు అంటున్నారు. తమ సమస్యలు పరిష్కరించాలని సిబ్బంది కోరుతున్నా, అధికారులు పట్టించుకోకపోవడంతో విధులను అనధికారికంగా బహిష్కరించారు. తమ జీతాలు తమకు ఇచ్చేందుకు అధికారులకు చేతులు రావడం లేదు, ముందు పనులు చేయండి.. అంటూ తమ చేత పనులు చేయించుకుంటున్నారేగాని పట్టించుకోవటం లేదని సిబ్బంది వాపోతున్నారు. జీతాలు చెల్లిస్తున్నామని, రెండు నెలల జీతాల తాలూకు చెక్కు బ్యాంకుకు పంపామని కార్యదర్శి షేక్ మహబూబ్ సుభాని 'న్యూస్‌టుడే'కి తెలిపారు. సమస్యలు అధిగమించేలా చర్యలు తీసుకొంటున్నామన్నారు.

చీడపీడల నివారణపై ప్రచారం



గోడ పత్రిక ఆవిష్కరిస్తున్న ఏడీఏ వెంకటేశ్వర్లు తదితరులు

రేపల్లె అర్బన్, న్యూస్‌టుడే : అపరాల్లో చీడపీడల నివారణపై రైతులకు అవగాహన కల్పించేందుకు నియోజకవర్గంలో శని, ఆదివారం రెండ్రోజులపాటు ప్రచార యాత్ర చేపట్టినట్లు వ్యవసాయశాఖ రేపల్లె సహాయ సంచాలకుడు వెంకటేశ్వర్లు తెలిపారు. ఈ సందర్భంగా స్థానిక ఏడీఏ కార్యాలయం ఎదుట గోడపత్రిక ఆవిష్కరించి మాట్లాడారు. గతేడాది మినుము పంటపై ఆశించిన తలమాడు తెగులు వల్ల పంట దిగుబడి పూర్తిగా తగ్గిందన్నారు. ఇప్పటి వరకు మినుప పంటను ఎలాంటి చీడపీడలు ఆశించలేదని.. అయినప్పటికీ ముందస్తు చర్యల్లో భాగంగా తలమాడు తెగులుపై అవగాహన కల్పిస్తున్నామన్నారు. తెగులు లక్షణాలు తెలిపి సోకితే చేపట్టాల్సిన నివారణ చర్యలు రైతులకు వివరిస్తున్నామని. . గ్రామాల్లో గోడ పత్రికలు అంటించి కరపత్రాలు పంపిణీ చేస్తున్నామని చెప్పారు. శనివారం ఉప్పూడి, అరవపల్లి, నల్లూరు, నల్లూరుపాలెం, సింగుపాలెం, విశ్వేశ్వరం, బొబ్బర్లంక తదితర గ్రామాల్లో యాత్ర పూర్తయిందన్నారు. ఏఈవోలు నాంచారయ్య, ప్రభాకర్, గోపి, ఆత్మ సిబ్బంది నాగరాజు, ఎంపీఈవోలు పాల్గొన్నారు.

'తొలి మహిళా ఉపాధ్యాయిని సావిత్రి బాయి'



చిత్రపటానికి నివాళి అర్పిస్తున్న రోటరీ క్లబ్ సభ్యులు

రేపల్లె, న్యూస్‌టుడే : బాలికలు, మహిళలకు సొంత పాఠశాల ప్రారంభించి విద్య నేర్పిన తొలి మహిళా ఉపాధ్యాయిని సావిత్రి బాయి పూలే అని రేపల్లె రోటరీ క్లబ్ అధ్యక్షుడు కోడె గౌరీశంకర్ పేర్కొన్నారు. స్థానిక రోటరీ క్లబ్ కార్యాలయంలో శనివారం సావిత్రి బాయి జయంతి ఉత్సవం నిర్వహించారు. అంటరానితనం, మతతత్వానికి వ్యతిరేకంగా గళమెత్తిన వీరవనితగా ఆమెను శ్లాఘించారు. ప్రతి మహిళ ఆమెను ఆదర్శంగా తీసుకోవాలని క్లబ్ జిల్లా సహాయ గవర్నర్ ఎంఎం సక్సేనా సూచించారు. దీనికి పూర్వం చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. కార్యక్రమంలో క్లబ్ కార్యదర్శి బుచ్చిరావు, సభ్యులు మల్లెల రామచంద్రరావు, జి.బాపారావు, వి.సాయేశ్వరరావు, లక్ష్మీనారాయణరావు, జి.రామకృష్ణబాబు, ఐఆర్‌వీ ప్రసాదరావు, కేడీ నాగమల్లేశ్వరరావు, రావి మురళీకృష్ణ, సింగం వరప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

రేపల్లె

వెంకటేశ్వరునికి ప్రత్యేక పూజలు

రాంభొట్లపాలెం(చెరుకుపల్లి గ్రామీణ) : రాంభొట్లపాలెంలో వేంచేసిన శ్రీపద్మావతి గోదా సమేత వెంకటేశ్వర స్వామికి శనివారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఉదయం సుప్రభాత సేవల అనంతరం ప్రత్యేక అలంకరణ చేశారు. అగ్నిహోత్రం శేషాచార్యులు, అగ్నిహోత్రం రామకృష్ణమాచార్యులు పూజలు జరిపి భక్తులకు తీర్థప్రసాదాలు పంపిణీ చేశారు. ధనుర్మాసం సందర్భంగా ఈ నెల 12న స్వామివారికి లక్ష తులసి పూజ, 13న అమ్మవార్లకు లక్ష కుంకుమార్చన నిర్వహిస్తున్నట్లు తెలిపారు. 14న స్వామి కల్యాణం ఉంటుందని, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొనాలని సూచించారు.



ప్రతి కుటుంబ సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం

జన్మభూమి కార్యక్రమానికి విశేష స్పందన ★ ఎమ్మెల్యే అనగాని సత్యప్రసాద్



రేపల్లె : మాట్లాడుతున్న సత్యప్రసాద్, నిజాంపట్నం: విద్యార్థిని తల్లికి ఉపకార వేతనం అందజేస్తున్న ప్రత్యేక అధికారి, సర్పంచి తదితరులు

రేపల్లె, న్యూస్‌టుడే : అప్పులపాలై ఏ ఒక్క కుటుంబమూ రోడ్డున పడకూడదని.. ప్రతి కుటుంబ సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యమని ఎమ్మెల్యే అనగాని సత్యప్రసాద్ పేర్కొన్నారు. రేపల్లెలోని ఇసుకపల్లి అయోవా ఉన్నత పాఠశాలలో 14, 15, 16 వార్డులకు జన్మభూమి సభ నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఇల్లు కట్టినా లేదా పెళ్లి చేసినా సామాన్యుడు అప్పులపాలవుతాడని.. అందుకే ప్రభుత్వం పేదలందరికీ పక్కా ఇళ్లు నిర్మించి ఇవ్వటమే కాకుండా కుమార్తె పెళ్లికి కూడా నగదు సాయం చేస్తోందని తెలిపారు. కుటుంబాలు బాగుంటేనే సమాజం బాగుంటుందని.. అందుకే ప్రభుత్వం అన్ని విధాలా ఆదుకుంటోందన్నారు. నియోజకవర్గ ప్రత్యేకాధికారి ధనుంజయ మాట్లాడుతూ జన్మభూమి కార్యక్రమాలు ప్రారంభించినప్పటి నుంచి పల్లెల్లో పండగ వాతావారణం నెలకొందన్నారు. నిరుపయోగం ఉన్న భూములకు నీరందించి సాగు భూముల విస్తీర్ణం పెంచటం, విద్యా ప్రోత్సాహకాలతో ఉన్నత విద్యను పేదలందరికీ అందుబాటులోకి తీసుకురావటం లక్ష్యంగా ప్రభుత్వ కార్యాచరణ సాగుతోందన్నారు. పురపాలిక ఛైర్మన్ తాడివాక శ్రీనివాసరావు మాట్లాడుతూ ఎమ్మెల్యే అనగాని సహకారంతో పట్టణంలో ఎన్నడూ లేని విధంగా రూ.50 కోట్లతో అభివృద్ధి చేశామన్నారు. ఈ సందర్భంగా గర్భిణులు బి.మోనిక, బి.సోని, జి.నాగజ్యోతి, టి.లావణ్య, ఎస్.దివ్యశ్రీకి సీమంతం చేశారు. పెద్ద సంఖ్యలో ప్రజలు పాల్గొని అనగానికి వినతులు అందించారు. పురపాలిక ఉపాధ్యక్షుడు కాశీవిశ్వనాథగుప్తా, కృష్ణా పశ్చిమ డెల్టా ప్రాజెక్టు ఉపాధ్యక్షుడు శరాబంది, కౌన్సిలర్లు పంతాని సాయికుమార్, కసుకుర్తి క్రిష్టీనమ్మ, సంగీతరావు, కరేటి సామ్రాజ్యం, కమిషనర్ ఏఎస్ఎన్‌వీ మారుతీదివాకర్, పంతాని మురళీధర్, అధికారులు పాల్గొన్నారు.

కూచినపూడి (నిజాంపట్నం): ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలు ప్రజలు ఉపయోగించుకోవాలని మండల ప్రత్యేక అధికారి వెంకటేశ్వర్లు సూచించారు. శనివారం కూచినపూడి, గరువుపాలెం గ్రామాల్లో జన్మభూమి గ్రామసభలు నిర్వహించారు. ఆయా సభలకు సర్పంచులు నల్లపాటి శివకుమారి, మేరివరదానమ్మ అధ్యక్షత వహించారు. తహశీల్దారు అబ్దుల్ వాహెద్ మాట్లాడుతూ అధికారులే ప్రజల వద్దకు వచ్చి సమస్యలపై అర్జీలు తీసుకుని పరిష్కారం చూపుతున్నారని పేర్కొన్నారు. గరువుపాలెం సర్పంచి మాట్లాడుతూ పంచాయతీలో ఎస్సీ, ఎస్టీ కాలనీల్లో అంతర్గత రహదారులను సీసీ రోడ్లుగా అభివృద్ధి చేయాలని అధికారులను కోరారు. గ్రామంలో గతేడాది మినుము పంట కోల్పోయిన వారికి ఇంకా నష్ట పరిహారం అందలేదని పలువురు రైతులు విన్నవించారు. పొదుపు మహిళలకు రుణమాఫీ వర్తించలేదని అధికారుల దృష్టికి తెచ్చారు. ఏపీఎం శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ 11 గ్రూపుల వివరాలు, బ్యాంకు ఖాతాలు అంతర్జాలంలో నమోదు కాకపోవటంతో సమస్య తలెత్తిందని అన్ని గ్రూపులకు మాఫీ వర్తిస్తుందని చెప్పారు. గురువుల గ్రామంగా ప్రసిద్ధి చెందిన గరువుపాలెంలో పారిశుద్ధ్యం అధ్వానంగా ఉందని.. పంచాయతీ అధికారులు పట్టించుకోవడం లేదని విశ్రాంత ప్రధానోపాధ్యాయుడు గాదె సుబ్రహ్మణ్యేశ్వరరావు ఆందోళన వ్యక్తం చేశారు. ఉమ్మారెడ్డి దేశపతిరావు అనే దివ్యాంగునికి పింఛను రావడం లేదని వాపోయారు. అర్హుల జాబితా చూసేందుకు కార్యదర్శి రాజబాపయ్య సభకు సైతం రాలేదని.. వివరాలు చెప్పడం లేదన్నారు. సమస్యలు పరిష్కరిస్తామని అధికారులు సమాధానమిచ్చారు. కార్యక్రమంలో ఎంపీడీవో పద్వీరాజు, డీటీ విశ్వేశ్వరరావు, విస్తరణాధికారిణి ఊహారాణి, కార్యదర్శి అనిల్, నల్లపాటి రాజు పాల్గొన్నారు.

సింగుపాలెం(రేపల్లె అర్బన్) : గ్రామీణులకు మెరుగైన సౌకర్యాలు కల్పించేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందని జడ్పీటీసీ సభ్యుడు కాగితాల సుబ్బారావు అన్నారు. సింగుపాలెం, కైతేపల్లి, కామరాజుగడ్డ సౌత్‌లో శనివారం జన్మభూమి- మాఊరు కార్యక్రమం నిర్వహించారు. సర్పంచులు యార్లగడ్డ ప్రేమాజీ, మార్తమ్మ, కుమారి, అధికారులు రమణకుమారి, శోభారాణి, సాయిప్రసాద్, రాధాకృష్ణ, శివశంకరరావు, మోహనరావు, అనూష, రాము పాల్గొన్నారు.

ఆళ్లవారిపాలెం (చెరుకుపల్లి గ్రామీణ): ప్రజల మధ్య ఐక్యత పెంచేందుకు జన్మభూమి కార్యక్రమం ఎంతగానో దోహదపడుతుందని తెదేపా నేత ఎమ్మార్కే మూర్తి పేర్కొన్నారు. జన్మభూమి- మా ఊరు కార్యక్రమంలో భాగంగా శనివారం ఆళ్లవారిపాలెంలో నిర్వహించిన గ్రామసభకు ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. తెదేపా ప్రభుత్వం వచ్చిన తరవాత ప్రతి ఇంటికి సంక్షేమ పథకాలు అందాయన్నారు. తహశీల్దార్ ఎ.శేషుకుమార్ తెలిపారు, సర్పంచి కూరేటి వెంకటరామయ్య, ఎంఈవో అల్లపర్తి ఆంజనేయులు, అధికారులు పాల్గొన్నారు.

రాంభొట్లపాలెంలో వాగ్వాదం..

రాంభొట్లపాలెం పంచాయతీ వద్ద నిర్వహించిన గ్రామసభ ఉద్రిక్తతకు దారి తీసింది. సభలో జడ్పీటీసీ సభ్యుడు పిట్టు శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ గ్రామంలో ఒక్క అభివృద్ధి పని జరగలేదన్నారు. దీనికి సర్పంచి చీరాల హేమకుమారి భర్త ప్రసాద్‌రెడ్డి అభ్యంతరం తెలిపారు. శాసనసభ్యునికి తమపై లేనిపోని మాటలు చెప్పి తమ చెక్కు పవర్ రద్దు చేయించడంతో తాము పనులు నిర్వహించలేక పోయామని, తెదేపా నాయకులు కావాలనే ఇలా చేశారని ఆరోపించారు. ఇద్దరి మధ్య కొద్దిసేపు వాగ్వాదం జరిగింది. స్పందించిన ఎంపీడీవో షేక్ మహబూబ్ సుభాని పోలీసుల సహాయంతో గొడవ పెద్దది కాకుండా చూశారు. దీంతో అందరూ ఊపిరి పీల్చుకొన్నారు.

గ్రామాల్లో పండగ వాతావరణం

హారిస్‌పేట (నిజాంపట్నం): గ్రామాల్లో ముందుగానే పండగ వాతావరణం కనిపిస్తోందని మండల విద్యాశాఖాధికారి వెంకటేశ్వరెడ్డి అన్నారు. శనివారం కొత్తహారిస్‌పేట గ్రామంలో ప్రాథమిక పాఠశాల ఆవరణలో మహిళలకు ముగ్గుల పోటీలు నిర్వహించారు. సైకం రమాదేవి ప్రథమ, లంకే పావని ద్వితీయ, చిప్పల లక్ష్మీతిరుపతమ్మ, తృతీయ, మోపిదేవి శ్యామల నాలుగో బహుమతి గెలుపొందారు. మరో 25 మంది మహిళలకు ప్రోత్సాహక బహుమతులను ఎంఈవో, సర్పంచి చిప్పల వెంకటేశ్వర్లు చేతుల మీదుగా అందించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు మార్కు, వీరేంద్ర, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.



రేపల్లె అర్బన్: ప్రతిజ్ఞ చేస్తున్న నాయకులు అధికారులు, చెరుకుపల్లి గ్రామీణ: మాట్లాడుతున్న ఎమ్మార్కే మూర్తి

పట్టణంలో నేడు 5కె రన్

రేపల్లె, న్యూస్‌టుడే : జన్మభూమి కార్యక్రమాల్లో భాగంగా ఆదివారం ఉదయం 8 గంటలకు 5కె రన్ నిర్వహించనున్నట్లు పురపాలిక కమిషనర్ ఏఎస్ఎన్‌వీ మారుతీదివాకర్ తెలిపారు. స్థానిక ఏబీఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల వద్ద నుంచి నిజాంపట్నం రహదారిలో పురపాలిక పరిధి వరకూ వెళ్లి మళ్లీ కళాశాల వద్దకు రన్ ఉంటుందన్నారు. కార్యక్రమంలో పురపాలిక సభ్యులు, సిబ్బంది, విద్యార్థులు, అన్ని శాఖల ఉద్యోగులు, ప్రజలు పాల్గొని విజయవంతం చేయాలని ఆయన కోరారు.

చెరుకుపల్లిలో...

చెరుకుపల్లి : జన్మభూమి కార్యక్రమాల్లో భాగంగా ఆదివారం చెరుకుపల్లి ఐలాండ్ కూడలి నుంచి కావూరు ప్రభుత్వ జూనియర్ కళాశాల వరకు 5కె రన్ నిర్వహిస్తున్నట్లు తహశీల్దార్ ఎ.శేషుకుమార్ తెలిపారు. కార్యక్రమం ఉదయం 5 గంటలకు ప్రారంభమవుతుందని, మండల స్థాయి అధికారులు, విద్యార్థులు పాల్గొంటారని ఆయన పేర్కొన్నారు.

ఫ్లెక్సీల చించివేతపై ఆందోళన


జొన్నగడ్డవారిపాలెం వద్ద చించివేసిన వైకాపా ఫ్లెక్సీలు

తుమ్మలపాలెం(చెరుకుపల్లి గ్రామీణ), న్యూస్‌టుడే : గుర్తు తెలియని వ్యక్తులు వైకాపాకు చెందిన రెండు ఫ్లెక్సీలు చించివేయడంతో ఆ పార్టీ కార్యకర్తలు, నాయకులు ఆందోళనకు దిగారు. నూతన సంవత్సర, సంక్రాంతి శుభాకాంక్షలతో ఫ్లెక్సీలను అభిమానులు, కార్యకర్తలు జాతీయ రహదారి పక్కన ఏర్పాటు చేశారు. శనివారం ఉదయం ఫ్లెక్సీలు చించివేసి ఉండటం గమనించిన కార్యకర్తలు నేతలకు సమాచారం అందించారు. పార్టీ మండల కన్వీనర్ దొంతిబోయిన వేమారెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి కామినేని కోటేశ్వరరావు, రాష్ట్ర కార్యదర్శి మత్తి దివాకర రత్నప్రసాద్, ఎంపీటీసీ సభ్యుడు అక్కల కృష్ణారెడ్డి, అద్దంకి రాంబాబు, ధూళ్ల ప్రసంగి తదితరులు గ్రామానికి చేరుకుని వివరాలు సేకరించారు. అనంతరం చెరుకుపల్లి పోలీసు స్టేషన్‌కు వెళ్లి ఫిర్యాదు చేశారు. ఇలాంటి ఘటనలు ఇటీవల తరచూ జరుగుతున్నాయని, తప్పు ఎవరు చేసినా పట్టుకుని కఠినంగా శిక్షించాలని పోలీసులను కోరారు. సాయంత్రం ఈ విషయమై చెరుకుపల్లిలోని పార్టీ కార్యాలయంలో నేతలు విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి జరిగిన ఘటనను తీవ్రంగా ఖండించారు.



రేపల్లె పెద మార్కెట్‌లో శనివారం కూరగాయల ధరలు కిలో రూపాయల్లో.. టమాటా 20, వంకాయ 30, దొండ 20, బెండ 25, బీర 25, బంగాళాదుంప 25, దోస 30, చిక్కుడు 40, గోరుచిక్కుడు 20, కాకర 30, క్యాబేజీ 20, క్యారెట్ 50, పచ్చిమిర్చి 30, మునగకాయ (కిలో) 60, చామదుంప 30, అరటికాయలు (మూడు) 10, సొర 5, 10. **పండ్లు** : చక్కెర కేళీ గెల 100-300, కర్పూర 150-350, అమృతపాణి 100-250, సపోట(వంద కాయలు) 100-300, మొక్క జొన్న (వంద) 200-500

నిషేధిత ఔషధాలు విక్రయిస్తే కఠిన చర్యలు

రేపల్లె అర్బన్, న్యూస్‌టుడే : జిల్లా ఆక్వా కల్చర్ టాస్క్‌ఫోర్స్ కమిటీ ఆదేశాల మేరకు నిషేధిత, కాలం చెల్లిన ఔషధాలు విక్రయిస్తే కఠిన చర్యలు తప్పవని మత్స్యశాఖ నిజాంపట్నం ఏడీ శ్రీనివాస్‌నాయక్ హెచ్చరించారు. ఆక్వాసాగు సీజను ప్రారంభమవుతున్న నేపథ్యంలో దుకాణాల్లో నిషేధిత విక్రయాలు చేస్తూ తనిఖీల్లో పట్టుబడితే మొదటిసారి రూ.25 వేలు అపరాధ రుసుం విధిస్తామన్నారు. రెండోసారి పట్టుబడితే రూ.50 వేల అపరాధ రుసుంతో పాటు దుకాణం సీజ్ చేస్తామని హెచ్చరించారు. ఆక్వా సాగుకు ఔషధాలు విక్రయించే దుకాణాల యజమానులు తప్పనిసరిగా ప్రభుత్వ నియమ నిబంధనలు పాటించి అధికారులకు సహకరించాలని కోరారు.


ఖోఖో ఆడుతున్న విద్యార్థినులు

ఆరోగ్య సమాజ నిర్మాణానికి కృషి

చెరుకుపల్లి, న్యూస్‌టుడే : వ్యక్తిగత, పరిసరాల పరిశుభ్రత పట్ల చిన్నతనం నుంచే అవగాహన పెంచుకుని ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణానికి విద్యార్థులు కృషి చేయాలని చెరుకుపల్లి జడ్పీహెచ్ఎస్ ప్రధానోపాధ్యాయిని కె.శైలజ అన్నారు. జన్మభూమి కార్యక్రమాల్లో భాగంగా శనివారం మౌలిక సదుపాయాల కల్పన, ఓడీఎఫ్, పరిసరాల పరిశుభ్రతపై పాఠశాల ఆవరణలో చర్చాగోష్ఠి నిర్వహించారు. విద్యార్థులకు ఆటలు, మహిళలకు ముగ్గుల పోటీలు పెట్టారు. పంచాయతీ కార్యదర్శి ఈవూరి విజయబాబు, వ్యాయామోపాధ్యాయులు పి.సాంబశివరావు, వీఆర్వో రోశయ్య, ఉపాధ్యాయులు ఆసిఫ్ అలీ, అక్కల బాలాజీ తదితరులు పర్యవేక్షించారు. ఈ సందర్భంగా కొత్తపేట ఎంపీపీ పాఠశాల విద్యార్థులు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకొన్నాయి.

వినుకొండ

సురేష్- **జవాన్**
అరుణ- **అడ్వెంచర్**
కీర్తి- **హలో**
వెంకటేశ్వర- **ఎంసీఏ (మిడిల్ క్లాస్ అబ్బాయ్)**

గ్యాస్ సమాచారం

ఏజెన్సీ	ఫోన్లు	డెలివరీ రన్నింగ్
హెచ్‌పీ	272191, 275191	2-1-2018
భారత్	273500, 273600	2-1-2018

అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలి

వినుకొండ పట్టణం, న్యూస్‌టుడే: విద్యార్థులు అందివచ్చిన అవకాశాలను సద్వినియోగం చేసుకుని ఉన్నతంగా ఎదగాలని ఎమ్మెల్యే జీవీ అన్నారు. ప్రభుత్వ జూనియర్ కళాశాల 49వ వార్షికోత్సవ వేడుకలను కళాశాల ఆవరణలో శనివారం ఘనంగా నిర్వహించారు. జీవీ మాట్లాడుతూ ప్రణాళికతో చదివితే ఉన్నత స్థాయికి చేరుకోవచ్చన్నారు. శాంతి ఆశ్రమ ట్రస్టు, శివశక్తి లీలా అంజన్ ఫౌండేషన్ సహకారంతో ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులకు రానున్న విద్యా సంవత్సరం నుంచి మధ్యాహ్న భోజనం అందించేందుకు చర్యలు చేపట్టనున్నట్లు వెల్లడించారు. మున్సిపల్ వైస్ ఛైర్మన్ పెండేల శ్రీనివాసరావు మాట్లాడుతూ విద్యార్థులు స్వచ్ఛ వినుకొండకు సహకరించాలన్నారు. ఫౌండేషన్ ఆధ్వర్యంలో పలువురు విద్యార్థులకు ఉపకారవేతనాలు అందజేశారు. విద్యార్థులతో కలిసి అధ్యాపకులు ప్రదర్శించిన నృత్య ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. ప్రిన్సిపల్ రాజేశ్వరరావు, అధ్యాపకులు నిర్మలాదేవి, పాల్, బ్రహ్మారెడ్డి, ఎస్‌వీజీ సుబ్బారావు, వెంకటేశ్వరరావు, చిట్టిబాబు, సౌదాగర్‌జానీబాషా, పి.దాసయ్య, నర్సయ్య, అనిల్ తదితరులు పాల్గొన్నారు.


ఉపకార వేతనాలు అందజేస్తున్న ఎమ్మెల్యే జీవీ

ప్రభుత్వాలవి ప్రజావ్యతిరేక విధానాలు

శావల్యాపురం: కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజావ్యతిరేక విధానాలు అనుసరిస్తున్నాయని సీపీఐ జిల్లా కార్యదర్శి జంగాల అజయ్‌కుమార్ అన్నారు. శనివారం శావల్యాపురంలో పార్టీ 4వ మండల స్థాయి మహాసభలను నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడారు. కేంద్రం జీఎస్టీతో పేదల నడివిరుస్తుందని, ఆంధ్రప్రదేశ్‌లో సాంకేతిక పరిజ్ఞానం పేరుతో ప్రజాధనం దుర్వినియోగం అవుతుందన్నారు. సంద్రపాటి సైదా, మారుతీవరప్రసాద్, శివరామకృష్ణ, బూదాల శ్రీనివాసరావు, తదితరులు పాల్గొన్నారు.

స్టడీ మెటీరియల్ పంపిణీ

శావల్యాపురం: ప్రభుత్వం పది విద్యార్థులకు చంద్రన్న విద్యాజ్యోతి స్టడీ మెటీరియల్‌ను అందచేస్తుందని శావల్యాపురం జడ్పీపాఠశాల ప్రధానోపాధ్యాయుడు పి.శ్రీనివాసరావు అన్నారు. శనివారం ఉదయం మెటీరియల్‌ను 80మంది విద్యార్థులకు పంపిణీ చేశారు. ఉపాధ్యాయులు నాగేశ్వరరావు, శాస్త్రి, జె.శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

సమాజ హితుడు బాలకోటయ్య

❖ ప్రభుత్వ పథకాలపై అవగాహన కల్పన
❖ సేవా కార్యక్రమాలతో చేయూత




న్యూస్‌టుడే, వినుకొండ పట్టణం

సమాజ సేవ చేయాలనేది ఆయనకు చిరకాల వాంఛ. తన చుట్టూ ఉన్న వారికి చేతనైనంతలో సహాయ పడటమే ఆయన నైజం. నిరక్షరాస్యులు, వృద్ధులు, ఏ ఆసరా లేని వారికి ప్రభుత్వ పథకాలు గురించి తెలియజేయడం, వాటి ద్వారా కలిగే ప్రయోజనాలు వివరించి, అందుకు అవసరమైన ప్రక్రియలను చేసి పెట్టడం, వారికి ప్రయోజనం కలిగే వరకు అధికారుల వద్దకు వెళ్లి మాట్లాడటం, చేతనైనంతలో సాయం చేయటం ఆయనకు నిత్యకృత్యం.

చదువుకునే రోజుల నుంచి..

ఇందిరానగర్‌కు చెందిన ఆవులమంద బాలకోటయ్య పట్టణంలోని ఎస్‌జీకే ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో డిగ్రీ వరకు చదివాడు. అనంతరం లాసెట్ పరీక్ష రాయగా ఏలూరు కళాశాలలో సీటు వచ్చినా ఆర్థిక పరిస్థితి కారణంగా న్యాయవిద్య చదవలేకపోయాడు. కులవృత్తిని నమ్ముకుని ఇంటి వద్ద ఇస్త్రీ బండి నిర్వహిస్తూ భార్య రత్తమ్మ, కుమారుడు, కుమార్తెను పోషించుకుంటున్నాడు. ప్రస్తుతం ఏపీ ఆదర్శ పాఠశాల, చీకటీగలపాలెంలో అవుట్ సోర్సింగ్ విధానంలో కార్యాలయ సబార్డినేట్‌గా విధులు నిర్వహిస్తున్నాడు.


అందుకున్న ప్రశంసపత్రం


ప్లేట్లు పంపిణీ చేస్తున్న బాలకోటయ్య

చైతన్యం తెస్తూ...

కుటుంబ నియంత్రణ పట్ల కాలనీవాసులకు అవగాహన కల్పించి ఆ దిశగా ప్రోత్సహించటం. కేంద్ర ప్రభుత్వం నిర్వహించే జాతీయ పల్స్‌పోలియో కార్యక్రమాల్లో స్వచ్ఛందంగా పాల్గొని చిన్నారులకు పోలియో చుక్కలు వేయటం. ప్రాణాంతక ఎయిడ్స్ వ్యాధిపై ప్రజలకు అవగాహన కల్పించే కార్యక్రమాలు నిర్వహించాడు. కాలనీలో ప్రజలకు ప్రభుత్వ పథకాల గురించి తెలియజెప్పడం, రేషన్‌కార్డులు లేని వారికి వారితో దరఖాస్తులు చేయించి కార్యాలయంలో అందజేయటం, వృద్ధులు, వితంతువులకు పించన్లకు సంబంధించిన దరఖాస్తులు పూర్తి చేసి, కార్యాలయంలో అందజేసి, వారికి పింఛను వచ్చేందుకు కృషి చేసేవాడు. కాలనీలో రోడ్లు, డ్రైనేజీలు, తాగునీటి సమస్యలపై అధికారుల దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరించటం. కార్మికులు కార్మిక శాఖ ద్వారా బీమా కార్డులు పొందేందుకు అవగాహన కల్పించడం చేశాడు. మెప్మాలో డీఆర్‌పీగా పనిచేసి వీధి వ్యాపారులపై సర్వే చేసి నివేదిక ఇచ్చాడు.

పురస్కారాలు.. ప్రశంసలు

విశాఖపట్టణంలోని ఏపీ స్టేట్ కల్చరల్ అవేర్‌నెస్ సొసైటీ వారు స్టేట్ బెస్ట్ సిటిజన్ అవార్డు ఇచ్చి సత్కరించారు. పాలకొల్లులోని శ్రీకళాలయ సాహిత్య, సాంస్కృతిక సంస్థ ద్వారా సేవారత్న పురస్కారం, ప్రభుత్వ లెప్రసీ నియంత్రణ యూనిట్, పొదిలి వారిచే ప్రశంస పత్రం అందుకున్నారు. బడి బయట పిల్లలను పాఠశాలలో చేర్పించినందుకు ప్రశంసపత్రం, జాషువా జానపద కళాక్షేత్రం వారు ఇచ్చిన కళాబంధు పురస్కారం, విజయవాడ మానస సాహిత్య సాంస్కృతిక అకాడమీ వారి ప్రతిభ పురస్కారం అందుకున్నారు.

కొత్త పింఛన్ విధానం రద్దు చేయాలి

శావల్యాపురం, న్యూస్‌టుడే: ప్రభుత్వం నూతనంగా ప్రవేశపెట్టిన కొత్త పింఛన్ విధానం రద్దుచేసి పాతది కొనసాగించాలని మండల తెలుగునాడు ఉపాధ్యాయ ఫెడరేషన్ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే జి.వి.ఆంజనేయులుకు వినతి పత్రాన్ని అందచేశారు. సమస్య తీవ్రతను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకుని వెళ్తానని ఆయన చెప్పారు. నాగేశ్వరరావు, శ్రీనివాసరావు, జి.రవి, తదితరులు వినతి పత్రం ఇచ్చిన వారిలో ఉన్నారు.

అత్యవసర మరమ్మతులకు రూ.70లక్షలు మంజూరు


రేమిడిచర్ల-లాలిపురం రహదారి

వినుకొండ, న్యూస్‌టుడే: నరసరావుపేట డివిజన్ పరిధిలోని ఆర్‌అండ్‌బీ కోర్‌నెట్ రోడ్ల అత్యవసర మరమ్మతులకు రూ.70లక్షలు మంజూరయ్యాయి. ఇందులో వినుకొండ సబ్‌డివిజన్ పరిధిలోని కొప్పెరపాడు రోడ్‌కు రూ.9.8లక్షలు, నల్గొండ, ఏల్చూరు రహదారికి రూ.39లక్షలు కేటాయించగా ఇందులో కారుమంచి చెరువు కట్ట 700మీటర్లు అభివృద్ధి చేస్తారు. వినుకొండ నుంచి ముప్పరాజువారిపాలెం (16నుంచి20కి.మీ) వరకు రూ.6లక్షలు, కొండ్రముట్ల-దుర్గి- బండ్లమోటు రోడ్‌లో (31నుంచి40కి.మీ వరకు) రూ.6లక్షలు, రేమిడిచర్ల-లాలిపురం (10నుంచి 22కి.మీ) వరకు రూ.6లక్షలు కేటాయించారు. ఇవిగాక శివాపురం-దొండపాడు స్టేట్‌హైవేలో 1,2 కి.మీ ల వద్ద పైప్‌కల్వర్టులకు రూ.3.2లక్షలు ఇదే మార్గంలో 2.10కి.మీ వద్ద ఎన్నెస్పీ కాల్వ పైన ఇప్పుడున్న శ్లాబ్ వంతెన మరింత వెడల్పు చేసేందుకు రూ.4లక్షలు మంజూరయ్యాయని ఇంజినీరింగ్ అధికారులు తెలిపారు.

లాలిపురం రోడ్డుకు రూ.2కోట్లు మంజూరు

బొల్లాపల్లి మండలం రేమిడిచర్ల-లాలిపురం రహదారి అభివృద్ధికి రూ.2కోట్లు మంజూరయ్యాయి. గతంలో ఈరోడ్ రేమిడిచర్ల నుంచి గుమ్మనంపాడు వరకు పూర్తిగా నిర్మించారు. దాని కొనసాగింపులో భాగంగా గుమ్మనంపాడు నుంచి లాలిపురం వరకు 4.5కిమీ నుంచి 10కి.మీ వరకు పూర్తిగా పునర్నిర్మిస్తామని ఏఈ కొటారి గణేష్‌కుమార్ తెలిపారు.

చిన్నతనంలోనే ప్రశ్నించేతత్వం అలవర్చుకోవాలి

శావల్యాపురం, న్యూస్‌టుడే: విద్యార్థులు పాఠశాల స్థాయి నుంచే ప్రశ్నించేతత్వం అలవర్చుకోవాలని రూరల్ ఎస్పీ వెంకట అప్పలనాయుడు అన్నారు. శనివారం సాయంత్రం శావల్యాపురం జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలోని విద్యార్థులకు జీవిత లక్ష్యం, కెరీర్‌పై ప్రత్యేక అవగాహన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ముఖ్యఅతిథి ఎస్పీ మాట్లాడుతూ చిన్నతనంలోనే చేపట్టబోయే పనిలో మంచిచెడులను ముందుగానే గుర్తించాలని, భారతదేశానికి ఏదైన ఉందంటే విలువలతో కూడిన సమాజమని పేర్కొన్నారు. విద్యార్థులు బట్టీ విధానానికి స్వస్తి పలకాలని, ఆలోచనతో కూడిన విద్యను అభ్యసించాలని, మార్కుల కోసం చూడవద్దని, నేర్చుకున్న విషయాలు సమాజానికి ఏవిధంగా ఉపయోగపడతాయని ఆలోచించాలని కోరారు. నేర్చుకున్న ప్రతి అంశాన్ని జీవితంలో అలవర్చుకోవాలన్నారు. జీవితంలో ఎదురయ్యే సమస్యలకు, అందులోనే పరిష్కారాలు ఉంటాయన్నారు. ప్రతి విషయానికి తొందరపడ వద్దని, ఆలోచించాలని కోరారు. నిత్యం దినపత్రికలు చదవడం అలవాటు చేసుకోవాలన్నారు. అనంతరం పోటీపరీక్షలకు తయారయ్యే విధానం గురించి విద్యార్థులకు వివరించారు. ఉపాధ్యాయుడు కె.జె.రమేష్ పోలీసు వ్యవస్థ గురించి రచించిన చిన్న కవిత్వం అలరించింది. తదుపరి పాఠశాల ఉపాధ్యాయులు ఎస్పీని సన్మానించారు. పాఠశాల ఆవరణలో మొక్క నాటారు. డీఎస్పీ కె.నాగేశ్వరరావు, మండల ప్రత్యేకాధికారి హరనాథబాబు, సీఐలు టి.వి.శ్రీనివాసరావు, బి.కోటేశ్వరరావు, ఎస్సైలు సీహెచ్.వెంకటసురేష్, శ్రీనివాసరావు, తదితరులు ఉన్నారు.


మాట్లాడుతున్న రూరల్ ఎస్పీ

ఫౌండేషన్ సేవలు ఉపయుక్తం

వినుకొండపట్టణం, న్యూస్‌టుడే: శివశక్తి లీలా అంజన్ ఫౌండేషన్ ద్వారా నిర్వహిస్తున్న కంటివైద్య ఉచిత శిబిరాలు నియోజకవర్గ ప్రజలకు ఉపయుక్తంగా ఉంటాయని కలెక్టర్ కోన శశిధర్ అన్నారు. ఫౌండేషన్ ఆధ్వర్యంలో ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాల క్రీడా మైదానంలో శనివారం కళ్లజోళ్ల పంపిణీ చేపట్టారు. కలెక్టర్ మాట్లాడుతూ నియోజకవర్గ ఎమ్మెల్యే చొరవతో అభివృద్ధి పనుల కోసం ప్రభుత్వం రూ.కోట్ల రూపాయలను విడుదల చేస్తుందన్నారు. పట్టణంలో స్టేడియం, పార్కు, ఆడిటోరియం నిర్మాణాల కోసం ఎమ్మెల్యే జి.వి.ఆంజనేయులు తీవ్రంగా ప్రయత్నిస్తున్నారని పేర్కొన్నారు. ఫౌండేషన్ ద్వారా ఇప్పటికి 31 వేల మందికి కంటి పరీక్షలు, శస్త్రచికిత్సలు చేయించటం అభినందనీయమన్నారు. నియోజకవర్గ ప్రజల అవసరాలకు అనుగుణంగా 14వేల మరుగుదొడ్లను అదనంగా మంజూరు చేసినట్లు కలెక్టర్ పేర్కొన్నారు. ఎమ్మెల్యే జీవీ, మున్సిపల్ ఛైర్‌పర్సన్ పి.సమీరాఖానం, సౌదాగర్ జానీబాషా, పి.షమీం ఖాన్, మేనేజర్ జి.వి.రమణారావు పాల్గొన్నారు.


కళ్లజోళ్లు అందజేస్తున్న కలెక్టర్ శశిధర్

చిన్నారుల సంఖ్య పెంచాలి

వినుకొండపట్టణం,న్యూస్‌టుడే: నలుగురు కార్యకర్తలు, ముగ్గురు సహాయకులు ఉన్న అంగన్‌వాడీ కేంద్రంలో చిన్నారుల సంఖ్య తక్కువగా ఉండటంపై కలెక్టర్ కోన శశిధర్ అసంతృప్తి వ్యక్తం చేశారు. ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాల ఆవరణలో ఉన్న 5,6,7,8 వార్డుల విలీన అంగన్‌వాడీ కేంద్రాలను కలెక్టర్ శనివారం సందర్శించారు. చిన్నారులకు అందిస్తున్న ఆహారం, కోడిగుడ్లు గురించి వివరాలు తెలుసుకున్నారు. ప్రభుత్వం అంగన్‌వాడీ కేంద్రాలకు వసతులు సమకూరుస్తుందని, వాటిని సద్వినియోగం చేసుకుని కేంద్రాల్లో చిన్నారుల సంఖ్యను పెంచాలని, తల్లులతో సమావేశాలు నిర్వహించాలని కార్యకర్తలకు సూచించారు. ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు తదితరులు ఆయన వెంట ఉన్నారు.

వినుకొండ

ఓపీ చీటీలు రాసేవారేరి?



ఓపీ చీటీలు రాసుకుంటున్న రోగులు

వినుకొండపట్టణం, న్యూస్‌టుడే: ప్రభుత్వాసుపత్రిలో అవుట్ పేషెంట్ రోగులకు చీటీలు రాసే వారు లేక రోగులే రాసుకుంటున్నారు. శనివారం ఆసుపత్రి సమయం మొదలయ్యాక కొద్దిసేపు సిబ్బంది రిసెప్షన్‌లో ఉండి రోగులకు చీటీలు రాసిచ్చారు. తర్వాత జన్మభూమి-మాఊరు కార్యక్రమంలో పాల్గొనేందుకని వెళ్లిపోయారు. దీంతో పరీక్షలు చేయించుకుందామని వచ్చిన రోగులకు రిసెప్షన్‌లో చీటీలు రాసే వారు లేరు. చివరకు వారే ఓపీ చీటీలు రాసుకున్నారు. ఇది గమనించిన 'న్యూస్‌టుడే' రోగులను వివరాలు అడుగుతుండగా ఆసుపత్రి సిబ్బంది వచ్చి ఓపీ చీటీలు ఇప్పటి వరకు రాసి సిబ్బంది జన్మభూమి కార్యక్రమానికి వెళ్లారని చెప్పారు. అనంతరం రోగులకు వారు చీటీలు రాసిచ్చారు. సిబ్బంది తీరుపై రోగులు అసహనం వ్యక్తం చేశారు.

ఉప ప్రణాళిక నిధులు సద్వినియోగం



మహిళలను ఆశీర్వదిస్తున్న ఎమ్మెల్యే



ప్రతిజ్ఞ చేస్తున్న అధికారులు, ప్రజాప్రతినిధులు

వినుకొండ, న్యూస్‌టుడే: ఉప ప్రణాళికా నిధులు ప్రతిపైసా సద్వినియోగం అయ్యాయని ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు చెప్పారు. పురపాలక సంఘంలోని 13వార్డులో నిర్వహించిన జన్మభూమి సభలో శనివారం ఆయన పాల్గొన్నారు. మూడున్నర ఏళ్ల కాలంలో గతంకన్నా 18 రెట్లు సిమెంట్ రోడ్లు నిర్మించినట్లు తెలిపారు. తద్వారా ఇప్పటికి 60శాతం అంతర్గత రహదారుల నిర్మాణం పూర్తి అయినట్లు పేర్కొన్నారు. స్వీకరించిన ప్రతి అర్జీని ఆన్‌లైన్‌లో నమోదు చేయాలని అధికారులకు సూచించారు. తర్వాత 14,15 వార్డుల సభలను అధికారులు నిర్వహించారు. మున్సిపల్ వైస్ ఛైర్మన్ పెండెల శ్రీనివాసరావు, కమిషనర్ డి.రవీంద్ర, డీఈఈ వెంకయ్య, జిల్లా ఉపవైద్యాధికారి డాక్టర్ ఎం.శ్యామల, కౌన్సిలర్లు కటకం పద్మజ, సంద్రపాటి సైదా తెదేపా నాయకులు షమ్మీం, బాలగురవయ్య, సౌదాగర్ జానీబాషా తదితరులు పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారానికే జన్మభూమి

ముండ్రువారిపాలెం(శావల్యాపురం), న్యూస్‌టుడే: ప్రజలందరూ తమ సమస్యలను అధికారుల దృష్టికి తీసుకుని వచ్చి పరిష్కరించుకోవడానికి జన్మభూమి- మాఊరు కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారని మండల ప్రత్యేకాధికారి జి.హరనాథబాబు అన్నారు. శనివారం మండలంలోని ముండ్రువారిపాలెం పంచాయతీ కార్యాలయం వద్ద కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా వివిధ శాఖలకు చెందిన అధికారులు తమ ప్రగతిని, చేపట్టిన పథకాలు గురించి వివరించారు. కొత్తగా నాలుగు రేషన్‌కార్డులు, 42 మందికి ఉపకార వేతనాలు అందచేశారు. కార్యక్రమంలో తహశీల్దారు వి.కోటేశ్వరరావునాయక్, ఎంపీడీవో జి.చంద్రశేఖర్, సర్పంచి మర్రి వెంకటేశ్వర్లు, ఎంపీటీసీ బండిబోయిన శ్రీనివాసరావు, వైద్యశాల కమిటీ ఛైర్మన్ జి.హనుమంతరావు వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

నేడు 5కే రన్: జన్మభూమి- మాఊరులో భాగంగా ఆదివారం ఉదయం శావల్యాపురంలో 5కేరన్ నిర్వహిస్తున్నట్లు ఎంపీడీవో జి.చంద్రశేఖర్ తెలిపారు. మండలస్థాయి అధికారులు, స్వచ్ఛంద సంస్థల సభ్యులు, ప్రజాప్రతినిధులు అందరూ పాల్గొన్నాలని కోరారు. అనంతరం చినకంచర్లలో జన్మభూమి కార్యక్రమం జరుగుతుందని పేర్కొన్నారు.

దొండపాడు(వినుకొండపట్టణం), న్యూస్‌టుడే: ప్రభుత్వ పథకాలు ప్రజలకు చేరువయ్యేందుకు జన్మభూమి-మాఊరు దోహదపడుతుందని ఎంపీడీవో ఎ.రాధాకృష్ణ అన్నారు. కార్యక్రమాన్ని మండలంలోని దొండపాడు, పెరుమాళ్లపల్లె, జాలలపాలెంలో శనివారం నిర్వహించారు. దొండపాడులో నిర్వహించిన కార్యక్రమంలో డ్వాక్రా సంఘాల మహిళలకు చంద్రన్నబీమా పత్రాలను అందజేశారు. జాలలపాలెంలో ఈవోపీఆర్‌డీ లిల్లీపుష్పం ఆధ్వర్యంలో సభ నిర్వహించారు. సాక్షర భారత్ కేంద్రాన్ని పరిశీలించారు. పెరుమాళ్లపల్లెలో తహశీల్దారు షేక్ గౌస్‌బుడేసాహెబ్ ఆధ్వర్యంలో సభ నిర్వహించారు. గ్రామస్తులతో ప్రతిజ్ఞ చేయించారు. మండల ప్రత్యేకాధికారి బి.చంద్రలీల, వివిధ శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

విద్యార్థులకు ఆటల పోటీలు

వినుకొండ పట్టణం, న్యూస్‌టుడే: జన్మభూమి-మాఊరు సందర్భంగా పురపాలక సంఘం ఆధ్వర్యంలో తిమ్మాయిపాలెం రోడ్డులోని హర్ష ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు కబడ్డీ, వాలీబాల్ పోటీలను నిర్వహించారు. మున్సిపల్ కమిషనర్ డి.రవీంద్ర క్రీడాకారులను పరిచయం చేసుకుని పోటీలను ప్రారంభించారు. శానిటరీ ఇన్‌స్పెక్టర్ షేక్ ఇస్మాయిల్, పి.శ్రీనివాసరావు, రామారావు, ఎం.అనిల్, బి.శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

రెండు గ్రామాల్లో జన్మభూమి- మా ఊరు

ఈపూరు, న్యూస్‌టుడే: ఈపూరు మండలం కొచ్చెర్ల, ఉప్పరపాలెం గ్రామాల్లో శనివారం జన్మభూమి- మా ఊరు జరిగింది. అధికారులు పథకాల గురించి ప్రజలకు వివరించారు. ఈసందర్భంగా డ్వాక్రా మహిళలకు వడ్డీరాయితీ పత్రాలు, విద్యార్థులకు ఉపకార వేతనాలు పంపిణీ చేశారు. రేషన్‌కార్డుదారులకు సంక్రాంతి చంద్రన్నకానుకలు అందజేశారు. అర్హుల నుంచి పలు పథకాల్లో లబ్ధి కోసం దరఖాస్తులు స్వీకరించారు. మండల ప్రత్యేక అధికారిణి సుహాసిని, ఎంపీపీ రామాంజమ్మ, జడ్పీటీసీ సభ్యుడు బందెల కన్నయ్య, జగ్గారావు, వెంకయ్య, ఆదెమ్మ, శ్రీదేవి, ఎంపీడీఓ బూసిరెడ్డి, తహశీల్దారు ప్రశాంతి తదితరులు పాల్గొన్నారు.



పౌష్టికాహార పదార్థాలతో అంగన్‌వాడీ కార్యకర్తలు

ప్రజా సంక్షేమమే లక్ష్యం

ములకలూరు(నూజండ్ల), న్యూస్‌టుడే: ప్రజా సంక్షేమమే లక్ష్యంగా ప్రభుత్వం పనిచేస్తుందని ప్రత్యేకాధికారి ఆదినారాయణరావు అన్నారు. శనివారం ములకలూరులో జన్మభూమి మాఊరు కార్యక్రమం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ గ్రామాల అభివృద్ధితోనే రాష్ట్ర అభివృద్ధి ఆధారపడి ఉందని పేర్కొన్నారు. గ్రామాలలో పూర్తిస్థాయిలో మౌళిక వసతుల కల్పనకు ప్రభుత్వం పనిచేస్తుందన్నారు. పది విద్యార్థులకు విద్యాజ్యోతి స్టడీమెటీరియల్, అర్హులకు రేషన్‌కార్డులు అందజేశారు. అనంతరం ఎన్టీఆర్ గృహాలను ప్రారంభించారు. కార్యక్రమంలో ఎంపీపీ నంబుల అంజమ్మ, జడ్పీటీసీ మురుగుల ఆదెమ్మ, ఎంపీడీవో రవికుమార్, సర్పంచి ఎరబిక్కి రమాదేవి, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

మౌలిక వసతులకు సహకారం అందించాలి

నూజండ్ల, న్యూస్‌టుడే: పాఠశాలల్లో మౌలిక వసతుల కోసం తల్లిదండ్రులు సహకారం అందించాలని ప్రధానోపాధ్యాయులు అర్జునరావు అన్నారు. జన్మభూమి-మాఊరులో ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించారు. రవ్వారం పాఠశాలలో వసతులను సమకూర్చుకోవడానికి దాతల సహకారం తీసుకోవాలని విద్యాకమిటీ ఛైర్మన్ మాధవ్ సూచించారు. విద్యార్థులతో జన్మభూమి ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



జన్మభూమి ప్రతిజ్ఞ చేయిస్తున్న ఉపాధ్యాయులు

తవ్విపోశారు.. వదిలేశారు..



వినుకొండపట్టణం, న్యూస్‌టుడే: పట్టణంలోని వివేకానంద పాఠశాల సమీపంలో మరమ్మతుల కోసం నాలుగు రోజుల క్రితం చప్టాను పగులగొట్టారు. ఇంత వరకు మరమ్మతులు చేపట్టలేదు. దీంతో వాహనదారులు ప్రమాదకర పరిస్థితుల్లోనే రాకపోకలు సాగిస్తున్నారు.

తవ్విపోసిన మార్గంలో వెళుతున్న వాహనదారుడు

ధర వరలు



(నిన్నటివి) టమోటా రూ.10, మిర్చి రూ.40, బెండకాయ రూ.30, దొండకాయ రూ.30, దోసకాయ రూ.20, గోరుచిక్కుడు రూ.30, క్యాబేజీ రూ.40, క్యారెట్ రూ.60, బంగాళాదుంప రూ.20, వంకాయ రూ.40, బీరకాయ రూ.40, సొరకాయ రూ.20, కాకరకాయ రూ.40.